
మంగళవారం 19 మే 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



## సుపరిపాలనే బ్రాండ్ కావాలి

40 వేలమంది ఉద్యోగులతో సీఎం టెలీ కాన్ఫరెన్స్

- వివరాలు 4 లో..

## వేట నిషేధం.. వెన్నుదన్నుగా ప్రభుత్వం

- మత్స్యకారులకు రూ.262 కోట్లు విడుదల
- గంగపుత్రులకు రెండో ఏడాదీ సర్కారు అండ
- 'మత్స్యకారుల సేవలో' ప్రతీ కుటుంబానికి రూ.20 వేలు జమ
- 1.3 లక్షల కుటుంబాలకు రూ.262 కోట్ల లబ్ధి
- కావలిలో నేడు నిధులు విడుదల
- కార్యక్రమానికి హాజరవుతున్న సీఎం చంద్రబాబు

3





# పోలవరంనుంచి పెన్నా వరకు..

### 36 ప్రాజెక్టులకు ఇరిగేషన్ క్యాలెండర్ సిద్ధం

- పోలవరం ఎడమ కాల్వ- చంపావతి లింక్ పై అధ్యయనం
- 2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి
- జలధార- జలహరతి పనులకు అధిక ప్రాధాన్యత
- సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీటి విడుదల
- ఇరిగేషన్ క్యాలెండర్‌లో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

2

## రూ.10 లక్షల కోట్ల క్లీన్ ఎనర్జీ లక్ష్యం




- న్యూక్లియర్ వాల్యూ చైన్‌లో ఏపీ భాగస్వామ్యానికి లోకేష్ పిలుపు
- న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతామని హామీ
- న్యూక్లియర్ ఎనర్జీ గ్లోబల్ భాగస్వాములతో కలిసి పనిచేసేందుకు సిద్ధం
- డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం
- యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టూ ఇండియా సదస్సులో మంత్రి లోకేష్

5

## తిరుపతిలో బుల్లెట్ దూసుకొస్తోంది


రూ.2500 కోట్ల రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్‌కు సీఎం గ్రీన్ సిగ్నల్

4

## పొదుపే పరమధర్మం!

- కాలానికి తలొగ్గిన మహానాడు
- మహానేత నిర్ణయం ప్రశంసనీయం
- సంప్రదాయం చెదరకుండా గొప్ప నిర్ణయం
- హైబ్రిడ్ మోడ్‌లోనైనా.. మూడ్ అదే
- నేడు తీర్మానాల కమిటీ సమీక్షా సమావేశం

కౌంట్ డౌన్- 6



*తెలుగుదేశం పార్టీకి మహానాడంటే కేవలం రాజకీయ సమావేశమే కాదు, అదొక అద్భుత సంప్రదాయం. ఒక ఉత్సవం. ఒక ఉద్యమ స్ఫూర్తి. కోట్లాది కార్యకర్తల గుండె చప్పుడు. అలాంటి మహానాడు ఈసారి 'హైబ్రిడ్' రూపం తీసుకుంటుంది. వేదిక, విధానంలో చిన్నపాటి మార్పుచేర్పులు చోటుచేసుకున్నా.. -ఆత్మ మారలేదు! పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం నేపథ్యంలో చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను పొదుపు పాటించమని పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు స్పందించిన తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు -నెల్లూరులో అట్టహాసంగా జరగాల్సిన మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇదొక రాజకీయ నిర్ణయమే కాదు -ఒక దార్శనికుడు కాలానికి, పరిస్థితులకు స్పందించిన తీరుకు నిలువుటద్దం!*

6

## పంచాయతీరాజ్‌ను పారదర్శకంగా తీర్చిదిద్దుదాం



- స్వచ్ఛ రథం తరహాలోనే గ్రీన్ షాప్ విధానం
- రోడ్ల పురోగతి తెలిసేలా ప్రత్యేక డ్యాష్ బోర్డు
- స్వమిత్వలో శాఖల సమన్వయం అవసరం
- ప్రత్యేక సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

10


## ఖరీఫ్ సాగునీటి విడుదలకు షెడ్యూల్

- జూన్ 1 నుంచి కాలువలకు సరఫరా
- వాటి మరమ్మతులు వేగవంతం చేయాలి
- ఈ సీజన్‌లో సమర్థవంతంగా నిర్వహించాలి
- మంత్రులు నిమ్మల, కింజరాపు అచ్చెన్నాయుడు

8



## జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపడతాం



- ఖైదీల్లో సత్ప్రవర్తన కోసమే కారాగారాలు
- కేసుల సత్వర విచారణకు చర్యలు
- అవసరమైతే మరిన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు
- హోంమంత్రి వంగలపూడి అనిత

10

# పోలవరంనుంచి పెన్నా వరకు..

## 36 ప్రాజెక్టులకు ఇరిగేషన్ క్యాలెండర్ సిద్ధం

- పోలవరం ఎడమ కాల్వ-చంపావతి లింక్‌పై అధ్యయనం
- 2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి
- జలధార- జలహారతి పనులకు అధిక ప్రాధాన్యత
- సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీటి విడుదల
- ఇరిగేషన్ క్యాలెండర్‌లో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టుల నిర్మాణం,శంకుస్థాపనలు చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యతా క్రమంలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో 25 ఇరిగేషన్ ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్‌ను సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈక్రమంలో సోమవారం రాష్ట్ర సచివాలయంలో పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షించారు. దీంట్లో భాగంగా ఇరిగేషన్ క్యాలెండర్ అంశంపై చర్చించారు. గతంలో ప్రకటించిన ప్రాజెక్టులు కాకుండా ప్రాధాన్యత కలిగిన మరో 11 ప్రాజెక్టుల పనులుకూడా చేపట్టాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. ఆ మేరకు ఆ 11 ప్రాజెక్టులను ఇరిగేషన్ క్యాలెండర్‌లో చేర్చాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, సివిల్ వర్క్సవంటివాటికి ఎలాంటి నిధుల కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారులను సూచించారు.గతంలో ప్రకటించిన 25, సమీక్షలో ప్రకటించిన 11 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా తీసుకుని ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

### నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పోలవరం పనులు

సమీక్షా సమావేశం సందర్భంగా పోలవరం సహా వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పోలవరం ప్రాజెక్టులో సివిల్ వర్క్స 88 శాతం పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. భూసేకరణ 93శాతం పూర్తైందని, నిర్వాసితుల తరలింపు 45 శాతం పూర్తైందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ 2 నాటికి డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులు 2027 మార్చి 31నాటికి పూర్తవుతాయని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే ట్విన్ టన్నెల్స్ పనులు 85 శాతం పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. ఎడమ కాలువ అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్ పనులను చేపడుతున్నట్టు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు వివిధ ప్రాజెక్టుల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. హంద్రీనీవా ఫేజ్-1లో భాగంగా కాలువల వెడల్పు 92 శాతం పూర్తైందని అధికారులు చెప్పారు. ఫేజ్-2 కుప్పం-పుంగనూరు కాలువల లైనింగ్ 85 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. మల్యాల లిఫ్ట్ నుంచి రాయలసీమ ప్రాంతానికి తొలిసారిగా 52 టీఎంసీ నీటిని తరలించామని చెప్పారు. మొత్తంగా 432 చెరువులు పూర్తిగా నింపామని వెల్లడించారు. జూన్ 2024నుంచి ఇప్పటి వరకూ రూ.2123 కోట్లు వ్యయం చేశామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ప్రతి నెలా పోలవరం పనుల పురోగతిపై సమీక్షిస్తాను. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, 2 పనులు చెప్పిన సమయానికి పూర్తి చేయాల్సిందే. ఈ ఏడాది జూలై నెల నుంచి పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఎడమ కాలువనుంచి నీరు అందివ్వాలి. ఎడమ కాలువ నీరు మేఘాద్రిగడ్డకు పోలవరం జలాలు తీసుకువెళ్లాక అక్కడి నుంచి వంశధార-నాగావళి-చంపావతి వరకూ నీరు వెళ్లేలా చూడాలి. మేఘాద్రిగడ్డ నుంచి చంపావతి లింక్‌కు ఎంత ఖర్చవుతుందో అధ్యయనం చేయాలి. పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం అందించే విషయంలో చట్టప్రకారం ముందుకెళ్లాలి. 2027 ఏప్రిల్‌నాటికి నిర్వాసితుల తరలింపును పూర్తి చేయాలి. ఎలాంటి వివాదాలు లేకుండా ఆర్ అండ్ ఆర్ వేగంగా పూర్తి కావాలి. పోలవరం స్పిల్‌వే దిగువన ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. బెస్ట్ టూరిజం ప్రాంతంగా పోలవరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం కావాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

### వెలిగొండకు హై ప్రయారిటీ

"వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ జూలైనాటికి పూర్తి కావాలి. హెడ్ వర్క్స, కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూసేకరణలాంటి పనుల కోసం ఇంకా రూ.2019 కోట్లు అవసరం. టీబీఎంను తొలగించి అడ్డంకులు లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ బ్యాలెన్సు పనులు వేగంగా పూర్తి కావాలి. అడవిపల్లి, శ్రీనివాసపురం నుంచి నీవా కాలువ ద్వారా చిత్తూరుకు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. హంద్రీ నుంచి నీవా వరకూ నీళ్లు తీసుకెళ్లేలా ప్రాధాన్యతగా తీసుకుని పనులు పూర్తి కావాలి. నీళ్లు చూస్తే ప్రజల్లో ఓ నమ్మకం వస్తుంది. మైదుకూరు, మడకశిరలాంటి చివరి ప్రాంతాలకు నీళ్లు వెళ్లాలి. నీవాకు ఈ ఏడాది నీరు ఇచ్చేలా లక్ష్యం పెట్టుకోవాలి. కల్యాణి డ్యామ్ నీవా బ్రాంచ్ కెనాల్ ద్వారా మూలపల్లి చెరువుకు నీరు ఇచ్చేలా చర్యలు చేపట్టాలి. చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువ పనులు వచ్చే ఏడాది జూలైనాటికి పూర్తి కావాలి. వరికిపూడిశెలను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన ఇంపాక్ట్ స్టడీ చేయాలి. అంతరాష్ట్ర సమస్యలు లేకుండా ప్రాజెక్టులు పూర్తి చేసుకుందాం. నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయమై కేంద్రంతో మాట్లాడదాం. గోదావరి-కావేరి అనుసంధానంపైనా కేంద్రంతో సంప్రదింపులు జరుపుదాం" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### ఖరీఫ్‌కు నీరిచ్చే అంశంపై జలవనరుల శాఖకు దిశానిర్దేశం

"ఎల్ నినోలాంటి పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు అంచనాలను సిద్ధం చేసుకుంటూ పంటలు వేసేలా రైతులను సమాయత్తం చేయాలి. నెల్లూరు సాగు తీరును మార్చేలా చర్యలు తీసుకోవాలి. ఈసారి రెయిన్‌ఫాల్ మైనస్ 3 శాతంగా ఉంది. భూగర్భ నీటి నిల్వలు 9.49 మీటర్లుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే 0.5 మీటర్లు ఎక్కువ ఉంది. ప్రస్తుత నీటి వనరులను నింపేలా స్ట్రక్చర్ల నిర్మాణం జరగాలి. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. సాగునీటి సంఘాలతోపాటు ప్రజల భాగస్వామ్యం ఉండాలి. నీటి భద్రత అత్యంత కీలకమనే అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. కృష్ణా డెల్టాలో గతంలో ఆలస్యంగా సాగు సీజన్ ఉండేది. తుపాన్ల ప్రభావంవల్ల పంటనష్టానికి పరిహారం ఇవ్వాల్సి వచ్చేది. పట్టిసీమ ద్వారా గతంలో నీరిచ్చాం. ఈసారి సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా నిర్ణయాలు తీసుకున్నాం. వాటర్ మేనేజ్‌మెంట్‌లో ఇది కీలకమైన అంశం. మైక్రో ఇరిగేషన్ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. జలధార-జలహారతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రస్తుతం వ్యవసాయం కోసం సుమారు రూ.17 వేల కోట్ల మేర విద్యుత్ ఖర్చులను భరిస్తున్నాం. భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అప్పుడు ప్రభుత్వంపై విద్యుత్ భారం కూడా తగ్గుతుంది. అందుకే నీటి భద్రతకు ప్రాధాన్యమిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

### గత పాలకుల నిర్వాకంవల్ల నిర్వీర్యమైన లిఫ్ట్ స్కీంలు

ఇరిగేషన్ రివ్యూలో భాగంగా లిఫ్ట్ స్కీంల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం లిఫ్ట్ స్కీంలకు అవసరమైన కేటాయింపులు జరిపేదని, మరమ్మతులకు తగినన్ని నిధులు వెచ్చించేవారని అధికారులు తెలిపారు. అయితే 2019-24 మధ్య కాలంలో లిఫ్ట్ స్కీంలకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరపలేదని అధికారులు సీఎంకు వివరించారు. దీనివల్ల సుమారు 362 లిఫ్ట్ స్కీంలు నిర్వీర్యమయ్యాయని అధికారులు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లిఫ్ట్ స్కీంలను పునరుద్ధరించే అంశంపై చర్యలు చేపట్టిందని చెప్పారు. ప్రస్తుతం 156 లిఫ్ట్ స్కీంలు సంపూర్ణంగా, 505 స్కీంలు పాక్షికంగా పని చేస్తున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. లిఫ్ట్ స్కీంలను గాడిలో పెట్టేలా పని చేయాలని సీఎం సూచించారు. గతంలో సుమారు 10 లక్షల ఎకరాలకు లిఫ్ట్ స్కీంల ద్వారా సాగునీటిని అందించే పరిస్థితి ఉండేదని సీఎం గుర్తు చేశారు. అలాంటి వ్యవస్థలు నిర్వీర్యం కాకూడదని, వీటిని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటే రైతులకు మరింత మేలు జరుగుతుందని సీఎం అన్నారు. సమీక్షా సమావేశానికి జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయిప్రసాద్, జలవనరులు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### సమీక్షలో ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్ వివరాలు

| | |
|---|---|
| కాటన్ బ్యారేజ్ గేట్స్ (ఫౌండేషన్) | - జూన్ 2026 |
| పోలవరం ఎడమ ప్రధాన కాలువ | - జూలై 2026 |
| గుంటూరు ఛానల్ ఆధునీకరణ(ఫౌండేషన్) | - జూలై 2026 |
| వెలిగొండ ఫేజ్-1 | - ఆగస్టు 2026 |
| తుంగభద్ర కొత్త గేట్లు | -జూన్/జూలై 2026 |
| హంద్రీ నీవా బ్రాంచ్ (ఫౌండేషన్) | - ఆగస్టు 2026 |
| గాలేరు నగరి (ఫౌండేషన్) | - ఆగస్టు 2026 |
| నేరడి బ్యారేజ్ (ఫౌండేషన్) | -నవంబర్ 2026 |
| మద్దువలస ఫేజ్-2 | -జనవరి 2027 |
| హీర మండలం ఎత్తిపోతల పథకం | - ఏప్రిల్ 2027 |
| నాగావళి-చంపావతి నదుల లింక్ | - జూన్ 2027 |
| పోలవరం ప్రాజెక్ట్ | - జూన్ 2027 |
| బుడమేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ (అండర్ టన్నెల్, డ్రైనేజ్ ఛానల్, కొల్లేరు వరకు) | - జూన్ 2027 |
| ముక్త్యాల ఎత్తిపోతల పథకం | - జూన్ 2027 |
| వంశధార ఫేజ్-2 స్టేజ్-2 (హీర మండలం బ్యారేజ్) | - జూలై 2027 |
| చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1 | -జూన్/జూలై 2027 |
| హంద్రీ-నీవా ఫేజ్-2 (నీవా బ్రాంచ్ కెనాల్ వరకు) | - అక్టోబర్ 2026 |
| తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ | - జూలై 2027 |
| నీవా బ్రాంచ్ కెనాల్ (మూలపల్లి వరకు) | - జనవరి 2027 |
| మూలపల్లి లిఫ్ట్ | - డిసెంబర్ 2027 |
| మడకశిర బ్రాంచ్ కెనాల్ వైడెనింగ్ | -డిసెంబర్ 2027 |
| ఝంఝావతి రిజర్వాయర్ | -డిసెంబర్ 2027 |
| వేదవతి ఎత్తిపోతల పథకం | - జూన్ 2028 |
| భైరవాని తిప్ప | - జూన్ 2028 |
| అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ | - జూన్ 2028 |
| జీఎన్ఎస్ఎస్ కెనాల్(కడప వరకు) | - జూన్ 2028 |
| సోమశిల-స్వర్ణముఖి లింక్ | - జూన్ 2028 |
| శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ వైడనింగ్ | -డిసెంబర్ 2028 |
| తారక రామతీర్థ సాగర్ | -డిసెంబర్ 2027 |
| మహేంద్ర తనయ | - జూలై 2027 |
| గజపతినగరం బ్రాంచ్ కెనాల్ | - జూలై 2027 |
| గాలేరు-నగరి (కడప, కోడూరు వరకు) | -డిసెంబర్ 2028 |
| కోడూరు-బాలాజీ సాగర్ | -డిసెంబర్ 2028 |
| గోదావరి డెల్టా మోడర్నైజేషన్ | - జూన్ 2028 |
| పెన్నా-సర్వేపల్లి | -డిసెంబర్ 2026 |
| వరికిపూడిశెల | -డిసెంబర్ 2028 |



# వేట నిషేధం.. వెన్నుదన్నుగా ప్రభుత్వం

- మత్స్యకారులకు రూ.262 కోట్లు విడుదల
- గంగపుత్రులకు రెండో ఏడాదీ సర్కారు అండ
- 'మత్స్యకారుల సేవలో' ప్రతీ కుటుంబానికి రూ.20 వేలు జమ
- 1.3 లక్షల కుటుంబాలకు రూ.262 కోట్ల లబ్ధి
- కావలిలో నేడు నిధులు విడుదల
- కార్యక్రమానికి హాజరవుతున్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. వేట నిషేధకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వరుసగా రెండో ఏడాదీ ఆర్థిక సాయం అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయనుంది. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేయనున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 15నుంచి జూన్ 14వరకు 61 రోజులపాటు సముద్రంలో చేపలు పిల్లలుపెట్టే సమయంలో వేటకు విరామం ఉంటుంది. ఈ సమయంలో మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రతి కుటుంబానికీ రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది.

## రెండేళ్లలోనే రూ.505 కోట్ల సాయం

వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. హామీ ఇచ్చినట్టుగానే గత ఏడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు సాయం అందించగా, ఈ ఏడాదీ 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ ఏడాది లబ్ధిదారు కుటుంబాల సంఖ్య కూడా పెరిగింది. రెండేళ్లలోనే మత్స్యకారుల కుటుంబాలకు వేట నిషేధ సమయంలో రూ.505 కోట్లను సాయంగా అందించింది. గత ప్రభుత్వం మత్స్యకారులకు కేవలం రూ.10 వేల సాయాన్ని మాత్రమే అందించింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ బలహీనవర్గాల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ సాయాన్ని రూ.20,000 పెంచుతూ ప్రజా ప్రభుత్వం బాసటగా నిలిచింది. వరుసగా రెండో ఏడాది ఇవ్వడంతోపాటు లబ్ధిదారుల సంఖ్యను పెంచి నిధులు విడుదల చేయడం ద్వారా మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతోంది.

## సకాలంలో పరిహారం... కుటుంబాలకు సహకారం

వేటకువెళ్లి ప్రమాదవశాత్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వేట సమయంలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు పరిహారం సకాలంలోనే అందిస్తోంది. 2024-25లో 63 క్లెయిమ్స్‌కు రూ.3.15 కోట్లు, 2025-26లో 113 పెండింగ్ క్లెయిమ్స్‌కు రూ.5.65 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. అంతేకాకుండా వారి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం సీవీడ్ సాగును ప్రోత్సహిస్తోంది.

## ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 09.30 గంటలకు అమరావతి క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 10.30 గంటలకు కావలి మండలం తుమ్మలపెంటకు చేరుకుంటారు. 10.45 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. నిధులు విడుదల చేస్తారు. మధ్యాహ్నం 01.15 గంటలకు గ్రామంలోని మత్స్యకార కుటుంబాలతో భేటీ అవుతారు. 2 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు తిరిగి అమరావతికి చేరుకుంటారు.



# నీటి పారుదల రంగానికి కొత్త దిశ

- 36 ప్రాజెక్టులకు స్పష్టమైన గడువులు
- సాగునీటి విడుదలకు షెడ్యూల్ విడుదల
- ప్రజాఉద్యమంలా జలధార-జలహారతి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని మొత్తం 36 ప్రాజెక్టులకు స్పష్టమైన గడువు పెట్టుకుని పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించడం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సోమవారం సచివాలయం ప్రచార విభాగంలో మీడియాతో వివరాలు వెల్లడించారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన ఇరిగేషన్ ప్రాజక్టులపై సమగ్ర సమీక్ష జరిగింది. ఇందులో 25 పాత ప్రాజెక్టులతో పాటు 11 కొత్త ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నీటిపారుటల శాఖకు నిర్ధే శించడం జరిగిందని వివరించారు. ప్రతి ప్రాజెక్టుకు శంకుస్థాపన, పురోగతి, పూర్తి గడువు ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన 25 ప్రాజెక్టులతో పాటు, సీఎం గుర్తించిన మరో 11 ప్రాజెక్టులను కలిపి మొత్తం 36 ప్రాజెక్టులకు స్పష్టమైన ప్రాధా న్యతా క్రమం, దశలవారీ గడువులు, అమలు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేస్-1 విషయంలో గత ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేని పనిని ఈ ప్రభుత్వం కేవలం 20 నెలల్లోనే రూ.3,860 కోట్ల వ్యయంతో 728 కి.మీ మేర విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు గత పాలనలో డయాఫ్రామ్ డ్యామేజీపై వాస్తవాలు దాచిపెట్టి అసెంబ్లీలో తప్పుడు గడువులు ప్రకటించిన పరిస్థితుల్లో అనిశ్చితికి లోనైందన్నారు. ఈ పరిస్థితిని సరిచేస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు ప్రాజెక్టును స్వయంగా సందర్శించి, 2027 జూన్/ జూలై నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 8లక్షల ఎకరాలు లిఫ్ట్ ఇరిగేషన్‌పై ఆధారపడి ఉన్నాయి. గత పాలనలో 1,040 లిఫ్టుల్లో కేవలం 156 మాత్రమే పనిచేసే స్థితికి దిగజారాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా లిఫ్ట మరమ్మతులు, నిర్వహణ బాధ్యతలను 10 సంవత్సరాల పాటు ఒకే ఏజెన్సీకి అప్పగించే విధానం తీసురా నున్నట్లు మంత్రి తెలిపారు. దీని ద్వారా నిరంతర నిర్వహణ, నిధుల వినియోగ పారదర్శకత, రైతులకు స్థిరమైన నీటి సరఫరా సాధ్యమవుతుందని వివరించారు. మొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో ప్రతి ప్రధాన డెల్టా, ప్రాజెక్టుకు సంబంధించి నీటి విడుదల తేదీలను స్పష్టంగా ప్రకటిస్తూ వాటర్ క్యాలెండర్ విడుదల చేసినట్లు చెప్పారు. దీనివల్ల వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖ సమన్వయంతో రైతులు ముందస్తుగా సిద్ధం కావడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. భూగర్భ జలాలను పెం పొందించి భూమినే రిజర్వాయర్‌గా మార్చే లక్ష్యంతో ప్రారం భించిన జలధార-జలహారతి కార్యక్రమం ప్రస్తుతం వంద రోజుల ప్రణాళికలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం సమీక్షిస్తూ ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.



# సుపరిపాలనే బ్రాండ్ కావాలి

## 40 వేలమంది ఉద్యోగులతో సీఎం టెలీ కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలని, అదే బ్రాండ్‌గా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులు, ఉద్యోగులను ఆదేశించారు. ఆర్టీజీఎస్ నుంచి జిల్లా కలెక్టర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సోమవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుమారు 40వేల మంది పాల్గొన్న ఈ కాన్ఫరెన్సులో ప్రభుత్వ ప్రాధాన్యతలు, సేవల అమలు, అర్జీల పరిష్కారంపై సీఎం విస్తృతంగా దిశానిర్దేశం చేశారు.

### సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన -మూడే లక్ష్యాలు

"సంక్షేమం,అభివృద్ధి,సుపరిపాలన ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారం వల్లే వ్యవస్థలు గాడిలో పడ్డాయి. అందరి కృషి వల్లే బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కింది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

2047 స్వర్ణాంధ్ర సాధనకు లక్ష్యాలు పెట్టుకున్నామని, పది సూత్రాలను అమలు చేస్తున్నామని చెప్పారు. 23 నెలల్లో రూ.23లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, 24 లక్షల ఉద్యోగాలకు అవకాశాలు వచ్చాయని వివరించారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, అమ్కా వంటి కీలక ప్రాజెక్టులు వచ్చాయని, త్వరలో బీపీసీఎల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకుంటామని తెలిపారు. అమ్కా ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి-బెంగళూరు మధ్య ఏరో స్పేస్ సిటీగా అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. అమ్కా ప్రాజెక్టుకు 36రోజుల్లో అనుమతులిచ్చి శంకుస్థాపన చేపట్టామని, ఈ స్పందన తీరు జాతీయ స్థాయిలో చర్చకు దారితీసిందని సీఎం గర్వంగా చెప్పారు.

### అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. సమస్యలను ఆర్థిక, ఆర్థికేతరంగా విభజించుకుని పని చేయాలని, ఆర్థికేతర సమస్యలను 100 శాతం పరిష్కరించాల్సిందేనని ఆదేశించారు. "స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అన్ని చోట్లా రావాలి. చిన్నచిన్న పనులైనా వెంటనే స్పందించండి. తక్కువ ఖర్చుతో ఇంపాక్ట్ చూపించేలా పనితీరు మెరుగుపర్చుకోవాలి" అని సూచించారు. అవినీతి కనిపించకూడదని, పారదర్శకతతో వ్యవహరించాలని హెచ్చరించారు.

జిల్లాల్లో 80 శాతం మంది పనితీరు బాగుందని అభినందిస్తూ, బాగా పని చేసిన వారిని గుర్తించి గౌరవిస్తామని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ సేవల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అగ్రభాగాన నిలిచిందని, ప్రజలతో సఖ్యతగా మెలగడం వల్లే అది సాధ్యమైందని చెప్పారు. నెల్లూరు కలెక్టర్ చేసిన ప్రయోగం స్ఫూర్తిగా ప్రతి నియోజకవర్గంలో నాలుగుసార్లు పర్యటనలు చేసేలా ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు.

వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడంలో నెల్లూరు, తూర్పుగోదావరి, పల్నాడు జిల్లాల కలెక్టర్లు టాప్-3లో నిలిచారు.

కాన్ఫరెన్సులో కాకినాడ జిల్లాకు చెందిన ఒక ఉద్యోగి గృహ నిర్మాణానికి సంబంధించి సూచనలు చేయగా, "మంచి సూచన చేశారు, అమలు చేస్తాం" అని సీఎం స్వయంగా స్పందించారు. ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.



### పొదుపు ఉద్యమానికి

# ఈ-సైకిళ్ల ఊతం

- స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలకు ఈ-సైకిళ్లు
- ఈవీ కంపెనీలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్
- ఈవీలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): ఇంధన పొదుపు కోసం చేపట్టే కార్యాచరణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉద్యమంగా మార్చేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ-సైకిళ్లు, ఈ-వాహనాలను పెద్దఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంనుంచి ఈవీ కంపెనీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. రాష్ట్రంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలకు ఎలక్ట్రిక్ సైకిళ్లు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మొత్తం 16 వేల ఎలక్ట్రిక్ సైకిళ్లను ఆ కార్యాలయాల సిబ్బందికి అందించాలని సీఎం నిర్దేశించారు. ఈ-వాహనాలను సులభంగా కొనుగోలు చేసేలా రుణాలను అందించే ప్రయత్నం చేయాలని.. దీనికోసం ప్రత్యేక ఎస్పీవీని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈఎంఐ విధానంలో ఈ-సైకిళ్లను ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలతోపాటు ఛార్జింగ్ స్టేషన్లలాంటి మౌలిక సదుపాయాలనూ ఏర్పాటు చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లతోపాటు మౌలికసదుపాయాల కల్పించటంపై ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం పేర్కొన్నారు.

# తిరుపతిలో బుల్లెట్ దూసుకొస్తోంది

## రూ.2500 కోట్ల రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్‌కు సీఎం గ్రీన్ సిగ్నల్






అమరావతి (చైతన్య రథం): బుల్లెట్ వేగంతో రాష్ట్రంలో బుల్లెట్ మోటార్ సైకిల్ ప్రాజెక్టు ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి సమీపంలో ఏర్పాటు చేయనున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రాజెక్టును 18నెలల్లో నిర్మాణం పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభించాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని సీఎం వెల్లడించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ సీఈఓ గోవిందరాజన్ సోమవారం రాష్ట్రసచివాలయంలో ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ యూనిట్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పించడంపై ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాళ్లకుప్పం, వానల్లూరు గ్రామాలవద్ద రూ.2500కోట్ల పెట్టుబడితో బుల్లెట్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అత్యాధునిక తయారీ యూనిట్‌తో పాటు టెస్టింగ్ ట్రాక్, పరిశోధనా కేంద్రం, వెండర్ పార్క్ ఎకోసిస్టమ్ కూడా నిర్మిస్తామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 9 లక్షల మోటార్ సైకిళ్లు ఉత్పత్తి చేయనున్నట్టు రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ గోవిందరాజన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. త్వరలో ఫ్లైయింగ్ ఫ్లీ సీ6 పేరిట ఎలక్ట్రిక్ వేరియంట్ మోడల్‌ను కూడా తీసుకురానున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఆంధ్రప్రదేశ్‌లో రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి చేపట్టిన వివిధ ప్రాజెక్టులపై రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ప్రతినిధులకు వివరించారు. సౌర, పవన విద్యుత్‌తోపాటు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ప్రాజెక్టుల గురించి వారికి తెలియచేశారు. అనంతరం రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతినిధులు సీఎంకు బుల్లెట్ 350 మినియేచర్ మోడల్‌ను అందించారు. ఈ సందర్భంగా బుల్లెట్ 350 మోటార్ సైకిళ్లకు సంబంధించిన మోడళ్లను సీఎం పరిశీలించారు. హెల్మెట్ ధరించి సీఎం బుల్లెట్ ఎక్కారు.

చైతన్యరథం

# రూ.10 లక్షల కోట్ల క్లీన్ ఎనర్జీ లక్ష్యం




- న్యూక్లియర్ వాల్యూ చైన్‌లో ఏపీ భాగస్వామ్యానికి లోకేష్ పిలుపు
- న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతామని హామీ
- న్యూక్లియర్ ఎనర్జీ గ్లోబల్ భాగస్వాములతో కలిసి పనిచేసేందుకు సిద్ధం
- డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం
- యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టూ ఇండియా సదస్సులో మంత్రి లోకేష్

న్యూఢిల్లీ(చైతన్య రథం):"ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడం మా ధ్యేయం. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్తదశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఇది కీలకంగా మారగలదు" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌ఈఐ), యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం (యూఎస్ఐఎస్‌పీఎఫ్) సంయుక్తంగా యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా పేరిట యూఎస్ న్యూక్లియర్ ప్రతినిధులతో ఢిల్లీలో నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేష్ అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ నివేదిత మెహ్రా స్వాగతం పలుకగా, న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ ప్రెసిడెంట్ అండ్ సీఈఓ మారియా కోర్స్నిక్ హాజరయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... "స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరి తరం రియాక్టర్ సిస్టమ్స్ వంటి ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలు, మాడ్యులర్ తయారీ, సప్లయ్ చైన్ పంపిణీ, స్కేలబుల్ వినియోగ నమూనాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇది భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు ఒక చారిత్రాత్మక అవకాశాన్ని కల్పిస్తుంది" అని వివరించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో సహజసిద్ధ ప్రయోజనాలు

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయి. మాకు సువిశాలమైన తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తృతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్టాత్మకమైన పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నాం. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యం. ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పర్యావరణ వ్యవస్థ ఆలోచనా విధానం ముఖ్యం. సాంకేతిక సహకారాలు, తయారీ భాగస్వామ్యాలు, సప్లయ్ చైన్ అభివృద్ధి, ఇంజనీరింగ్ ఎకోసిస్టమ్స్, రీసెర్చ్ భాగస్వామ్యాలు, స్కిల్లింగ్, వర్క్‌ఫోర్స్ అభివృద్ధి, పారిశ్రామిక ప్రమాణాలు, భవిష్యత్ సాంకేతికతల అమలుకు విశ్వసనీయ గ్లోబల్ భాగస్వాములతో పనిచేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని లోకేష్ ప్రకటించారు.

## ఎనర్జీ సెక్యూరిటీ మాకు అత్యంత కీలకం

"ఈ సమావేశం ఒక అత్యంత ముఖ్యమైన సమయంలో జరుగుతోంది. ఇది కేవలం భారతదేశ ఎనర్జీ భవిష్యత్తుకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఎనర్జీ పరివర్తనకు సంబంధించిన అంశం కూడా. ఇప్పుడు ప్రపంచ దేశాలు ఏకకాలంలో ఆర్థిక వృద్ధి, పారిశ్రామిక వ్యాప్తి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, డీకార్బనైజేషన్ ఏ విధంగా సాధించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాయి. క్లైమేట్ కమిట్‌మెంట్‌లను పాటిస్తూ ఏఐ యుగాన్ని ఎలా ముందుకు నడిపించాలి, అందుకు అవసరమైన విద్యుత్తును తక్కువ ఖర్చుతో ఎలా సిద్ధం చేసుకోవాలి, ఇంధన భద్రతను ఏ విధంగా సాధించాలనేది తక్షణ సవాళ్లుగా మారాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో ఎనర్జీ సెక్యూరిటీ అన్నది మాకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. ఈరోజు ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో అత్యంత కీలకమైన పారిశ్రామిక, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కేంద్రంగా మారింది" అని స్పష్టం చేశారు.

## ఇంధన పరివర్తనపై ఆంధ్రప్రదేశ్ దృష్టి

"మేము కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నాం, ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాం. వివిధ రకాల రెన్యువబుల్ ఎనర్జీ సాధనకు ఆ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నాం. విశాఖపట్నాన్ని ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నాం. 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పోర్టు సిటీలో రాబోతున్నాయి. భవిష్యత్ తరం పరిశ్రమలకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాక్‌బోన్‌ను నిర్మిస్తున్నాం. ఇందులోకి భారీ పరిమాణంలో విశ్వసనీయ విద్యుత్ అవసరం ఉంటుంది. ఇందుకు సీజనల్ సాంప్రదాయ విద్యుత్ కాకుండా నాణ్యత కలిగిన కాలుష్య రహిత, తక్కువ ఖర్చుతో కూడిన రౌండ్-ది-క్లాక్ (24/7) ఇంధనం అవసరం. అందువల్లే ఎనర్జీ ప్లానింగ్ అన్నది ఆర్థిక ప్రణాళికలో కీలకాంశంగా మారింది. అందుకే ఆంధ్రప్రదేశ్ ఇంధన పరివర్తనపై దీర్ఘకాలిక, సమగ్ర దృక్పథాన్ని అవలంబిస్తోంది. మా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో రెన్యువబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్‌మిషన్ ఇన్‌ఫ్రా, మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్, గ్రిడ్ ఆధునీకరణ రంగాల్లో సుమారుగా రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులను మేం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.

## భవిష్యత్తులో భారీగా విద్యుత్ అవసరం

"మేం వాస్తవ దృష్టితో ఆలోచిస్తున్నాం. భవిష్యత్ తరం పారిశ్రామిక వృద్ధికి పునరుత్పాదక శక్తి ఒక్కటే సరిపోదని మేము అర్థం చేసుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంప్యూట్ విస్తరిస్తున్న కొద్దీ విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. కేవలం ఒక హైపర్‌స్కేల్ ఏఐ-నేటివ్ డేటా సెంటర్ ఒక మధ్యస్థ పట్టణం ఎంత విద్యుత్ వాడుతుందో అంత ఇంధనాన్ని ఉపయోగిస్తుంది. పెద్దఎత్తున డేటా సెంటర్లు, సెమికండక్టర్ పార్కులు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి క్లస్టర్లు, పారిశ్రామిక కారిడార్లను ఏకీకృతంగా అభివృద్ధి చేసేటప్పుడు భారీ పరిమాణంలో విద్యుత్ అవసరమవుతుంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా చూస్తోంది. మేము ప్రస్తుతం భారతదేశంలోని అతిపెద్ద డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌లలో ఒకటి నిర్మిస్తున్నాం. గ్లోబల్ కంపెనీలు ఏపీలో ముఖ్యంగా విశాఖపట్నంలో గిగావాట్ సామర్థ్యం గల ఏఐ-నేటివ్ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి" అని వెల్లడించారు.

## డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్

"మా దృష్టిలో డేటా సెంటర్ అంటే కేవలం సర్వర్లతో కూడిన భవనాలకు ఆతిథ్యమివ్వడం కాదు. డేటా సెంటర్ ఎకోసిస్టమ్ చుట్టూ తయారీ ఎకోసిస్టమ్ కూడా నిర్మించాలన్నదే మా లక్ష్యం. మేం కేవలం భూమి, విద్యుత్ గురించి మాత్రమే ఆలోచించడం లేదు. ఫుల్ స్టాక్ గురించి ఆలోచిస్తున్నాం. కూలింగ్ సిస్టమ్స్‌ను స్థానికంగా తయారు చేయడం, పవర్ ఎలక్ట్రానిక్స్ ఎకోసిస్టమ్‌లను నిర్మించడం, ట్రాన్స్‌ఫార్మర్స్ తయారీని ప్రోత్సహించడం, బ్యాటరీ స్టోరేజ్ సప్లయ్ చైన్స్, సెమీకండక్టర్-అనుసంధాన పరిశ్రమలను ఆకర్షించడంపై మేం దృష్టి సారించాం. ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నీషియన్లు, ఎనర్జీ ఇంజనీర్లు, ఆధునిక తయారీ వర్క్‌ఫోర్స్ కోసం స్కిల్లింగ్ సంస్థలను నిర్మించడం ద్వారా ఎకోసిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. ప్రాజెక్టుల వారీగా కాకుండా వివిధ దశల్లో క్లస్టర్ల వారీగా సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. చరిత్రలో పారిశ్రామికంగా విజయం సాధించిన దేశాలు, ప్రాంతాలు విడివిడిగా పెట్టుబడులపై కాకుండా మొత్తం వాల్యూ చైన్‌లతో అభివృద్ధి చెందినవే. మేము ఏఐ, క్లీన్ ఎనర్జీ అవకాశాలను కూడా అదేవిధంగా అందిపుచ్చుకుంటున్నాం" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## న్యూక్లియర్ ఎనర్జీ సప్లయ్ చైన్‌లో భాగస్వామ్యం

"న్యూక్లియర్ ఎనర్జీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను కూడా అదే కోణంలో చూడాలని నేను నమ్ముతున్నాను. అయితే తరచుగా న్యూక్లియర్ ఎనర్జీ గురించిన చర్చలు కేవలం ఉత్పత్తి సామర్థ్యంపైనే కేంద్రీకృతమవుతాయి. కానీ అసలైన అవకాశం అంతకంటే చాలా పెద్దది. న్యూక్లియర్ ఎనర్జీ ఒక పూర్తి పారిశ్రామిక ఎకోసిస్టమ్‌గా మారుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు దీర్ఘకాలిక అవకాశం కేవలం న్యూక్లియర్ ఆస్తులను కలిగి ఉండటం మాత్రమే కాదు. పూర్తిగా న్యూక్లియర్ వాల్యూ చైన్‌లో భాగస్వామ్యం కావడమే. ప్రధానమైన విడిభాగాలను తయారుచేయడం, ప్రత్యేకమైన ఉక్కు, ఫాబ్రికేషన్ ఎకోసిస్టమ్‌లను అభివృద్ధి చేయడం, అత్యాధునిక ఇంజనీరింగ్ సామర్థ్యాలను నిర్మించడం వంటివాటిపై మేం దృష్టి సారిస్తాం. ప్రపంచస్థాయి భద్రతా ప్రమాణాలు, నిర్మాణ ప్రమాణాలను ఏర్పాటుచేయడం, భవిష్యత్ తరం న్యూక్లియర్ వర్క్‌ఫోర్స్‌కు శిక్షణ ఇవ్వడం, కచ్చితమైన మ్యానుఫ్యాక్చరింగ్ సప్లయ్ చైన్‌లకు మద్దతు ఇవ్వడం, అత్యాధునిక న్యూక్లియర్ సాంకేతికతల చుట్టూ ఎగుమతుల పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను నిర్మించడం మా లక్ష్యం" అని వివరించారు.

## ఎకోసిస్టమ్ నిర్మాణానికి సరైన సమయం

"న్యూక్లియర్ ప్రాజెక్టులను కాకుండా న్యూక్లియర్ పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను నిర్మించడానికి ఇది సరైన సమయమని మేం భావిస్తున్నాం. దీర్ఘకాలిక మౌలికాంశాలు ఆకర్షణీయంగా ఉండటం మాత్రమే ఇందుకు కారణం కాదు. న్యూక్లియర్ ఎనర్జీ విశ్వసనీయ బేస్‌లోడ్ విద్యుత్తును అందిస్తుంది. ఇది పునరుత్పాదక శక్తికి మంచిగా తోడ్పడుతుంది. అస్థిరమైన ఫాసిల్ ఫ్యూయెల్స్ మార్కెట్లపై ఆధార పడటాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా ప్రాజెక్టుల జీవిత కాలంలో అత్యంత పోటీదారుగా, ఊహించదగిన లెవలైజ్డ్ కాస్ట్ ఆఫ్ ఎనర్జీని(ఎల్‌సీవోఈ) అందిస్తుంది. 20 లేదా 30 ఏళ్ల పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే డేటా సెంటర్లు, సెమీకండక్టర్ వంటి పరిశ్రమలకు భవిష్యత్ అంచనా ముఖ్యం. తయారీ రంగంలో ప్రధాన పోటీదారుగా నిలవడంలో దీర్ఘకాలిక విద్యుత్ ధరలు కీలకంగా ఉంటాయి. ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థలకు ఒక వ్యూహాత్మక ప్రయోజనం చేకూరుస్తుంది. మోడర్న్ న్యూక్లియర్ సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్న కొద్దీ భద్రతా ప్రమాణాలు కూడా భారీగా మెరుగుపడుతున్నాయి" అని పేర్కొన్నారు.

## ఇంధన భవిష్యత్తుపైనే ఏఐ భవిష్యత్తు

"ప్రపంచవ్యాప్తంగా ప్యాసివ్ సేఫ్టీ సిస్టమ్స్, మాడ్యులర్ డిజైన్‌లు, డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్, ఆపరేషనల్ రెసిలియన్స్‌లో ప్రధాన ఆవిష్కరణలు కనిపిస్తున్నాయి. న్యూక్లియర్ ఎనర్జీకి సంబంధించి ప్రపంచవ్యాప్త చర్చ శైలి మారుతోందని నేను భావిస్తున్నాను. న్యూక్లియర్ ఎనర్జీ పాత్ర లేకుండా భారీ కర్బన ఉద్గారాల తగ్గింపు, పారిశ్రామిక స్థాయి విద్యుదీకరణకు విశ్వసనీయ మార్గం లేదని ప్రపంచ దేశాలు క్రమంగా గుర్తిస్తున్నాయి. ఏఐ విప్లవం ఈ గుర్తింపును మరింత వేగవంతం చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద టెక్ కంపెనీలు ఇప్పుడు నేరుగా దీర్ఘకాలిక న్యూక్లియర్ భాగస్వామ్యాలను పరిశీలిస్తున్నాయి. ఏఐ భవిష్యత్తు ఇంధన భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో నమ్మకమైన, స్వచ్ఛమైన బేస్‌లోడ్ విద్యుత్తు తప్పనిసరిగా ఉండాలి. ఇది ప్రభుత్వాలు, టెక్నాలజీ ప్రొవైడర్లు, తయారీదారులు, పెట్టుబడిదారుల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలకు అపారమైన అవకాశాలను సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆ భవిష్యత్తులో భాగస్వామ్యం వహించాలని కోరుకుంటోంది" అని లోకేష్ స్పష్టం చేశారు.

## యూఎస్-ఇండియా న్యూక్లియర్ అధ్యాయం

"భారత్-అమెరికా సహకారం ఇప్పటికే సాంకేతికత, రక్షణ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో మార్పులు తెచ్చింది. ఆ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని తదుపరి ప్రధాన అధ్యాయం న్యూక్లియర్ ఎనర్జీ కాగలదని నేను బలంగా నమ్ముతున్నాను. ఇది కేవలం ఎనర్జీ భాగస్వామిగా మాత్రమే కాకుండా... ఒక పారిశ్రామిక భాగస్వామ్యంగా, తయారీ భాగస్వామ్యంగా, ఆవిష్కరణల భాగస్వామ్యంగా, అభివృద్ధి భాగస్వామ్యంగా, ఏఐ యుగానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాక్‌బోన్ నిర్మాణానికి తోడ్పడే భాగస్వామ్యంగా ఉండాలని నేను కోరుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం ఎనర్జీ, పారిశ్రామిక పునాదులను నిర్మిస్తున్న తరుణంలో మేము దీర్ఘకాలిక దార్శనికతను పంచుకునే గ్లోబల్ నేతలతో కలిసి పనిచేయాలని ఎదురుచూస్తున్నాం. ముందున్న అవకాశం అపారమైంది. పారదర్శకమైన అభివృద్ధిని సాధించడానికి, ఉన్నత శ్రేణి నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడానికి, ఎనర్జీ భద్రతను బలపరచడానికి, అత్యాధునిక తయారీకరణను వేగవంతం చేయడానికి, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ తదుపరి యుగానికి శక్తినిచ్చేందుకు ఈరోజు ఇక్కడికి వచ్చిన ప్రతినిధులకు ధన్యవాదాలు. ఇక్కడి చర్చలు దీర్ఘకాలిక భాగస్వామ్యాల నిర్మాణం దిశగా సాగాలి" అని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

చైతన్యరథం



# పొదుపే పరమధర్మం!

- కాలానికి తలొగ్గిన మహానాడు
- మహానేత నిర్ణయం ప్రశంసనీయం
- సంప్రదాయం చెదరకుండా గొప్ప నిర్ణయం
- హైబ్రిడ్ మోడ్‌లోనైనా.. మూడ్ అదే
- నేడు తీర్మానాల కమిటీ సమీక్షా సమావేశం

కౌంట్ డౌన్ - 8

మంగళగిరి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీకి మహానాడంటే కేవలం రాజకీయ సమావేశమే కాదు, అదొక అద్భుత సంప్రదాయం. ఒక ఉత్సవం. ఒక ఉద్యమ స్ఫూర్తి. కోట్లాది కార్యకర్తల గుండె చప్పుడు. అలాంటి మహానాడు ఈసారి 'హైబ్రిడ్' రూపం తీసుకుంటుంది. వేదిక, విధానంలో చిన్నపాటి మార్పుచేర్పులు చోటుచేసుకున్నా.. -ఆత్మ మారలేదు!

పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం నేపథ్యంలో చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను పొదుపు పాటించమని పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు స్పందించిన తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు -నెల్లూరులో అట్టహాసంగా జరగాల్సిన మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇదొక రాజకీయ నిర్ణయమే కాదు -ఒక దార్శనికుడు కాలానికి, పరిస్థితులకు స్పందించిన తీరుకు నిలువుటద్దం!

### మహానాడు -ఒక స్వర్ణ చరిత్ర

1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంనుంచీ 'మహానాడు' జీవనాడిగా నిలుస్తోంది. దివంగత నేత నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) స్థాపించిన తెదేపాకు మహానాడు అంటే పార్టీ అంతరాత్మ. ప్రతి ఏడాది రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో జరిగే మూడురోజుల మహా సమావేశంలో పార్టీ తీర్మానాలు ఆమోదిస్తారు. రాజకీయ తదుపరి అడుగులు నిర్ణయిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాట పంథాను నిర్దేశిస్తారు.

ఒకప్పుడు బహిరంగ సభల్లో లక్షలాది ప్రజలు, వేల వాహనాల్లో రాష్ట్రం నలుమూలలనుంచీ తరలి రావడం మహానాడు హుందాకు నిదర్శనం. కడప, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం -రాష్ట్రంలోని పలు పట్టణాలు మహానాడుకు వేదికయ్యాయి. ప్రతి మహానాడు జరిగిన చోటుకు ఒక ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉంది. ప్రతి మహానాడు తరువాత పార్టీ ఒక కొత్తదిశలో అడుగులేసింది.

అయితే 2020-21 కాలంలో కరోనా మహమ్మారి మహానాడుకు అపూర్వమైన సవాలు విసిరింది. వేలమంది ఒకచోట సమావేశమవడం అసాధ్యమైన ఆ పరిస్థితుల్లో.. తెదేపా తొలిసారిగా మహానాడును పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించింది. అది పార్టీకి ఒక కొత్త అనుభవం! సంప్రదాయాన్ని కాపాడు కుంటూ, కాలానుగుణంగా మారగలిగే సామర్థ్యాన్ని నిరూపించుకున్న సందర్భం!! ఆ అనుభవమే నేటి -హైబ్రిడ్ మహానాడుకు పునాది అయ్యింది.

### పొదుపు -నేటి అవసరం

పశ్చిమాసియాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి భారతదేశంపై దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. చమురు ధరలు పెరగడం, రవాణా ఖర్చులు ఆకాశాన్నంటడం, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం -సామాన్యుడిని ఇవన్నీ ప్రత్యక్షంగా దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పొదుపు పాటించమని చేసిన పిలుపు కేవలం సూచన కాదు -అది జాతి ధర్మం. ఈ సందేశాన్ని అంగీకరించిన చంద్రబాబు నాయుడు ముందు ఒక ఆచరణాత్మక ప్రశ్న నిలిచింది. మహానాడు జరపాలి, అది తెదేపా సంప్రదాయం. కానీ ఏవిధంగా? నెల్లూరులో 400 ఎకరాల్లో అట్టహాసంగా జరిపితే రాష్ట్రం నలుమూలల నుంచీ లక్షలాది కార్యకర్తలు, వేల వాహనాలు వస్తాయి. వాటికయ్యే ఇంధన వ్యయం, ఏర్పాటు ఖర్చు అన్నీ కలిపితే కోట్ల రూపాయల భారం. దేశం పొదుపు పాటించాల్సిన సమయంలో పార్టీగా అంత వ్యయం భరించడం సందర్భోచితంగా ఉంటుందా? ఈ ప్రశ్నకు అధినాయకుడు, దార్శనికుడు చంద్రబాబు ఇచ్చిన సమాధానమే -హైబ్రిడ్ మహానాడు. నాయకత్వం, పొలిట్‌బ్యూరో సభ్యులు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేరుగా సమావేశమవుతారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ నియోజకవర్గాల నుంచి ఆన్‌లైన్‌లో హాజరవుతారు. రాష్ట్రవ్యాప్తంగా 1,848 క్లస్టర్లలో పెద్ద స్క్రీన్లు ఏర్పాటుచేసి, ప్రతి చోట 500మంది చొప్పున కార్యకర్తలు మహానాడు వేడుకలో పాలుపంచుకుంటారు. తీర్మానాలు, చర్చలు, ఆమోద ప్రక్రియ -అన్నీ సంప్రదాయ మహానాడు తరహాలోనే జరుగుతాయి. రూపం మారినా, సారం మాత్రం -మహా మహానాడుదే!

### నాయకత్వ లక్షణం -పరిస్థితులకు స్పందించడం

ఒక నాయకుడి గొప్పతనం కేవలం సానుకూల పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవడంలో కాదు. సవాళ్లు ఎదురైనప్పుడు, అనుకోని మలుపులు వచ్చినప్పుడు, త్వరితగతిన స్పందించి సరైన మార్గం చూపించడంలో ఉంది. ఈ కోణంలో చూస్తే చంద్రబాబు నిర్ణయం రాజకీయంగా పరిపక్వతను, పాలనాపరంగా సంయమనాన్ని ప్రతిబింబిస్తోంది. నెల్లూరులో ఇప్పటికే ఏర్పాట్లు జోరుగా మొదలయ్యాయి. 400 ఎకరాల్లో మహానాడు పనులు మొదలయ్యాయి. మినీ మహానాడులు, లోక్‌సభ స్థాయి మహానాడులన్నీ నిర్ణయించారు. ఇంతవరకూ వెళ్లిన ఏర్పాట్లను వదులుకోవడం, కొత్త నిర్ణయం తీసుకోవడం -సులువైన పని కాదు. కానీ జాతి ప్రయోజనం, సామాన్యుడి సంక్షేమమే పార్టీకి ముఖ్యమని భావించారు అధినాయకుడు. అదే సమయంలో జిల్లాస్థాయి మినీ మహానాడులు, లోక్‌సభ స్థాయి సమావేశాలనూ రద్దు చేయడం గమనార్హం. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా వాహన రాకపోకలు గణనీయంగా తగ్గుతాయి. ఇంధన వినియోగం తగ్గుతుంది. సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి. ఇది కేవలం పార్టీ స్థాయిలో మాత్రమే కాదు -ప్రభుత్వం పొదుపు పాటించాలని పిలుపు నివ్వాలంటే ముందు పార్టీనే ఆదర్శంగా నిలవాలని చంద్రబాబు భావించారు. తెలుగుదేశం కుటుంబ సంప్రదాయాన్ని అనుసరిస్తూ -హైబ్రిడ్ మహానాడు నిర్ణయం తీసుకున్నారు.

### సంప్రదాయం చెదరకుండా...

హైబ్రిడ్ మహానాడు అనగానే కొందరికి సందేహం కలుగొచ్చు. సంప్రదాయం తగ్గిపోతుందా? మహానాడు మహత్తు తగ్గుతుందా? అని. ఈ సందేహం అర్థరహితమేమీ కాదు. ఎందుకంటే మహానాడులో ప్రత్యక్ష భాగస్వామ్యానికి ఒక వేడుక ఉంటుంది. లక్షల గొంతులు ఒకేమాట చెప్పడంలో ఒక ఉద్వేగం ఉంటుంది. ఆ అనుభవాన్ని పూర్తిగా ఆన్‌లైన్ ప్రసారంతో పొందలేం. కానీ ఇక్కడ ముఖ్యమైన విషయం - హైబ్రిడ్ మహానాడు కార్యకర్తలను దూరంగా పెట్టడం లేదు. 1,848 క్లస్టర్లలో ప్రతిచోట 500మంది చొప్పున నేరుగా సమావేశమవుతారు. అంటే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిది లక్షలమంది కార్యకర్తలు ఒకే సమయంలో తమ తమ స్థానాలనుంచి పాల్గొంటారు. ఇది కేవలం వీక్షకులుగా కాదు -తీర్మానాలపై ఆమోద ప్రక్రియలో భాగంగా. ఈ కోణంలో చూస్తే ఇది సంప్రదాయ మహానాడుకంటే విస్తృతంగా అందరినీ చేరే వేదిక కానుంది. సంప్రదాయం అనేది ఒక రూపానికి కట్టుబడి ఉండదు. అది విలువలకు, ఆదర్శాలకు, లక్ష్యాలకు కట్టుబడి ఉంటుంది. మహానాడు విలువ అంటే పార్టీశ్రేణులు ఐక్యంగా నిలవడం, తీర్మానాలు ఆమోదించడం, పార్టీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడం -ఇవన్నీ హైబ్రిడ్ విధానంలోనూ జరుగుతున్నాయి. అందుకే ఇది సంప్రదాయాన్ని విడనాడడం కాదు. సంప్రదాయాన్ని కాలానుగుణంగా మార్చుకోవడం.

### పొదుపు -ఒక తత్వం.. ఒక సత్యం

పొదుపు అంటే కేవలం డబ్బు ఆదా చేయడం మాత్రమే కాదు. అది ఒక జీవన తత్వం. జీవిత సత్యం. అవసరమైనప్పుడు ఖర్చుపెట్టినా, అవసరం మేరకు నిగ్రహించుకోవడం. ఈ సమతుల్యత వ్యక్తికైనా, సంస్థకైనా, వ్యవస్థకైనా, దేశానికైనా అవసరం. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సంక్షోభ నేపథ్యంలో పొదుపు అన్నది ఐచ్ఛికం కాదు, అనివార్యం.

తెదేపా ఈ నిర్ణయం ద్వారా ఒక సందేశం పంపిస్తోంది. అది-రాజకీయ పార్టీలు కూడా జాతీయ కర్తవ్యానికి స్పందించగలవు. పార్టీ వైభవంకంటే సామాన్యుల శ్రేయస్సు ముఖ్యం. ప్రదర్శనకంటే ప్రయోజనం గొప్పది. ఈ సందేశం నేటి రాజకీయ వాతావరణంలో అరుదైనది. అందుకే ఇది ప్రశంసనీయం.

మే 19 మంగళవారం ఉదయం 11 గంటలకు పొలిట్ బ్యూరో సభ్యులు, తీర్మానాల కమిటీ కన్వీనర్ యనమల రామకృష్ణుడి అధ్యక్షతన మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో తీర్మానాలు కమిటీ సమీక్ష సమావేశం జరుగనుంది. కమిటీలోని సభ్యులంతా మే19, 20 తేదీల్లో రెండు రోజులపాటు టీడీపీ కేంద్ర కార్యాలయంలోని నాలెడ్జి కేంద్ర విభాగానికి అందుబాటులో ఉండాలని ఇప్పటికే పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది.

మొత్తానికి -మహానాడు వేదిక మారింది. నెల్లూరు బదులు మంగళగిరి వేదికైంది. లక్షలాదిగా గుమిగూడే జనసందోహం బదులు వేల స్క్రీన్‌లు వెలగనున్నాయి. అయినా తెదేపా ఒకే గొంతుతో మాట్లాడుతోంది. ఒకే ఆత్మతో కదులుతోంది. ఈ హైబ్రిడ్ మహానాడు -చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. కరోనా కాలంలో ఆన్‌లైన్ మహానాడు, ప్రస్తుత సంక్షోభంలో హైబ్రిడ్ మహానాడు... రెండూ చూపుతున్నది ఒకటే నిజాన్ని. కాలం ఏ సవాలు విసిరినా తెదేపా అనుసరించగలదు, అధిగమించగలదు, ముందడుగు వేయగలదు.

హైబ్రిడ్ మహానాడు రెండు రోజులే. అయినా.. తీర్మానాలు ఆమోదిస్తారు. నాయకత్వం మాట్లాడుతుంది. కార్యకర్తలు స్పందిస్తారు. తర్వాత తెదేపా కొత్తశక్తితో, స్పష్టమైన దిశతో ముందుకు సాగుతుంది. ఈసారి హైబ్రిడ్‌లో జరిగినా.. మహానాడు స్ఫూర్తి శాశ్వతం. పొదుపే పరమధర్మమని నిరూపించిన ఈ నిర్ణయం - కాలానికి తలొగ్గిన మహానాడు చరిత్రపుటల్లో స్వర్ణాక్షరాలతో లిఖించబడటం ఖాయం!

# మహిళలకు అండగా ఆర్టీసీ...




అమరావతి (చైతన్య రథం): ఆర్టీసీ అనేది ప్రజా రవాణా వ్యవస్థగానే కాదు...మహిళలకు, దివ్యాంగులకు ఆర్థికంగా అండగా నిలిచే వ్యవస్థగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దింది. తొలినుంచి ఆర్టీసీ అనేది ఓ ప్రజారవాణా వ్యవస్థగానే ప్రభుత్వాలు భావించాయి. కానీ ఈ ప్రజారవాణా వ్యవస్థద్వారా ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించే నిర్ణయాలు తీసుకోవచ్చు. పేద,మధ్య తరగతి ప్రజలకు భరోసా కల్పించవచ్చు అని కూటమి ప్రభుత్వమే నిరూపించింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 2025 ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించింది. అప్పటి వరకు బస్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వాలనే చూసిన ప్రజలకు స్త్రీశక్తి పథకం ద్వారా ఉచితప్రయాణాన్ని పరిచయం చేసింది కూటమి ప్రభుత్వం. ఆ వర్గం.. ఈ వర్గం అని లేకుండా.. ఎలాంటి షరతులు.. నిబంధనలు లేకుండా అమలవుతున్న ఏకైక పథకం స్త్రీ శక్తి పథకమే.ఈపథకం అమలు ద్వారా ఆర్టీసీకి సంక్షేమ చరిత్రలో ప్రత్యేకస్థానం కల్పించింది సీఎం చంద్ర బాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రారంభించిన మిగిలిన పథకాలన్నీ ఒక ఎత్తు...స్త్రీ శక్తి పథకం మరో ఎత్తు అనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమవుతోంది.

## స్త్రీ శక్తి పథకంలో ఉన్న గొప్పదనమిదే...

స్త్రీ శక్తి పథకంతో పేద, మధ్యతరగతి ప్రజల ఆదాయం ఆదా అవుతోంది. ఇది మహిళల్లో ఆర్థిక సాధికారత పెంచింది.ఓ మహిళా ఉద్యోగి ఆఫీసుకు వెళ్లాలన్నా..ఓ యువతి కాలేజీకి వెళ్లాలన్నా..మహిళా రైతు ఉత్పత్తులను మార్కెట్టుకు తీసుకెళ్లి అమ్ముకోవాలన్నా ఆర్టీసీ బస్సెక్కి ఉచితంగా తమ గమ్యస్థానాలకు చేరుతున్నారు. అంతేకాకుండా పుట్టింటికి వెళ్లాలన్నా..బంధువుల ఇంటికి వెళ్లాలన్నా ఉచితంగా ప్రయాణిస్తున్నారు. అలాగే పండుగ దినాల్లో పుణ్య క్షేత్రాలకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు. దీనివల్ల ప్రతి కుటుంబానికి సుమారుగా రూ.2 వేలనుంచి 2,500ఆదా అవుతున్నట్టు అంచనా.అంటే ఏడాదికి సుమారుగా రూ.25వేలు ఆదా అవుతోందని లబ్ధిదారులే స్వయంగా చెబుతున్నారు. ఇక స్త్రీ శక్తి పథకం వల్ల దేవాలయాలకు ఆదాయం పెరుగుతోంది. పర్యాటక ప్రాంతాల్లో రద్దీపెరుగుతోంది. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ఉపాధి మెరుగవుతోంది. అందుకే ఈ పథకం సూపర్ హిట్ అయింది. స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన 9 నెలల్లో 67 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగితే.. సుమారు రూ.2350 కోట్ల మేర సబ్సిడీని ప్రభుత్వం భరించింది. దీనికి గానూ రూ.720 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీ-ఇంబర్స్ చేసింది. ఈ విధంగా ఎప్పటికప్పుడు రీ-ఇంబర్స్ చేస్తూ ఆర్టీసీపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది ప్రభుత్వం. ఈ పథకం ద్వారా ఆర్టీసీకి స్త్రీ శక్తి బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో సుమారుగా 92 శాతానికి పెరిగింది. గతంలో సుమారుగా 60 శాతంగా ఉండే ఆక్యుపెన్సీ రేషియో స్త్రీ శక్తి పుణ్యమా అని 92 శాతానికి చేరింది. ఇందులో పురుష ప్రయాణికుల సంఖ్య 40 శాతంగా ఉంది. ఈ పథకం ఓ విధంగా ఆర్టీసీకి అండగా నిలుస్తోంది. స్త్రీ శక్తి కింద వచ్చే సబ్సిడీని ప్రభుత్వం నుంచి అందుకుంటోంది.. అలాగే పెరిగిన ఆక్యుపెన్సీ రేషియో ద్వారా ఆర్టీసీ తన ఆదాయాన్ని పెంచుకుంటోంది. ఇక దివ్యాంగ శక్తి కింద దివ్యాంగులు సుమారు 25 లక్షల ఉచిత ప్రయాణాలు జరిగాయి.

- స్త్రీశక్తి పథకంతో ఆర్థిక వెసులుబాటు
- పథకంతో తగ్గిన మరణాలు... ప్రమాదాలు
- లబ్దిదారులకు సరాసరి నెలకు రూ.2 వేలు ఆదా
- 9 నెలల్లో 67 కోట్ల ఉచిత ప్రయాణాలు...
- ప్రభుత్వం నుంచి రూ.2350 కోట్ల సబ్సిడీ
- దివ్యాంగులు.. 25 లక్షల ఉచిత ప్రయాణాలు
- సంక్షేమ చరిత్రలో ఆర్టీసీకి ప్రత్యేకస్థానం కల్పించిన కూటమి
- ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమంపైనా ఫోకస్
- సిబ్బందికి నైట్ అవుట్ అలవెన్స్ -కష్టానికి తగిన గౌరవం
- ప్రమోషన్లతో భారీ ఊరట -వేలాది మందికి న్యాయం
- ఎస్బీఐ ప్రత్యేక బీమా పథకం -ఉద్యోగులకు భద్రతా కవచం
- రిటైర్డ్ ఉద్యోగులకు జీవితాంతం ఈహెచ్ఎస్ - మానవీయ నిర్ణయం
- ఆర్టీసీ సేవలపై ప్రతీవారం సమీక్షిస్తోన్న ముఖ్యమంత్రి
- ఈవీలతో ఆర్టీసీకి కొత్త హంగులు
- రెండేళ్ల ప్రయాణంలో.. ప్రగతి రథ చక్రం పరుగులు

## ప్రాణాలు కాపాడుతున్న స్త్రీ శక్తి...

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అనేది ఏపీఎస్ఆర్టీసీకి ఉన్న బ్రాండ్. ఈ బ్రాండ్ నిలబెట్టేలా స్త్రీ శక్తి పథకం ఆర్టీసీకి ఉపకరిస్తోంది. స్త్రీ శక్తి పథకం అమలు తర్వాత ఆర్టీసీలో ఆక్యుపెన్సీ రేషియో పెరిగింది. చాలామంది మహిళలు ఆటోల్లో... ఇతర వాహనాల్లో ప్రయాణాలు తగ్గించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు చేస్తున్నారు. దీంతో ప్రమాదాల బారిన పడి చనిపోయే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రకాశం జిల్లా ఎస్పీ నిర్వహించిన సర్వే ప్రకారం స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టిన తర్వాత ప్రమాదాల్లో మహిళా మరణాల సంఖ్య దాదాపు 39 శాతం మేర తగ్గినట్టు వెల్లడైంది. అలాగే ప్రమాదాల్లో పురుషుల మరణాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గినట్టు గుర్తించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబుకు ప్రకాశం జిల్లా ఎస్పీ వివరించారు. దీనిపై రాష్ట్ర స్థాయి అధ్యయనం చేయించాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆర్టీసీని, ఉద్యోగులను ఆదుకునేలా ప్రభుత్వం చొరవ...

ఎన్నికలకు ముందు సిబ్బంది సమస్యలు, పెండింగ్ బకాయిలు, బస్సుల కొరత వంటి అనేక సవాళ్లను ఆర్టీసీ ఎదుర్కొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ పునర్వ్యవస్థీకరణకు ప్రాధాన్యత ఇచ్చింది. ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సేవల మెరుగుదల, ఆధునికీకరణ, ఆర్థిక బలోపేతం లక్ష్యంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. డ్రైవర్లు, కండక్టర్లు ఎక్కువసేపు విధులు నిర్వహిస్తూ కుటుంబాలకు దూరంగా పనిచేయాల్సి వస్తుంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో సేవలు అందించే సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ అంశాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రతి నైట్ డ్యూటీకి రూ.150 చొప్పున నైట్ అవుట్ అలవెన్స్ మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో ఉద్యోగులకు నెలకు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు అదనపు ఆదాయం లభిస్తోంది. ఇది వారి కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఊరటనిస్తోంది. ప్రమోషన్ల విషయంలో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉపశమనం కల్పించింది. 2020కు ముందు నియమితులై ప్రభుత్వ సేవల్లో విలీనమైన ఉద్యోగులకు పాత పదోన్నతి మార్గదర్శకాలను పునరుద్ధరించడంతో సుమారు 7 వేల మందికి పదోన్నతులు లభించాయి. ఈ నిర్ణయం ఉద్యోగుల కెరీర్ పురోగతికి దోహదపడుతోంది. అనేక మంది ఉద్యోగులు పదోన్నతుల ద్వారా అధిక వేతనాలు, బాధ్యతలు పొందే అవకాశం కలిగింది.

## ఎస్బీఐ ప్రత్యేక బీమా పథకం -ఉద్యోగులకు భద్రతా కవచం

ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే ఆర్టీసీ ఉద్యోగులకు కూడా ఎస్బీఐ ఎస్‌జీఎస్‌పీ పథకం వర్తింపజేయడం ద్వారా ప్రభుత్వం ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించింది. రూ.1 కోటి ప్రమాద బీమా, సహజ మరణానికి రూ.10 లక్షల బీమా వంటి ప్రయోజనాలు ఉద్యోగ కుటుంబాలకు ఆర్థిక రక్షణగా నిలుస్తున్నాయి. జీరో బ్యాలెన్స్ ఖాతాలు, తక్కువ వడ్డీ రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు ఉద్యోగుల ఆర్థిక అవసరాలను సులభతరం చేస్తున్నాయి. ఇక విరమణ అనంతరం వైద్య ఖర్చులు భారం అవుతాయని భావించే ఉద్యోగులకు ప్రభుత్వం జీవితాంతం జేహెచ్ఎస్ వైద్య సేవలు అందేలా నిర్ణయం తీసుకుంది. రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు ఈ సదుపాయం పెద్ద ఊరటనిచ్చింది. ఈ చర్య ప్రభుత్వం ఉద్యోగులను కేవలం సేవా కాలంలో మాత్రమే కాకుండా, జీవితాంతం ఆదుకుంటుందనే నమ్మకాన్ని కల్పించింది. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించడం ద్వారా ప్రభుత్వం మానవత్వాన్ని చాటుకుంది. ముఖ్యంగా అర్హతల విషయంలో సడలింపులు ఇవ్వడం వల్ల అనేక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించాయి.

## కొత్త బస్సులతో ఆధునిక ప్రయాణం

1,489 కొత్త బస్సులను ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం ప్రజా రవాణా సేవలను ఆధునికీకరించింది. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, స్టార్ లైనర్, వెన్నెల వంటి బస్సులు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాయి. ఈ కొత్త బస్సులు గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కల్పిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు 1450 ఈవీ బస్సులు త్వరలో రాబోతున్నాయి. ఇదే కాకుండా బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 338 బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించి ప్రజా రవాణా మౌలిక వసతులపై దృష్టి పెట్టింది. ఆధునిక టాయిలెట్ బ్లాకులు, కూర్చునే సదుపాయాలు, ఫ్యాన్లు, శుభ్రత చర్యలు ప్రయాణికులకు మెరుగైన అనుభూతిని కల్పిస్తున్నాయి. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

## డిజిటల్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ -ప్రజాభిప్రాయాలకు ప్రాధాన్యం

129 బస్ స్టేషన్లలో డిజిటల్ స్కానర్ల ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను సేకరించే వ్యవస్థను ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఆర్టీసీ అందించే సేవలపై ప్రజలు తమ అభిప్రాయాలను నేరుగా తెలిపే అవకాశం కల్పిస్తోంది. ఈ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మెరుగుపరచడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ప్రతి వారం ఆర్టీసీ సేవలపై స్వయంగా సీఎం పర్యవేక్షిస్తున్నారు. మెరుగైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఆర్టీసీ పునర్వైభవానికి బలమైన పునాది వేశాయి. ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సేవల మెరుగుదల, ఆధునికీకరణ, పర్యావరణహిత రవాణా వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన దూరదృష్టితో ఆర్టీసీ రెండేళ్ల ప్రయాణం సాగింది. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రగతి రథచక్రం పరుగులు పెడుతోంది.



# ఖరీఫ్ సాగునీటి విడుదలకు షెడ్యూల్ విడుదల

- కాలువల మరమ్మతులు వేగవంతం చేయాలి
- ఈ సీజన్‌లో సమర్థవంతంగా నిర్వహించాలి
- మంత్రులు నిమ్మల, కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులలో ఉన్న నీటి నిల్వలు ఆధారంగా, రానున్న ఖరీఫ్ సీజన్‌కు సాగు నీటి విడుదలకు సంబంధించి షెడ్యూల్ విడుదల, విత్తనాలు, ఎరువుల లభ్యతపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం అమరావతి సచివాలయంలో మంత్రులు కింజారపు అచ్చన్నాయుడు, నిమ్మల రామానాయుడు ఇరు శాఖలతో కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించారు.

రెండు శాఖల ఉన్నతా ధికారులతో సుదీర్ఘ చర్చ అనంతరం 2026-27 ఖరీఫ్‌కు సంబం ధించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇప్పటికే కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడిక వంటి అత్యవసర పనులు చేపట్టడానికి 397 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఈ పనులు మే చివరి నాటికి పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జూన్ 1వ తేదీకి కాలువలకు నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్లుగా ఇటు అధికారులు, అటు రైతులు సిద్ధంగా ఉండాలని



సూచించారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 99.35 లక్షల ఎకరాలకు 888 టీఎంసీల నీటిని అందించామని, 2025-26 రబీ సీజన్‌లో 23.67 లక్షల ఎకరాలకు 153 టీఎంసీల నీటిని అందించామని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రస్తు తం రాష్ట్రంలో మొత్తం మేజర్ అండ్ మీడియం రిజర్వాయర్లలో 461 టీఎంసీల నీరు సాగునీటి వినియోగానికి అందుబాటులో ఉందని, సీఎం చంద్రబాబు వాటర్ మేనేజ్‌మెంట్ వల్లే నేటికీ రిజర్వాయర్లలో ముందస్తుగానే నీటి విడుదలకు సరిపడా నిల్వలు చేయగలిగామని పేర్కొన్నారు.

**సాగునీటి షెడ్యూల్ ఇదే**

పెన్నా డెల్టాకి ఇప్పటికే మే-4వ తేదీ నుంచి సాగునీటిని విడుదల చేశామని, గోదావరి డెల్టాకు జూన్ 1 నుంచి, గాలేరు-నగరి సుజల స్రవంతి (జిఎన్‌ఎస్‌ఎస్) కింద ఉన్న ఆయకట్టుకు జూన్ 10 నుంచి, టీజీపీ కడప (ఎస్పీవీబీఆర్ కడప)కు జూన్-15 నుంచి సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని వంశధార ఆయకట్టుకు జూన్-15 నుంచి, తోటపల్లి ఆయకట్టుకు జూలై 1 నుంచి, కృష్ణా డెల్టా ఆయకట్టుకు జూలై 1 నుంచి, ఏలేరు రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు జూలై 10 నుంచి, కేసీ కెనాల్, తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీ, టీబీపీఎల్‌ఎల్‌సి, తాడిపూడి, పుష్కర ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టుకు జూలై 15 నుంచి, టీబీపీహెచ్‌ఎల్‌సి కింద ఉన్న ఆయకట్టుకు జూలై 20 నుంచి, హంద్రీనీవా సుజలస్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) ఆయకట్టుకు జూలై 31 నుంచి, నాగార్జునసాగర్ ఆయకట్టు కింద జోన్-1 (పల్నాడు, గుంటూరు, బాపట్ల)కు జూలై 31న, జోన్-2 (ప్రకాశం, మార్కా పురం) ఆయకట్టుకు ఆగస్టు చివరి వారంలో సాగునీటి విడుదల చేయనున్నట్లు షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్, జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇరు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉద్యాన రైతుల రక్షణకు కట్టుబడి ఉన్నాం

**వారికి ఆదాయం పెంచడమే లక్ష్యం**

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఉద్యాన పంటల పరిర క్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడు తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. స్వీట్ ఆరెంజ్ తోటల్లో నీటి ఒత్తిడి పరిస్థితులపై ఇప్పటికే రెండునెలల క్రితమే అనంతపురం జిల్లాలో అధికారు లను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఈ అంశంపై శాఖ అధికా రులు, శాస్త్రవేత్తలు ఫీల్డ్ విజిట్‌లు నిర్వహించి పరిస్థితిని సమీక్షి స్తున్నారని, రైతులకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహి స్తున్నామని చెప్పారు. జిల్లాలో మొత్తం 37 వేల హెక్టార్ల స్వీట్ ఆరెంజ్ తోటలు ఉండగా, అందులో 2,260 హెక్టార్లలో సాగునీటి సమస్యను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతులు లైవ్ మల్చింగ్, వీడ్ మ్యాట్ వినియోగం, ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేయడం, అవసరమైన చోట్ల నీటిని తరలించి జీవనా ధార నీటి సరఫరా చేపట్టాలని సూచించినట్లు తెలిపారు. ప్రత్యే కంగా మూడు గ్రామాల్లో 875 హెక్టార్లలో తీవ్రమైన నీటి కొరత నెలకొన్నదని, రైతులు భారీ వ్యయంతో నీటిని తరలించి తోటల ను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అయితే రవాణా వ్యయం అధికంగా ఉండటం, ఇతర ప్రాంతాల్లో కూడా తోటలు ఉండటంతో ఇద్దరు రైతులు కలిపి సుమారు 4.5 హెక్టార్ల తోటలను వదిలివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌లో నీటి కొరత కారణంగా ఆయా గ్రామాల చెరువులు నింపబడలేదని, చెరువులు నింపగలిగితే పరిస్థితి కొంత మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ఈ మొత్తం అంశంపై జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించామని, ప్రత్యక్ష పర్యవేక్షణలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే యాడికి మండలంలో కూడా కొన్ని నెలల క్రితం ఆమ్ల నిమ్మ పంటకు సాగునీటి సమస్య ఏర్పడిందని గుర్తుచేశారు. రైతులు నీటిని తరలించి పంటలను కాపాడుకోవడంతో పాటు, ప్రస్తుతం ఆమ్ల నిమ్మ ధరలు అధికంగా ఉండటం వల్ల వారికి మంచి ఆదాయం లభించిందని చెప్పారు. రైతులు తీవ్ర ఆర్థిక భారం భరించి పంటలను కాపాడుకునేందుకు కృషి చేస్తున్న నేపథ్యం లో, వారికి నీటి రవాణా ఖర్చు అందించే అంశాన్ని ముఖ్యమం త్రి దృష్టికి తీసుకెళ్లి, రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## ప్రాజెక్టుల రూపకల్పనకు దార్శనికుడు కె.ఎల్.రావు

- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- సచివాలయంలో వర్ధంతి సందర్భంగా నివాళి



అమరావతి(చైతన్యరథం): ప్రఖ్యాత ఇంజనీర్ డాక్టర్ కె.ఎల్. రావు వర్ధంతి సందర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. దేశ ఇరిగేషన్ రంగంలో డాక్టర్. కె.ఎల్ రావు చేసిన సేవ లు చిరస్మరణీయం. హీరాకుడ్, శ్రీశైలం, నాగార్జున సాగర్, వంటి అనేక బహుళార్థక సాధక ప్రాజెక్టుల రూపకల్పనలో కె.ఎల్.రావు ప్రధాన పాత్ర పోషించారు. దేశంలో 50 ఏళ్ల క్రితమే నదుల అనుసంధానాన్ని ప్రతిపాదించిన దార్శనికుడు కె.ఎల్.రావు. నాడు వాజ్‌పేయి, నేడు మోదీ, చంద్రబాబులు నదుల అనుసం ధానం కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. రాష్ట్రంలో మొదటిగా పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణానదికి తరలించి నదుల అనుసంధానం చేసిన దార్శనికుడు చంద్రబాబు. రూ.1300 కోట్లతో పట్టిసీమ నిర్మిస్తే 50 వేల కోట్ల ఆదాయం తీసుకొచ్చింది. గత పాలనలో విధ్వంసమైన పోలవరం ప్రాజెక్టును గాడిలో పెట్టి పుష్కరాల నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి అటు రాయలసీమ, ఇటు ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీలు నరసింహమూర్తి, వరప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గడువులోగా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు

- నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి
- ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశం
- సచివాలయంలో నాల్గో టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష
- భూసేకరణ, అటవీ క్లియరెన్స్ సమస్యలపై చర్చ



అమరావతి (చైతన్యరథం): మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యలను త్వరితగతి పరిష్కరించి వేగం గా పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందు కు సాగాలని ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన జాతీయ రహదారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో నాల్గో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్ష నిర్వహిం చారు. గతేడాది ఆగస్టులో నిర్వహించిన మూడో టాస్క్‌ఫోర్స్ కమి టీ సమావేశం సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన ప్రగతిని ప్రాజెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని నిర్ణీత కాల వ్యవధిలో జాతీయ రహదారులను పూర్తి చేయాలని ఆదేశించారు. గత టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం అనంతరం ఇప్పటివరకు భూసేకరణకు సంబంధించి 21 అంశాలను పరిష్కరించగా ఇందులో 9 పూర్తి కాగా, మరో 12 సమస్యలు పారదర్శకంగా పరిష్కరించామని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల్లో భూసేకరణకు సంబంధించిన 10 అంశాలను, అటవీ శాఖకు సంబంధించి ఒక అంశం, మరో ఇతర అంశం వేగవంతంగా పరిష్కరించాలని మంత్రి సూచించారు. అలాగే మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్, ఆర్‌అండ్‌బీకి సం బంధించిన భూసేకరణలో 12 అంశాలు, అటవీ శాఖకు సంబం ధించి 5 అంశాలు, ఇతర అంశాలను త్వరితగతిన పూర్తి చేసి పనులు వేగవంతంగా పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు. ఇప్పటివరకు మొత్తం 602 కి.మీ రోడ్ల భూసేకరణకు సంబంధిం చి 397 కి.మీ మేర భూసేకరణ పూర్తయిందని తెలిపారు. మిగిలిన భూసేకరణ కూడా త్వరితగతిన పూర్తి చేసి రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. అలాగే రైల్వే ప్రాజె క్టులు పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికార యంత్రాంగం సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మా ణంలో ఉన్న ఆవోబీ, ఆర్‌యూబీలను వేగవంతం చేయాలని ఆదేశించారు. కోటిపల్లి - నర్సాపురం, నడికుడి - శ్రీ కాళహస్తి, భద్రాచలం - కొవ్వూరు, కడప - బెంగళూరు రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కాస్ట్ షేరింగ్ విధానంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చించి నిర్ణయిస్తామని మంత్రి తెలిపారు. అదే సమయంలో రాజధాని అమరావతి పరిధిలోని నంబూరు- అమరావతి రైల్వే లైన్‌కు సంబంధించి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసేందుకు సీఆర్‌డీఏ అధికారులతో మాట్లాడాలని సూచించారు. విశాఖ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులు వేగవంతం చేయాలని రైల్వే అధికారులకు సూచించారు. బేతంచర్ల, నంద్యాలలో రైల్వే సబ్‌వేల నిర్మాణానికి చర్యలు తీసు కోవాల్సిందిగా ఆదేశించారు.

# డిసెంబరులోగా గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు పూర్తికావాలి

- డ్రెడ్జింగ్,పునరావాస పనులు వేగవంతం
- సకాలంలో ఫిషింగ్ హార్బర్లు పూర్తిచేయాలి
- ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని మూడు గ్రీన్ ఫీల్డ్ పోర్టు లు, పిషింగ్ హార్బర్ల పురోగతిపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధ్యక్ష తన సోమవారం సచివాలయం ఆర్‌అండ్‌బీ, ఐ అండ్‌ఐ శాఖ కార్యాలయంలో సమావేశం జరిగింది. రాష్ట్రంలోని మూడు గ్రీన్ ఫీల్డ్ పోర్టులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రీన్ ఫీల్డ్ పోర్టు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంలో ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ క్రమంలో పోర్టు లు, ఫిషింగ్ హార్బర్ల పనులు మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మూలపేట పోర్టుకు సంబంధించి ప్రధానంగా ఉప్పు భూముల సమస్య, రోడ్డు, రైల్వే, ఆర్ అండ్ ఆర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సమస్యలు పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. మూలపేట గ్రామాని కి పునరావాస కల్పనను వేగవంతం చేయడం ద్వారా డ్రెడ్జింగ్‌ను సకాలంలో పూర్తి చేస్తే ఈ ఏడాది ఆఖరు నాటికి పోర్టు నిర్మాణం పూర్తి చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు సంబంధించి బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్ పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. మచిలీపట్నం పోర్టుకు రైల్వే అనుసంధానం, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదు పాయాల కల్పనను వేగవంతం చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రీన్ ఫీల్డ్ పోర్టులను చేపట్టిన క్రమంలో వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు అధికారు లు సహకరించాలని కోరారు. రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టులో డ్రెడ్జింగ్, పునరావాసం వంటి సమస్యలను వేగవంతంగా పరిష్క రించాలని తెలిపారు. మూడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులతో పాటు, ఫేజ్ 1 ఫిషింగ్ హార్బర్ల పనులు కూడా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో పెట్టుబడ్డులు, మౌలిక సదుపాయాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, మారిటైమ్ బోర్డు సీఈవో అభిషేక్‌కుమార్, ఏపీ మారిటైమ్ బోర్డు చీఫ్ ఇంజనీ ర్ రాఘవరావు, పోర్టు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 4వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన 4వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రంలో చీనాూ×, వీశీ=ుఎ ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పనులు వేగవంతం చేయడం, శాఖల మధ్య సమన్వయంపై టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించింది. నేషనల్ హైవేలు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి క్లిష్టతరమైన భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి పెండింగ్ సమస్యల పరిష్కా రంపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ఎన్‌హెచ్‌ఏఐ, ఎంవోఆర్‌టీహెచ్, రైల్వే, అటవీ, మైనింగ్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# “బాదుడే బాదుడు”కు బ్రాండ్ అంబాసిడర్ గొడ్డలి పార్టీ

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కూన రవికుమార్**




మంగళగిరి (చైతన్యరథం): ‘బాదుడే బాదుడు”కు అసలైన బ్రాండ్ అంబాసిడర్ వైసీపీయేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై వైసీపీ చేస్తున్న ఆందోళనలు పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకమని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ మారకం విలువ ప్రభావం, ఇరాన్-ఇజ్రాయిల్-అమెరికా యుద్ధ పరిస్థితుల కారణంగానే ఇంధన ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. అయితే ఈ వాస్తవాలను దాచిపెట్టి కూటమి ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజలపై పన్నుల భారం మోపిన వైసీపీ ఇప్పుడు ప్రజలపక్షాన మాట్లాడటం రాజకీయ కపటత్వానికి నిదర్శనమని విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు కేవలం రూ.13 మాత్రమే పెరిగాయని, కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచిన సమయంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ఆదాయాన్ని తగ్గించుకుని రూ.2 వరకు ఉపశమనం కల్పించిందన్నారు. కానీ 2019-2024 మధ్య వైసీపీ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.41 వరకు పెరిగాయని ఆరోపించారు. ఆ కాలంలో వ్యాట్ పన్నులు, రోడ్ సెస్ పేరుతో ప్రజలపై తీవ్ర భారం మోపారని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్‌పై వ్యాట్‌ను 31 శాతం నుంచి 35 శాతానికి, డీజిల్‌పై 22.25 శాతం నుంచి 27 శాతానికి పెంచారని ఆరోపించారు. అదనంగా లీటర్‌కు ఫిక్స్‌డ్ వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్ పేరుతో మరిన్ని భారాలు మోపార న్నారు. రోడ్ల అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేసినప్పటికీ రాష్ట్రంలో కనీసం గుంతలు కూడా పూడ్చలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా వ్యాట్ లేదా రోడ్ సెస్ రూపంలో పెంచలేదని స్పష్టం చేశారు. ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరల్లో వచ్చిన పెరుగుదల కేంద్ర స్థాయి అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావమే తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదన్నారు. 2024 జూన్ నాటికి పెట్రోల్ ధర రూ.110, డీజిల్ ధర రూ.98 ఉండగా, ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా స్వల్ప పెరుగుదల చోటుచేసుకుందని చెప్పారు. వైసీపీ పాలనలో ఏపీ దేశంలోనే అత్యధిక ఇంధన ధరల రాష్ట్రంగా మారిందని రవికుమార్ ఆరోపించారు. యానాం, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలతో పోలిస్తే లీటరుకు రూ.5 నుంచి రూ.10 వరకు అధిక ధరలు వసూలు చేశారన్నారు. సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఇంధనం నింపుకునే పరిస్థితి వచ్చిందని, ఫలితంగా రాష్ట్రంలోని అనేక పెట్రోల్ బంకులు నష్టపోయాయని తెలిపారు. వైసీపీ కార్యకర్తలకు తాను ఒక సూచన చేస్తున్నానని... నిజంగా ప్రజల కోసం పోరాడాలనుకుంటే తాడేపల్లిలోని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నివాసం ఎదుట ధర్నా చేయాలని రవికుమార్ వ్యాఖ్యానించారు. ఐదేళ్లలో ప్రజలపై భారీ భారం మోపిన వ్యక్తి జగన్ అని, ఇప్పుడు అదే అంశంపై ఆందోళనలు చేయడం ఫేక్ రాజకీయాలేనన్నారు. ప్రజలు చాలా చైతన్యవంతులని, వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పాలన కొనసాగుతోందని చెప్పారు.

# రుషికొండ సమీపంలో వాటర్ స్పోర్ట్స్ సెంటర్


**ఆధునిక హంగులతో నిర్మాణానికి భూమిపూజ - పాల్గొన్న శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు**



విశాఖపట్నం(చైతన్యరథం): నగరంలోని రుషికొండ వద్ద శాప్, వీఎంఆర్డీఏ నిధులతో రూ.3.35 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వాటర్ స్పోర్ట్స్ సెంటర్ పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్‌తో కలిసి శాప్‌చైర్మన్ రవినాయుడు భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ 2002 జాతీయ క్రీడల సందర్భంగా చంద్రబాబు ఆదేశాల మేరకు రుషి కొండ వద్ద నిర్మించిన వాటర్ స్పోర్ట్స్ సెంటర్‌ను గత ప్రభుత్వం నిర్వర్యం చేసిందన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసు కెళ్లగా వెంటనే స్పందించిన ఆయన కొత్త వాటర్ స్పోర్ట్స్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారని చెప్పారు. శాప్, వీఎంఆర్డీఏ సంయుక్తంగా ఈ ఆధునిక వాటర్ స్పోర్ట్స్ సెంటర్‌ను నిర్మిస్తున్నా మని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా పేద క్రీడాకారులు కనోయింగ్, కయాకింగ్, పెడల్ బోటింగ్, డ్రాగన్ బోటింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వాటర్ స్పోర్ట్స్ సెంటర్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపా దనలు పంపినట్లు తెలిపారు. వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్ద డమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఉత్తరాంధ్రకు ముఖ ద్వారమైన విశాఖపట్నంలో క్రీడలకు మరింత ప్రోత్సాహం అందిం చేందుకు వీఎంఆర్డీఏ, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు బుచ్చిరాజు, రమేష్, డీఎస్‌డీఓ జూన్ గ్యాలియట్, ఈఈ మునిశేఖర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీ-ఎప్‌సెట్‌లో ఏపీ విద్యార్థుల సత్తా

**- ఇంజనీరింగ్‌లో 3, 4, 6, 7, 9 ర్యాంకులు**



హైదరాబాద్(చైతన్యరథం): తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చ ర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్-2026 ఫలితాల్లో ఏపీ విద్యార్థులు సత్తా చాటారు. ఇంజనీరింగ్ విభాగంలో 3, 4.. అగ్రికల్చర్‌లో 6, 7, 9 ర్యాంకులను ఏపీ అభ్యర్థులు సాధించారు. కాగా టాపర్లలో ఎక్కువ మంది అబ్బాయిలు ఉండగా, మొత్తం ఫలితాల్లో అమ్మాయిలు పైచేయి సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకుల్లో 8.. అగ్రికల్చర్, ఫార్మసీలో మొదటి 10 ర్యాంకుల్లో 7 అబ్బాయిలకే దక్కాయి. మొత్తంగా చూస్తే ఇంజనీరింగ్ విభాగంలో అమ్మాయిలు 73.72 శాతం అర్హత సాధించగా, అబ్బాయిలు 73.10 శాతం అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో అమ్మాయిలు 86.76 శాతం, అబ్బాయిలు 84.70 శాతం అర్హత సాధించారు. మొత్తంగా ఇంజనీరింగ్ విభాగంలో 73.36 శాతం, అగ్రికల్చర్‌లో 86.27 శాతం అర్హత సాధించారు. ఎప్‌సెట్ ఫలితాలను ఆదివా రం ఉదయం విడుదల చేశారు. ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహిం చిన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 84,954 మంది హాజరయ్యారు.

# పంచాయతీరాజ్‌ను పారదర్శకంగా తీర్చిదిద్దుదాం

- స్వచ్ఛ రథం తరహాలోనే గ్రీన్ షాప్ విధానం
- రోడ్ల పురోగతి తెలిసేలా ప్రత్యేక డ్యాష్ బోర్డు
- స్వమిత్వలో శాఖల సమన్వయం అవసరం
- ప్రత్యేక సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



అమరావతి(చైతన్యరథం): స్థానిక సంస్థలు చేసే అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ప్రజలకు తెలియాలి..ఇందుకోసం ప్రత్యేకంగా ఒక పబ్లిక్ డ్యాష్ బోర్డును తయారు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. ఇందులో రాష్ట్రంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, సంబంధిత అభివృద్ధి పనులు, అలాగే రోడ్ల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు ప్రతి ఒక్కరికి కల్పించాలని అధికారులకు ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానంతో పారదర్శకంగా పన్నులు వసూళ్లు చేసిందని చెప్పారు. పంచాయతీలు ఆదాయ వనరులు మరింత పెంచుకొని ముందుకు సాగాలని, ఇదే రీతిలో సమష్టి కృషిని కొనసాగించి వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఆ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, పంచాయ తీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఇటీవల పంచాయతీరాజ్ శాఖ ప్రగతిపై చర్చించారు. "సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా తీసుకొచ్చిన స్వచ్ఛరథాల విధానం మంచి ఫలితాలను ఇస్తోంది. స్వచ్ఛందంగా ప్రజలు రథాల వద్దకు వచ్చి పొడి వ్యర్థాలను ఇచ్చి, నిత్యావసరాలను తీసుకెళ్లడం బాగుంది. దీన్ని ప్రతి నియోజకవర్గంలోనూ అమలు చేస్తున్నాం. ఈ విధానాన్ని మరింత విస్తరించేలా ఆలోచన చేయండి. దీంతోపాటు గ్రీన్ షాప్ పేరుతో తిరుపతి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొ చ్చిన విధానాన్ని మరింత విస్తరించి రాష్ట్రమంతటా అమలు చేయా లి. స్వచ్ఛరథాల ద్వారా ఏప్రిల్ నెలలో 18.86 లక్షల కిలోల చెత్తను సేకరించాం. ఆ వ్యర్థాల విలువ రూ.3 కోట్ల వరకు ఉంటుంది. గ్రీన్ షాపులను ఇదే స్ఫూర్తితో ప్రజలకు దగ్గర చేయా లని సూచించారు.

**రోడ్లు పూర్తి చేయడానికి నిర్దిష్ట సమయం**

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడు తున్న రోడ్ల నిర్మాణ పనులు నిర్దిష్ట సమయంలో నాణ్యతతో పూర్తయ్యేలా చూడాలి. రోడ్ల నిర్మాణం, పనుల పురోగతి ఎప్పటి కప్పుడు తెలుసుకునేలా ప్రత్యేకమైన డ్యాష్ బోర్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ప్రతి పని మొదలుపెట్టే ముందు కచ్చితంగా ఎప్పటిలోగా పూర్తి చేస్తామనేది గడువు పెట్టుకోవాలి. రోడ్ల విషయంలో నాణ్యతకు పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్‌దండే, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, పంచాయ తీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్‌సీ బాలునాయక్ పాల్గొన్నారు.

# జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపడతాం



- ఖైదీల్లో సత్ప్రవర్తన కోసమే కారాగారాలు
- కేసుల సత్వర విచారణకు చర్యలు
- అవసరమైతే మరిన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు
- హోంమంత్రి వంగలపూడి అనిత

తిరుపతి(చైతన్యరథం): నగరంలోని స్పెషల్ సబ్‌జైలులో హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉదయం సబ్ జైల్‌కు వెళ్లిన ఆమె జైలులో ఖైదీల కు కల్పిస్తున్న వసతులను గురించి జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకురావడం కోసమే కారాగారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. తిరుపతిలోని స్పెషల్ సబ్‌జైల్ విస్తీర్ణం తక్కువగా ఉందని.. ఖైదీలు 120 మంది ఉండాల్సి ఉండగా 140 మంది ఉన్నట్లు తెలిసింద న్నారు. సబ్‌జైల్ ప్రస్తుత విస్తీర్ణం 70 సెంట్లు ఉందని జైలు అధి కారులు చెప్పగా పెంచాలా లేక మరోచోట నిర్మాణం చేయాలా అనేది పరిశీలిస్తామని తెలిపారు. ఖైదీల భద్రత తమ బాధ్యత.. వారిలో పరివర్తన రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సంచలన మైన కేసులను త్వరితగతిన విచారించడానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పనిచేస్తున్నాయన్నారు. అవసరమైతే మరిన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్ల డించారు. ఖైదీల్లో పరివర్తన కోసం జైల్ సిబ్బంది వారికి దగ్గరగా ఉంటూ మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. జైల్ నుంచి పెరోల్‌పై వచ్చే వారిపై కూడా నిఘా ఉంచుతున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపడతామని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ద్వారా పోలీసు, ఫైర్, జైల్ శాఖల్లో ఖాళీలు భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు.

# ఆరు నెలల్లో మూడు రెట్లు



- 'ఎ' శ్రేణి పీహెచ్సీలు 107నుంచి 312కు దూసుకెళ్లాయి
- మెరుగుపడుతున్న పీహెచ్సీల పనితీరు
- 'బి' శ్రేణిలో 354నుంచి 455కు చేరిన పీహెచ్సీలు
- సి, డి, ఇ కేటగిరి కేంద్రాల తగ్గుదల
- వైద్య ఆరోగ్య శాఖ స్వీయ సమీక్షతో సత్ఫలితాలు
- మంత్రి సత్యకుమార్‌కు నివేదించిన డీహెచ్ పద్మావతి

అమరావతి (చైతన్య రథం): గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీలు) పనితీరులో గుణాత్మక మార్పు సాధించాయి. ఓపీ, ఐపీ, ల్యాబ్ టెస్టులు, ప్రసవాలు, ఇతర విధానాల అమల్లో పీహెచ్సీలు ముందంజలో నిలుస్తున్నాయి. కేవలం ఆరు నెలల వ్యవధిలో 'ఎ' శ్రేణి పీహెచ్సీల సంఖ్య మూడు రెట్లు పెరగడం విశేషం.

గత ఏడాది అక్టోబరు (2025)లో 1,144 పీహెచ్సీల్లో కేవలం 107 మాత్రమే 'ఎ' శ్రేణిలో ఉన్నాయి. అదే ఈ ఏడాది మార్చి (2026) నాటికి ఆ సంఖ్య 312కు చేరింది. అదే కాలవ్యవధిలో 'బి' శ్రేణి ఆసుపత్రులు 354 నుంచి 455కు పెరిగాయి. 'సి', 'డి', 'ఇ' గ్రేడుల ఆసుపత్రులు క్రమంగా తగ్గుతున్నాయి.

**పనితీరు ప్రాతిపదికన మార్కుల కేటాయింపు**

రాష్ట్రవ్యాప్తంగా 1,144 పీహెచ్సీలకు ఓపీ-1, ఐపీ-1, ల్యాబ్ టెస్టు-1, ప్రసవాలు-1, ఇతర-1 చొప్పున మొత్తం ఐదు మార్కులు కేటాయిస్తున్నారు. నెలకు కనీసం 1,500 ఓపీ, 100 ఐపీ (డే-కేర్), 3,000 ల్యాబ్ టెస్టులు, 10 ప్రసవాలు జరగాలన్నది ప్రమాణం. పీహెచ్సీల సేవల వివరాలు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్)లో నమోదవుతున్నాయి. ఈ వివరాల ఆధారంగా శాస్త్రీయ కోణంలో పనితీరు మదించి వైద్య ఆరోగ్య శాఖ శ్రేణులు నిర్ణయిస్తోంది.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి నెలల వారీగా మదింపు వివరాలతో కూడిన నివేదికను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అందచేశారు. తక్కువ పనితీరు కనబరిచే ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సమీక్ష సమావేశాల్లో ఉన్నతాధికారులను ఆదేశిస్తున్నారు. జిల్లా స్థాయిలో అధికారులు పీహెచ్సీ వైద్యులతో సమీక్షలు నిర్వహిస్తూ వైద్య సేవలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీని ఫలితంగానే 'సి', 'డి', 'ఇ' గ్రేడ్ పీహెచ్సీలు క్రమంగా తగ్గుతున్నాయి.

**ఆరుసార్లు 'ఎ' శ్రేణి సాధించిన పీహెచ్సీలు**

అక్టోబరు నుంచి మార్చి వరకు ప్రతి నెలా 'ఎ' శ్రేణి సాధించిన పీహెచ్సీలు అనేక జిల్లాల్లో ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో కురబలకోట పీహెచ్సీ ఆరు నెలలూ నిరంతరంగా ప్రథమ శ్రేణిలో నిలిచింది. ఈస్టు గోదావరి జిల్లాలో బ్రహ్మణగూడెం, చాగల్లు, నల్లజర్ల పీహెచ్సీలు వరుసగా ఆరుసార్లు ప్రథమ శ్రేణిలో వచ్చాయి. కాకినాడ జిల్లాలో తేటగుంట పీహెచ్సీ కూడా ఆరుసార్లు 'ఎ' శ్రేణి సాధించింది. ప్రతి జిల్లాలో కొన్ని పీహెచ్సీలు మూడు నుంచి ఐదుసార్లు చొప్పున ప్రథమ శ్రేణిలో వచ్చాయి.

**జిల్లాల వారీగా మార్చి నెల పనితీరు**

మార్చి నెల శ్రేణులు పరిశీలిస్తే -వెస్టు గోదావరిలో 34కు 33, కృష్ణా జిల్లాలో 49కు 42, వైఎస్సార్ కడపలో 57కు 42, విజయనగరం జిల్లాలో 48కు 32 పీహెచ్సీలు ప్రథమ శ్రేణిలో నిలిచాయి. మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా 'సి' గ్రేడులో 298, 'డి' గ్రేడులో 72, 'ఇ' గ్రేడులో 7 పీహెచ్సీలు ఉన్నాయి.

**చిత్తూరులో అత్యధికంగా 'డి' శ్రేణి ఆసుపత్రులు**

మార్చి నెలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 72 'డి' గ్రేడ్ పీహెచ్సీలు ఉంటే అందులో అత్యధికంగా 10 చిత్తూరు జిల్లాలో ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో తొమ్మిది, పోలవరం జిల్లాలో ఎనిమిది, మన్యం జిల్లా-శ్రీకాకుళం జిల్లాల్లో ఏడేసి, ఏలూరు జిల్లాలో ఆరు 'డి' గ్రేడ్ పీహెచ్సీలు ఉన్నాయి. 'ఇ' గ్రేడ్ ఆసుపత్రులు ఏడు ఉండగా అందులో రెండు పోలవరం జిల్లాలో ఉన్నాయి. నెల్లూరు, చిత్తూరు, మార్కాపురం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక్కొక్క పీహెచ్సీ 'ఇ' గ్రేడులో ఉంది.





# ఖరీఫ్ సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధత

- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా సమగ్ర కార్యాచరణ
- యూరియా సరఫరా, నిల్వలపై కఠిన పర్యవేక్షణ
- సరఫరా కోసం రైతులకు ప్రత్యేక కార్డుల విధానం
- సుస్థిర వ్యవసాయం వైపు ప్రభుత్వం దృష్టి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): ఖరీఫ్-2026 సీజన్‌ను సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం అమరావతి సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారు లు, జేడీలు, జిల్లా వ్యవసాయ అధికారులతో నిర్వహించిన వర్చు వల్ సమీక్షలో మంత్రి ఖరీఫ్ సన్నద్ధతపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పంటల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. యూరి యా సరఫరా విషయంలో ఎలాంటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాల వారీగా నిల్వలపై పకడ్బందీగా పర్యవేక్షణ ఉండాలని, అధికారుల వద్ద ఉన్న లెక్కలకు వాస్తవ నిల్వలకు పొంతన ఉండేలా చూడాలని హెచ్చరించారు. ఎరువుల దుర్వినియోగం, అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. నిబం ధనలు ఉల్లంఘిస్తే సంబంధిత డీలర్లపై తక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

**పారదర్శకంగా యూరియా సరఫరాకు చర్యలు**

రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేక కార్డుల విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్డు ద్వారా అవసరానికి అనుగుణంగా యూరియా పొందే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. అదే విధంగా ముందస్తుగా యూరియా నిల్వలు చేయరా దని రైతులకు విజ్ఞప్తి చేశారు. యూరియా వినియోగంలో సమతుల్యత అవసర మని పేర్కొన్నారు. మొదటి దశలో యూరియా వినియోగించి, తరువాతి దశల్లో నానో యూరియా ఉపయోగించాలని రైతులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. నానో యూరియా వినియోగం ద్వారా అనేకమంది రైతులు మెరుగైన ఫలితాలు సాధించారని గుర్తుచేశారు.

**ఎల్‌నినోపై అవగాహన కల్పించాలి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. సచివాలయ సిబ్బంది ద్వారా ప్రచారం చేయాలని, గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అవకాశం ఉన్న మేరకు ప్రత్యక్ష విత్తన సాగును ప్రోత్సహించే దుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ షాపుల వద్ద యూరియా కోసం గందరగోళ పరిస్థితులు ఏర్పడ కూడదని, రైతులకు అవసరమైన మేరకు సరఫరా సక్రమంగా జరగాలని స్పష్టం చేశారు. రైతులను సంప్రదాయ వ్యవసాయం నుంచి సుస్థిర, సహజ వ్యవసాయం వైపు మళ్లించేందుకు ప్రభు త్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తుందని పేర్కొన్నారు. నానో యూరియా, మిశ్రమ పంటలు, అంతర పంటల సాగును విస్తృ తంగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువు లు, విత్తనాల సరఫరా, నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఖరీఫ్-2026ను విజయ వంతంగా పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల చెల్లింపునకు ప్రీపెయిడ్ విధానం

- ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రయోగం
- జూన్ 1 నుంచి మునిసిపాలిటీల్లో అమలు



అమరావతి(చైతన్యరథం): సెల్‌ఫోన్‌కు ఏ విధంగా ముందు గానే సొమ్ము చెల్లించి సర్వీసులను వినియోగించుకుంటున్నామో అదేవిధంగా ముందుగా విద్యుత్ బిల్లు చెల్లించి విద్యుత్ వాడుకునే ప్రీపెయిడ్ విధానం అమలులోకి రానుంది. రాష్ట్రస్థాయిలో అమలు చేసేందుకు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు విద్యుత్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ కార్యాలయంలో అమర్చిన స్మార్ట్ మీటర్ల ఆధారంగా ఈ ప్రీపెయిడ్ విధానం అమల్లోకి రానుందని అధికారులు చెబుతున్నారు. విద్యుత్ బిల్లింగ్‌లో పారదర్శకత, వినియో గదారుల్లో జవాబుదారీతనం తీసుకొచ్చేందుకు ఈ విధానం అమలు చేయనున్నట్లు చెబుతున్నారు. ప్రీ పెయిడ్ విధానం కోసం ప్రత్యేక సిమ్‌ను ఏర్పాటు చేసి అమలు చేస్తారు. ప్రస్తుతం వస్తున్న కరెంట్ బిల్లులోని ఒక నెల బిల్లుకు సంబంధించిన సొమ్మును ప్రాతిపదికగా తీసుకుంటారు. ప్రభుత్వ అనుమతి తీసుకుని విద్యుత్ శాఖకు చెల్లించిన తరువాత ప్రీపెయిడ్ విధానంలో విద్యుత్ సరఫరా అవుతుంది. ఉన్న సొమ్ముకు సంబంధించి విద్యుత్ వినియోగం అయిన తరువాత ఇకనుంచి ప్రతినెలా బిల్లు సొమ్ము ను చెల్లిస్తే సరిపోతుంది. జిల్లాలో మునిసిపాలిటీలు పూర్తయిన తర్వాత పంచాయతీరాజ్ విభాగాలకు ఈ విధానాన్ని అమలు చేస్తారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో విజయ వంతం అయితే తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈ ప్రీపెయిడ్ విధానంపై విద్యుత్ శాఖకు పూర్తిస్థాయి సమాచారం రావలసి ఉంది. ఇందుకోసం ప్రత్యేక విభాగం ఏర్పా టు చేయనున్నారు. విద్యుత్ కోసం ముందుగా బిల్లు చెల్లింపుకు కౌంటర్‌ను ఏర్పాటు చేస్తారా లేక ఆన్‌లైన్ ద్వారా బిల్లును చెల్లించి సెల్‌ఫోన్‌కు రీఛార్జి చేసుకునే విధంగా ఏదైనా సాఫ్ట్‌వేర్ వస్తుందా అనేది తేలాల్సి ఉంది. ఇటువంటి విధానం వల్ల విద్యుత్ పొదుపు కూడా అవ్వడంతో పాటు వినియోగంలో జవాబుదారీ తనం పెరిగే అవకాశం ఉంది.

## భార్యను అడ్డుపెట్టుకుని పేర్ని అక్రమాలు

**ఆమె వల్లే నేడు బతికిపోయారు: మంత్రి కొలుసు పార్థసారథి**



ఏలూరు (చైతన్యరథం): భార్యను అడ్డుపెట్టుకుని పేర్ని నాని బతికిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. సోమవారం ఏలూరు జిల్లాలో మంత్రి పర్యటించి పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డారు. వైసీపీ నాయకులు పేర్ని నాని, జోగి రమేశ్ నూజివీడులో నిర్వహించిన మామిడి రైతుల సదస్సులో చేసిన విమర్శలకు ఘాటుగా బదులిచ్చారు. కాంగ్రెస్‌లో ఉంటూ జగన్ పాదయాత్ర రూట్ మ్యాప్ పర్యవేక్షించిన రాజకీయ వ్యభిచారి పేర్ని నాని అని మండిపడ్డారు. భార్యను అడ్డం పెట్టుకుని అవినీతి, బెదిరింపులు, అక్రమాలకు పాల్పడ్డారు. మహిళలను వేధించకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు.. అందుకే పేర్ని నాని బతికిపోయారని వ్యాఖ్యానించారు. నాని ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. అమ రావతిపై విషం చిమ్మితే 11 సీట్లు నుంచి సున్నాకు వైసీపీ పడిపో తుంది. ప్రజలతో దొంగ మందు తాగించి అనారోగ్యం పాల్జేసి జగన్ అండ్ కో వేలకోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు.

## మైనారిటీలకు కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్య

- తాలీమ్ ఏ హునర్ ప్రవేశ పరీక్ష సక్సెస్
- న్యాయశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి
- నిర్వహణ అధికారులకు అభినందన



అమరావతి(చైతన్యరథం): విద్యతోనే యువత తాము అనుకు న్న ఉన్నతస్థానాలకు ఎదగగలుగుతారు.. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు ద్వారా ఉచిత కార్పొరేట్ ఇంటర్ విద్య కోసం ప్రతిభా వంతులైన విద్యార్థులను గుర్తించేందుకు నిర్వహించిన తాలీమ్ ఏ హునర్" ప్రవేశ పరీక్ష విజయవంతమైనట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాలలో 27 కేంద్రాలలో ప్రవేశ పరీక్షను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించడ జరి గిందని వెల్లడించారు. కార్పొరేట్ కళాశాలలో ఉచిత ఇంటర్ రెసిడెన్షియల్ విద్య కోసం వక్ఫ్ బోర్డు ద్వారా అర్హులైన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు నిర్వహిం చిన ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 7392 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ప్రవేశ పరీక్షకు 6605 మంది హాజరయ్యారని,787 మంది హాజరు కాలేదని, 89.35% హాజరు నమోదైనట్లు మంత్రి తెలిపారు. పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇంటర్మీడియేట్ విద్య అందించేందు కు కూటమి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకానికి మైనారిటీ వర్గాలతో పాటు ప్రభుత్వానికి, వక్ఫ్ బోర్డుకు, ముఖ్యమంత్రికి ప్రశంసల వెల్లువలు వచ్చాయ న్నారు. పరీక్ష సజావుగా నిర్వహిం చినందుకు ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, మైనారిటీ శాఖ అధికారులు, సిబ్బందికి, ఇతర సంబంధిత శాఖల అధికారులు,సిబ్బందికి, విస్తృత ప్రచారం కల్పించిన పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఔషధ ఉల్లి సాగు... ఆదాయం బాగు

- నాయనప్పగారిపల్లెలో సాగుకు శ్రీకారం
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు
- తోటల వద్దనే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు



చిత్తూరు (చైతన్యరథం): తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ నాయనప్పగారిపల్లెకు చెందిన అమరనాథరెడ్డి గతం లో టమోటా పంట సాగు చేశాడు. తోటి రైతులు సలహా ఇవ్వడం తో తమిళనాడు నుంచి కిలో రూ.13 వేలు వెచ్చించి అవతార్ రకం ఔషధ చిన్న ఉల్లిగడ్డల విత్తనాలు తెచ్చి నారు పోశాడు. 40 రోజుల తర్వాత నారును ఒకటిన్నర ఎకరం పొలంలో నాటించగా 85 రోజుల తర్వాత పంట దిగుబడి ప్రారంభమైంది. అవతార్ రకం ఔషధ ఉల్లిగడ్డలు రెండు నుంచి నాలుగు పాయలుగా ఉండి లేత ఎరుపు రంగులో ఉంటాయి. కోసేటప్పుడు కొంచెం ఘాటు ఉంటుంది. ఔషధ గుణాలు కలిగి ఉండటంతో మందులతో పాటు వంటలకు కూడా వాడవచ్చని రైతు చెబుతున్నాడు. విత్తనాలు ఇచ్చిన వ్యాపా రులే తోట దగ్గరకు వచ్చి నాణ్యతను బట్టి కిలోకు రూ.30 నుంచి రూ.35తో పంటను కొనుగోలు చేస్తున్నారు. పంటను తమిళనా డుకు తరలించి అక్కడి నుంచి శ్రీలంక, మలేషియా, దుబాయ్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తామని వ్యాపారులు చెబుతున్నారు.

చైతన్యరథం

# తక్షణమే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు



- **ప్రాధాన్య పథకాల లక్ష్యాలను పూర్తిచేయాలి**
- **మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణం మంజూరు చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదే శించారు. మూడు విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు లోతేటి శివశంకర్, పృథ్వీ తేజ్ ఇమ్మడి, పి.పుల్లారెడ్డిలతో సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవిలో గృహ, వ్యాపార, పారి శ్రామిక వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యల కారణంగా ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడితే తక్షణం ప్రజలకు సమాచారం అందించడంతో పాటు సమస్యను యుద్ధ ప్రాతిపది కన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాతా వరణ పరిస్థితుల దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకా శాలు ఉన్నందున క్షేత్ర స్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని సూచించారు. అందుకు అవసరమైన సామగ్రి సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్య పథకాలైన సూర్యఘర్, పీఎం కుసుమ్, ఆర్డీఎస్ఎస్ కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ లబ్ధిదారుల లక్ష్యంగా పెట్టుకున్న 6లక్షల కనెక్షన్లను జూలై నాటికి పూర్తి చేయడంతో పాటు ఇతర వర్గాలకు కూడా సోలార్ కనెక్షన్లను అందించే కార్యక్రమాన్ని వేగవంతం చేయడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని త్వరగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# మాట మార్చి మడమ అష్టవంకర్లు తిప్పడమే వైసీపీ సిద్ధాంతం

- **11 సీట్లకే పరిమితమైనా వైసీపీ నాయకులకు కనువిప్పు కలగలేదు**
- **రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని డైల్యూట్ చేయడానికే అబద్ధపు నిరసనలు**
- **ప్రజల సమస్యలపై మాట్లాడటానికి ఏమీలేకే పెట్రోల్ ధరలపై దుష్ప్రచారం**
- **నాడు కరోనా కాలంలో కేంద్రం తగ్గించినా 31శాతం వ్యాట్ వేసి ప్రజలను దోచుకుంది జగన్ ప్రభుత్వం**
- **అబద్ధాలను ప్రచారం చేయడంలో, కుట్రలు పన్నడంలో వైసీపీకి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలి**
- **రాజధాని అమరావతి, వరద సహాయ నిధులు, స్త్రీ శక్తి పథకాలపై ఆ పార్టీవన్నీ దారుణమైన అబద్ధాలే**
- **టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కంభంపాటి రామ్మోహన్ రావు**



మంగళగిరి (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా, ఆ పార్టీ నాయకులకు ఏమాత్రం కనువిప్పు కలగకపోవడం విచారకరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు కంభంపాటి రామ్మోహన్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ ద్వంద్వ నీతిని, అబద్ధాల రాజకీయాన్ని ఎండగట్టారు. 'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దేశ, విదేశాల్లో పర్యటిస్తూ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొస్తున్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న ఈ అభివృద్ధిని చూసి దేశంలోని ఇతర రాష్ట్రాలే కాకుండా, విదేశాలు సైతం అభినందిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రజల సమస్యలపై మాట్లాడ్డానికి వైసీపీకి ఎలాంటి వంక దొరకట్లేదు. అందుకే పశ్చిమాసియాలో జరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరపై మూడు రూపాయలు పెంచితే, దాన్నే ఆసరాగా చేసుకుని ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుంది. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలపై వేసిన పెట్రో భారాలను వైసీపీ నేతలు అప్పుడే మర్చిపోయారా? నాడు కరోనా తర్వాత ప్రజలకు ఉపశమనం కలిగించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై 5 రూపాయలు, డీజిల్‌పై 10 రూపాయలు తగ్గించింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు ధరలు తగ్గిస్తే జగన్ ప్రభుత్వం మాత్రం 31 శాతం వ్యాట్ వేసి ప్రజలను దోచుకుంది. ఏపీలో ధరలు భరించలేక పక్క రాష్ట్రాలకు వెళ్లి డీజిల్ కొట్టించుకున్న పరిస్థితిని ప్రజలు ఇంకా మర్చిపోలేదని విమర్శించారు. నాడు పెట్రోల్ ధరను రూ. 115 నుండి రూ. 117 దాకా తీసుకెళ్లిన మహానుభావులు, ఇవాళ రోడ్ల మీదకు వచ్చి ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. 'గడిచిన రెండేళ్లలో వైసీపీ నాయకులు రోజుకో అబద్ధం చొప్పున దాదాపు 700 అబద్ధాలు చెప్పారు. రోజుకో అబద్ధం ఆడటం, వారానికో కుట్ర చేయడం ఆ పార్టీ సంస్కృతిగా మారిపోయింది. నీతివంతమైన రాజకీయాల గురించి మాట్లాడే అర్హత వారికి లేదు.'

### సిగ్గుమాలిన ప్రచారం... తప్పుడు ఆరోపణలు

రాజధాని అమరావతి నిర్మాణాన్ని అడ్డుకోవడానికి మొదటి నుంచీ కుట్రలు చేశారు. నాడు అమరావతిని 'భ్రమరావతి' అన్నారని, గ్రాఫిక్స్ అని ఎగతాళి చేశారు. అంతటితో ఆగకుండా ప్రపంచ బ్యాంకు మన రాష్ట్రానికి అప్పు ఇవ్వకుండా అడ్డుకుని అభివృద్ధిని దెబ్బతీసేలా తప్పుడు ప్రచారాలు చేశారు. విజయవాడ వరదల్లో చిక్కుకున్నప్పుడు ప్రభుత్వం ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను ఆదుకుంది. వరద సాయంలో భాగంగా కొవ్వొత్తుల కొనుగోలుకు రూ.23 లక్షలు ఖర్చయితే ఏకంగా రూ.23 కోట్లు ఖర్చు చేశారంటూ సిగ్గులేకుండా తప్పుడు ప్రచారం చేశారు. విశాఖపట్నంలో 'టీసీఎస్' లాంటి ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థకు భూములు కేటాయించి వేలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలనే మంచి సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంటే దానిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారు. కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని తీసుకొస్తే మహిళలు ఎంతో సంతోషంగా ప్రయాణిస్తున్నారు. కానీ వైసీపీ నేతలు తమ కార్యకర్తలతో దుష్ప్రచారం చేయిస్తూ, "చంద్రబాబు మిమ్మల్ని మోసం చేశాడు" అంటూ తప్పుడు మాటలతో మహిళలను అయోమయానికి గురిచేయాలని చూశారు. పవిత్రమైన దేవాలయాలను కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నారు. తిరుపతి గోశాలలో ఆవులు చనిపోయాయని, తిరుమల క్యూలైన్లలో భక్తులు ఆకలితో అల్లాడుతున్నారని, శ్రీశైలం లడ్డూ ప్రసాదంలో కీటకం వచ్చిందని లేనిపోని అబద్ధాలు ప్రచారం చేశారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే... దాన్ని 'హత్య'గా చిత్రీకరించి మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూశారు. అంతటితో ఆగకుండా టీడీడీ చైర్మన్ క్రిస్టియన్ అంటూ మరో దారుణమైన దుష్ప్రచారం చేశారు. భారీ వరదలు వచ్చినప్పుడు ప్రకాశం బ్యారేజ్ 70 గేట్లలో కేవలం ఒక్క గేట్ సాంకేతిక కారణాలతో మొరాయిస్తే.. మిగిలిన 69 గేట్ల ద్వారా వరద నీరు సురక్షితంగా కిందకు వెళ్తున్నా,అసలు గేట్లే పని చేయట్లేదని, విజయవాడ మొత్తం మునిగిపోతోందని ప్రజల్లో భయాందోళనలు సృష్టించారు. ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ బై-ఎలక్షన్స్ సమయంలో దేశంలో ఎక్కడో జరిగిన పాత వీడియోలను తెచ్చి.. అవి ఇక్కడే జరిగాయని, రిగ్గింగ్ అయిపోయిందని అడ్డంగా దొరికిపోయే అబద్ధాలాడారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతుల అకౌంట్లలో డబ్బులు పడుతున్నా.. పడట్లేదని ప్రచారం చేశారు. సొంత బాబాయినే గొడ్డలితో పాశవికంగా చంపేసి, ఆ తప్పును చంద్రబాబుపై నెడుతూ 'నారాసుర రక్త చరిత్ర' అని తప్పుడు ప్రచారాలు చేశారు. లేని 'పింక్ డైమండ్' చంద్రబాబు ఇంట్లోనే ఉందంటూ నాడు ఎంతటి దారుణమైన అబద్ధాలు ఆడారో ప్రజలంతా చూశారు. డీఎస్పీ పోస్టింగులలో 32 మంది ఒకే సామాజికవర్గానికి (కమ్మ సామాజికవర్గానికి) ఇచ్చారంటూ కులాల మధ్య ద్వేషం పెంచే ప్రయత్నం చేశారు. గతంలో ప్రజావేదిక నిర్మాణాన్ని కూల్చేసి, దానిపై రూ.9కోట్లు ఖర్చయితే.. ఏకంగా రూ. 900 కోట్లు ఖర్చు చేశారంటూ అంకెల గారడీతో ప్రజలను నమ్మించాలని చూశారు. వైసీపీ నాయకులకు చెప్తున్నాం.. మీ అబద్ధాల పునాదులు ఎంతో కాలం నిలవవు. ప్రజలను రోజుకో అబద్ధం, వారానికో కుట్రతో ఎల్లకాలం మోసం చేయలేరు. ఇప్పటికైనా మీ తప్పుడు సంస్కృతిని మార్చుకోకపోతే మిగిలిన ఆ 11 సీట్లు కూడా దక్కకుండా ప్రజలు మిమ్మల్ని రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తారు' అని ధ్వజమెత్తారు.

### నోటికొచ్చింది మాట్లాడతారా...

వైసీపీ నాయకులారా.. మీరు అధికారంలో ఉన్నప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచింది నిజం కాదా? నాడు కరోనా కష్టకాలంలో ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించాలని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ఐదు రూపాయలు, డీజిల్‌పై పది రూపాయలు తగ్గించింది. అప్పుడు దేశమంతా ధరలు తగ్గిస్తే, మీరు మాత్రం పైసా తగ్గించకుండా ప్రజలపై మోయలేని భారం మోపారు. నాడు ప్రజల పక్షాన మేము నిలబడి ప్రశ్నిస్తే, మీ నాయకులు ఎంత నీచమైన భాష వాడారో, మీ సంస్కృతి ఏంటో రాష్ట్ర ప్రజలంతా చూశారు. ఇవాళ పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరల హెచ్చుతగ్గులు, డాలర్‌తో రూపాయి మారకం విలువ.. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మేము ఎన్డీయే కూటమిలో భాగస్వాములుగా ఉన్నాం. మేము ఎక్కడా పక్కకు తప్పుకోవడం లేదు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తి బాధ్యతతో సమర్థిస్తున్నాం. అంతర్జాతీయ పరిస్థితుల వల్ల చమురు భారం పడిన నేపథ్యంలో.. దేశంలో ఖర్చులు తగ్గించుకోవాలని గౌరవ ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపునకు స్పందించి దేశంలో మరే రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు రాకపోయినా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంటనే స్పందించారు. ప్రభుత్వంలో ఖర్చులు తగ్గించుకుంటూ పొదుపు పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వంలో పొదుపును కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తున్నాం. ముఖ్యమంత్రి కాన్వాయ్ వాహనాల సంఖ్యను, జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతలో ఉన్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వాహనాలను, మంత్రులు, ఉన్నతాధికారుల వాహనాల సంఖ్యను తగ్గించుకుని పొదుపు పాటిస్తున్నాం. ఈ పొదుపు చర్యలన్నీ కేవలం ప్రజల కోసమే, రాష్ట్ర ప్రయోజనాల కోసమే చేస్తున్నాం. ఇలా ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వం దేశ ప్రయోజనాల కోసం, రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణ కోసం నిర్ణయాలు తీసుకుంటుంటే.. దాన్ని సమర్థించాల్సింది పోయి, నోటికి ఏది వస్తే అది మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది. తప్పుడు ప్రచారాలు చేయడంలో వీరు సిద్ధహస్తులు. పెట్రోల్, డీజిల్ ధరల అంశాన్ని వాడుకుని ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వైసీపీ నాయకులకు ఇప్పటికైనా బుద్ధి రావాలి. ఈ తప్పుడు ప్రచారాలు, కుట్ర రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. వైసీపీ నాయకులు పెట్రోల్ ధరల మీద నిరసనలు చేస్తూ అవి పెద్ద 'సక్సెస్' అయ్యాయని చెప్పుకోవడం చూస్తుంటే నవ్వొస్తోంది. నాడు మేము ప్రతిపక్షంలో ఉండి ప్రజల కోసం పోరాడుతుంటే.. కేంద్రం తగ్గించినా మీరు మాత్రం 31 శాతం వ్యాట్ వేసి ప్రజల రక్తాన్ని పిండారు. అప్పుడు మేము నిలదీస్తే.. "ఇక్కడ కాదు, దమ్ముంటే ఢిల్లీకి వెళ్లి ధర్నాలు చేసుకోండి, మీకు రాజకీయం తెలియదు" అని అహంకారంతో మాట్లాడిన మీ నాయకులు, ఇవాళ ఏ మొహం పెట్టుకుని రోడ్ల మీదకు వచ్చి మాట్లాడుతున్నారు? మీ బుద్ధి ఏంటో ఇందులో స్పష్టంగా కనపడటం లేదా? ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అంటే ప్రజల్లో ఉండి, ప్రజలతో మమేకమై వారికి ఏ విధంగా సహకారం అందించాలో ఆలోచించాలి.

### ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.

వైసీపీకి అసలు ప్రజా సమస్యలే లేవు. కూటమి ప్రభుత్వ పాలనలో, ముఖ్యమంత్రి పనితీరులో ఎక్కడా చిన్న లోటు కూడా వెతకడానికి వీలు లేకుండా పాలన సాగుతోంది. మాట్లాడటానికి ఎలాంటి ఇష్యూస్ లేకపోవడంతో కేవలం తప్పుడు ప్రచారాలు చేస్తూ కుట్రలు పన్నుతూ కాలయాపన చేస్తున్నారు. ఇవాళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా సమగ్రమైన అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 'రాయల్ ఎన్‌ఫీల్డ్' లాంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరుపుతున్నారు, 'ఓలా' లాంటి పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి. ఐటీ మంత్రి నారా లోకేష్ విదేశాలకు, ఢిల్లీకి వెళ్లి పెద్ద పెద్ద ఇన్వెస్టర్లతో మాట్లాడుతున్నారు. తద్వారా రాష్ట్రంలో యువతకు భారీగా ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. ఈ అద్భుతమైన అభివృద్ధిని డైల్యూట్ చేయడానికే, ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపడానికే ఇవాళ మీరు రోడ్ల మీదకు వచ్చి అబద్ధాలు చెప్తున్నారు. నిజంగా మీలో రాజకీయ నిబద్ధత ఉంటే, నిజంగా దేశభక్తి, రాష్ట్ర అభివృద్ధిపై కాంక్ష ఉంటే ఇలాంటి చిల్లర వేషాలు వేయరు. మీకు దేశభక్తి లేదు, రాష్ట్రభక్తి లేదు, అంతకన్నా ప్రజల ప్రయోజనాలపై అస్సలు పట్టింపు లేదు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయంగా బతకాలనేదే మీ ఆరాటం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న పొదుపు, ఆర్థిక నిర్ణయాలపై వైసీపీ చేసే ఏ ఒక్క తప్పుడు ప్రచారాన్ని కూడా ప్రజలు నమ్మరు. ప్రజలంతా ఎంతో అప్రమత్తంగా ఉన్నారు, అన్నీ గమనిస్తున్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తప్పుడు బుద్ధిని మార్చుకుని సక్రమంగా ప్రవర్తించాలని రామ్మోహన్‌రావు హితవు పలికారు.

# "మత్స్యకార సేవలో" కూటమి ప్రభుత్వం

- చేపల వేట నిషేధ కాలంలో వారికి భరోసా
- ప్రతీ కుటుంబానికి రూ.20 వేలు జమ
- నెల్లూరు జిల్లాలో 11,644 మందికి లబ్ధి
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- తుమ్మలపెంటలో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

కావలి (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా కల్పిస్తూ మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూ రు జిల్లా తుమ్మలపెంట నుంచి లాంఛనంగా ప్రారంభిస్తున్నారని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం తుమ్మలపెంటలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సీఎం ప్రోగ్రాం



కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడా సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారుల జీవనోపా ధికి భరోసా కల్పించేందుకు 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. గతంలో రూ.10 వేలు ఇస్తున్న ఈ ఆర్థికసాయాన్ని రెట్టింపు చేసి రూ.20 వేలు చొప్పున ఒక్కొక్క కుటుంబానికి సీఎం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,30, 796 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున మొత్తం రూ.261 కోట్ల నగదును సీఎం మత్స్యకారుల ఖాతాలకు జమచేయనున్నారని వివరించారు. జిల్లాలో 11,644 మంది లబ్ధి దారులకు రూ.28 కోట్ల మేర లబ్ధి చేకూరనుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు న్నప్పటికీ ప్రధాని మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యలు పాటిస్తూ బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# వైసీపీ నేతల అండతో డి-పట్టా భూమి కబ్జా

- గ్రీవెన్స్‌లో నంద్యాల వాసి ఫిర్యాదు
- వైసీపీ నాయకుడి ప్రలోభాలకు లొంగి భూ ఆక్రమణకు యత్నం... న్యాయం చేయాలని వినతి
- తప్పుడు పత్రాలతో తల్లి ఆస్తులు కొట్టేసిన కొడుకులు... చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ ఉద్యోగి 'భూ' దందా... రాత్రికి రాత్రే ఆన్‌లైన్‌లో తప్పుడు నమోదు
- అర్జీలు స్వీకరించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కంభంపాటి రామ్మోహన్‌రావు
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కంభంపాటి రామ్మోహన్‌రావు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

నంద్యాలకు చెందిన అబ్దుల్లా అర్జీ... కడప జిల్లా తొండూరు మండలం మల్లెల గ్రామంలో మా తాత దివంగత ఖాదర్ బాదర్ ఇమామ్ సాబ్‌కి సర్వే నెం.392-1(బి)లో ఐదెకరాల డి.పట్టా భూమి ఉంది. ఆయనకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య కుమార్తె షేక్ ఇమాంబీ నా తల్లి. అయితే తాత అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని, రెండో భార్య కుమార్తె పటాన్ ఫాతిమా ఎవరికీ తెలియకుండా ఆ భూమిని ఆమె పేరిట మార్పించుకుంది. దీనిపై నా తల్లి ఇమాంబీ గతంలో తొండూరు తహసీల్దారుకు ఫిర్యాదు చేసింది. "మీకు సగం వాటా రావాల్సి ఉన్నా, వైసీపీ నాయకులు వచ్చి మీరు నాన్-లోకల్ అని ఫాతిమా వాళ్లే లోకల్ అని ఒత్తిడి తెస్తున్నారు. అందుకే నేను సహాయం చేయలేను" అని తహసీల్దారు చేతులెత్తేశారు. భూమి దక్కలేదన్న దిగులుతో నా తల్లి మరణించింది. ప్రస్తుతం ఆ భూమిని పటాన్ ఫాతిమా వేరొకరికి అమ్మకానికి పెట్టి అడ్వాన్స్ కూడా తీసుకుంది. తల్లి మరణానంతరం నేను కడప కలెక్టరేట్, పులివెందుల ఆర్డీవో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా అధికారులు కనీసం నోటీసులు కూడా ఇవ్వట్లేదు. కావున వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విన్నవించింది.

అనంతపురం జిల్లా యాడికి మండలం వేములపాడుకు చెందిన సుబ్బరాయుడు విన్నపం... మా గ్రామంలోని సర్వే నెం.1301Aలో గల 7.63 ఎకరాల భూమిని ప్రభుత్వం చాలా ఏళ్ల క్రితమే మా తండ్రికి డి-పట్టా రూపంలో ఇచ్చింది. నాటి నుంచి నేటి వరకు మేమే ఆ భూమిని సాగు చేసుకుంటున్నాం. మా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి. అయితే మొత్తం 7.63 ఎకరాలకు 3.83 ఎకరాలను మాత్రమే వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేశారు. మిగిలిన 3.80 ఎకరాలను ఉద్దేశపూర్వకంగా చట్టవ్యతిరేకంగా '22-A' (నిషేధిత భూముల జాబితా)లో పెట్టారు. ఈ సమస్యపై తహసీల్దారు కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేదు. స్థానిక తహశీల్దారు నన్ను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మా బంధువైన ఒక వైసీపీ నాయకుడి ప్రలోభాలకు లొంగిపోయిన తహసీల్దారు... ఈ భూమి ఎప్పుడో 'ల్యాండ్ సీలింగ్' లో పోయిందని అబద్ధాలు చెప్తున్నారని, దళిత రైతులమైన మా నోరు కొట్టి వేరే సామాజికవర్గానికి చెందిన వారికి ఆ భూమిని కట్టబెట్టాలని చూస్తున్నారు.

పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన సీతారావమ్మ వినతి... నా పూర్వీకుల నుంచి వచ్చిన 23.00 ఎకరాల వారసత్వ భూమిని నా ముగ్గురు కుమారులు తప్పుడు కాగితాలతో, కుమార్తెకు వాటా ఇవ్వకుండా తలా కొంత (శ్రీనివాసరావు-8 ఎకరాలు, నరసింహారావు-7 ఎకరాలు, వెంకటరమణ-8 ఎకరాలు) వారి పేర్లపై మార్పించుకున్నారు. మా తల్లిదండ్రులు పసుపు-కుంకుమ కింద ఇచ్చిన 20 సవర్ల బంగారాన్ని పెద్ద కుమారుడు (శ్రీనివాసరావు) తీసుకున్నాడు. నేను కొనుగోలు చేసిన రెండెకరాల స్వార్జిత భూమిని కూడా రెండో కుమారుడు నరసింహారావు అక్రమంగా అతడి పేరిట మార్పించుకున్నాడు.



ప్రస్తుతం నా ఆధీనంలో ఉన్న 1.50 ఎకరాల భూమిని ఆన్‌లైన్ (అడంగల్)లో నమోదు చేయమని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవట్లేదు.

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పులిపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అర్జీ... సర్వే నెం.59/2లో మేము 'హెరిటేజ్ ఫుడ్స్' సంస్థ నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసిన 2.48 ఎకరాల భూమిని పక్క భూమి యజమాని సిరిమల్ల కోటమ్మ, ప్రభుత్వ ఉద్యోగి అయిన ఆమె భర్త ఆక్రమించారు. స్థానిక సచివాలయ సర్వేయర్ రామకృష్ణతో కుమ్మక్కై మాకు చెందిన 18 సెంట్ల భూమిని రాత్రికి రాత్రే ఆన్‌లైన్‌లో తప్పుడు నమోదు చేయించుకుని, అందులో అక్రమంగా గోడ, బోరుబావి నిర్మించారు. మండల సర్వేయర్ కాలయాపన చేయడంతో మేము కేవలం 2.41 ఎకరాలకే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వచ్చింది. ఈ అన్యాయంపై ముండ్లమూరు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోగా, ఎదుటి పక్షం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో మా పైనే అక్రమ కేసులు పెట్టారు.

నంద్యాలకు చెందిన సుల్తానా అభ్యర్థన... నా భర్తకు విద్యానగర్ టీచర్స్ కాలనీకి చెందిన షేక్ జమాల్ బాష అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి పరిచయమయ్యాడు. వ్యాపారంలో లాభాలు చూపిస్తానని, అప్పులన్నీ తీరుస్తానని మాయమాటలు చెప్పాడు. నంద్యాల ఎస్‌బీఐ కాలనీలోని మా స్థలాన్ని (సర్వే నెం. 2326/1Aలోని 0.03 సెంట్లు), మా మావగారి పేరిట ఉన్న మరో స్థలాన్ని (సర్వే నెం.2295-2 లోని 0.19 సెంట్లు) రూ. 1.50 లక్షలకే కొంటానని నమ్మించి, ఎలాంటి డబ్బులు ఇవ్వకుండానే అగ్రిమెంట్లు రాయించుకుని, కోర్టు ద్వారా ఆ ఆస్తులను లాక్కున్నాడు. అత్యవసర అవసరాల నిమిత్తం నా వద్ద ఉన్న 30 తులాల బంగారు నగలను తాకట్టు పెట్టుకుని జమాల్ బాష రూ.2,50,000 ఇచ్చాడని, ఆ తర్వాత నేను ఆ డబ్బును తిరిగి చెల్లించినప్పటికీ... బంగారం ఇవ్వకుండా బెదిరిస్తూ మోసం చేశాడు. నా బిడ్డల పెళ్లిళ్ల కోసం దాచుకున్న బంగారం కూడా చేజారిపోయింది. నా ఆస్తి, బంగారం తిరిగి ఇవ్వాలని షేక్ జమాల్ బాషను అడిగితే ఆయన పోలీసులను పిలిపించి భయభ్రాంతులకు గురిచేస్తూ ఇల్లు ఖాళీ చేయించి రోడ్డున పడేశాడు.

మార్కాపురం జిల్లా హనుమంతునిపాడు మండలం వాలిచర్లకు చెందిన లక్ష్మమ్మ అర్జీ... మా తమ గ్రామంలో సర్వే నెం.1లో 0.42 సెంట్లు, సర్వే నెం.5లో 0.42, 0.19 /12 సెంట్ల భూమి ఉంది. 50 ఏళ్లుగా ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాను. కొంతమంది స్థానిక దురాశాపరులు, అక్రమార్కులు మోసం చేశారు. రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి నా రిజిస్టర్డ్ భూమిని అక్రమంగా వారి పేర్లతో వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయించుకున్నారు. ఈ అన్యాయంపై నా వద్ద ఉన్న అసలైన రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకుని తహసీల్దారు చుట్టూ తిరిగాను. రికార్డులు పరిశీలించి న్యాయం చేయమని కోరగా... ఆయన నన్ను "కోర్టుకు వెళ్ళి తేల్చుకోమంటూ" ఒక ఎండార్స్‌మెంట్ లెటర్ ఇచ్చి చేతులు దులుపుకున్నాడు.

పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం కనమర్లపూడికి చెందిన వీరయ్య విజ్ఞప్తి... సర్వే నెం.74/1-1లో 2.06 సెంట్ల భూమి ఉంది. గత ప్రభుత్వ హయాంలో నా తమ్ముడు యలవర్తి ఆంజనేయులు నా భూమిలో 53సెంట్ల మేర ఆక్రమించుకున్నాడు. దీనిపై స్థానిక పెద్దలతో మాట్లాడి పంచాయితీ పెట్టినా వాడు వినలేదు. నా భూమిని నాకు వదిలిపెట్టడం లేదు.

ప్రకాశం జిల్లా తాళ్ళూరు మండలం బొద్దికూరపాడుకు చెందిన కొప్పుల వరలక్ష్మి అర్జీ... నాకు మేనమామ వరుస అయిన గోగుల గురవయ్య అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి, ముక్తినూతలపాడు పంచాయతీ సర్వే నెం.237/1(బి)లోని 240 చ.గజాల ప్లాటును తక్కువ ధరకే ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఆయన మాటలు నమ్మి నేను బంగారు తాళిబొట్టు తాకట్టు పెట్టి భర్తతో మాట్లాడించి మొత్తం రూ.3,50,000కు గాను రూ.2,00,000 అడ్వాన్స్‌గా (తేదీ: 17-05-2023న) అగ్రిమెంట్ ఖర్చుల కోసం మరో రూ. 10,000 (మొత్తం రూ.2,10,000) గురవయ్యకు చెల్లించాను. డబ్బులు తీసుకున్నాక గురవయ్య ఫోన్ స్విచ్ఛాఫ్ చేయగా, అతని భార్య గోగుల ఇందిర తాను రిజిస్ట్రేషన్ చేయిస్తానని నమ్మించి ఆరు నెలలు తిప్పించుకుంది. ప్లాట్ ఇవ్వకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా గోగుల గురవయ్య, అతని భార్య ఇందిర, కుమారుడు విష్ణువర్ధన్ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు.

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలం కోట్ల అహరోన్ అర్జీ... ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో మా తాత సంద్రపాటి ఏసయ్య మిలటరీలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం 1955లో మిలటరీ కోటా కింద గోళ్లవిడిపి పరిధిలోని సర్వే నెం.231/1దీలో 48 సెంట్లు, సర్వే నెం.929, 930ల్లో 6.10 ఎకరాల భూములను పట్టాగా ఇచ్చారు. మా తాత, ఆయన తమ్ముడు (సంద్రపాటి సాల్మన్) ఇద్దరూ కలిసి ఆ ఎకరాల భూమిని చెరిసగం చేసుకుని మా తాత కింద 3.05 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ వచ్చారు. మా తాతకి ఉన్న ఒకే ఒక్క కుమారుడు చిన్నతనంలోనే చనిపోవడంతో, ఆయన తన యావత్తు ఆస్తిని కుమార్తె (నా తల్లి) అయిన కోట్ల పున్నమ్మ పేరిట మార్చారు. ప్రభుత్వం కూడా మా అమ్మ పేరిట పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసింది. కొంతకాలానికి మా అమ్మ పున్నమ్మ చనిపోవడంతో వారసత్వంగా ఆ భూమి నా తండ్రి అయిన కోట్ల ఏసుదాసు పేరు మీదికి మారింది. ప్రస్తుతం కూడా ఆన్‌లైన్ రికార్డుల్లో నా తండ్రి కోట్ల ఏసుదాసు పేరిటే పాసుపుస్తకం ఉంది. గత జగన్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అధికారులు మాకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం విచారణ కూడా చేయకుండా.. దశాబ్దాలుగా మా ఆధీనంలో ఉన్న ఈ పట్టా భూములను 'వాగు పోరంబోకు' భూములుగా మార్చేసి రాత్రికి రాత్రే ఆన్‌లైన్ రికార్డుల నుంచి తొలగించారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు.

గుంటూరుకు చెందిన తాతారావు అర్జీ... మేము గుంటూరు నగరంలోని వసంతరాయపురంలో నివాసం ఉంటున్నాము. బృందావన్ గార్డెన్స్‌లో ఉంటున్న మానుకొండ భానుచందర్, అతడి తల్లి మానుకొండ లోకేశ్వరి, అతడి బాబాయి గుండవరపు శరత్ బాబు, సత్తెనపల్లి మండలం అబ్బూరులో ఉంటున్న అతని బావ వై.కృపాకరరావులతో మా అబ్బాయి రోహిత్ ద్వారా పరిచయం ఏర్పడింది. 2021 డిసెంబరులో వారంతా మా ఇంటికి వచ్చి, లోకేశ్వరి కూతురు రాధికకు ఫిబ్రవరి 2022లో పెళ్లి ఉందని, డబ్బులు ఇబ్బందిగా ఉందని బతిమిలాడారు. మొదట ఒప్పుకోకపోయినా, వారు మా పిల్లల ద్వారా ఒత్తిడి తెచ్చి చివరకు రాధికను కూడా మా ఇంటికి తీసుకువచ్చి కాళ్లావేళ్లా పడ్డారు. ఐదు నెలల్లో తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలకడంతో, నేను నా అబ్బాయి పేరు మీద గోల్డ్ లోన్ పెట్టి, బయట అప్పులు చేసి రూ. 20లక్షలు భానుచందర్ కుటుంబానికి ఇచ్చాను. ఆ తర్వాత మార్టూరులో ఉంటున్న మా అమ్మాయి దగ్గరకు భానుచందర్, శరత్‌బాబు వెళ్లి మరో రూ.3లక్షలు తీసుకున్నారు. గడువు ముగిసాక మే 2022 నుంచి డబ్బులు అడుగుతుంటే కాలయాపన చేశారు. జూన్ 15 తర్వాత నేను, నా భర్త కలిసి వారి ఇంటికి వెళ్లగా.. భానుచందర్, అతని తల్లి, బాబాయి, బావ అందరూ కలిసి మమ్మల్ని బూతులు తిట్టి గెంటేశారు. కిందపడిపోయినా కరుణ లేకుండా, "డబ్బులు ఇవ్వం, ఏం పీక్కుంటావో పీక్కో" అని ఎగతాళి చేశారు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

# విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం

విశాఖపట్నం (చైతన్యరథం): గిరిజనుల సంరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తాందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి బాధితులకు అండగా.. విశాఖ కేజీహెచ్లో సెంటర్ ఆఫ్ కాంపిటెంట్ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ను కూటమి నేతలతో కలిసి ఆమె ప్రారంభించారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణ మిషన్ 2047లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.3.77 కోట్ల వ్యయంతో వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.



# వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌కు ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన

రుషికొండ (చైతన్యరథం): రుషికొండ బీచ్‌లో ఓషన్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. 1.5 ఎకరాల్లో రూ.3.35 కోట్లతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, వి.ఎం.ఆర్.డి.ఎ. సంయుక్తంగా ఈ సెంటర్‌ను నిర్మించనున్నాయి. సర్ఫింగ్, కయాకింగ్, కన్నోయింగ్, సెయిలింగ్, స్టాండ్ అప్ పాడింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌కు అవసరమైన సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తారు. ఆయా స్పోర్ట్స్‌కు సంబంధించి క్రీడాకారులకు అవసరమైన శిక్షణనిస్తారు. ప్రస్తుతం రుషికొండ బీచ్ లో స్పీడ్ బోటింగ్, స్కూబా డైవింగ్, జెట్ స్కీ, వించ్ పారా సెయిలింగ్, పారా మోటార్ తదితర స్పోర్ట్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ ఎ.రవి నాయుడు, వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జూన్ గాలియట్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, శాప్ డైరక్టర్లు మేడిది రాజా, బుచ్చిరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, లొడగల అప్పారావు, శాఖారి శ్రీనివాస్, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి సత్యనారాయణ, లొడగల రామ్మోహన్, సారిపల్లి శ్రీనివాస్, అక్కరబోయిన రాంబాబు, నాగరాజు, దొరబాబు, నాగలక్ష్మి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహానాడు ఏర్పాట్లపై క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లకు ఎమ్మెల్యే గణబాబు దిశానిర్దేశం

విశాఖపట్నం (చైతన్యరథం): పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ నెల 27, 28 తేదీలలో నియోజకవర్గంలో క్లస్టర్ల వారీగా నిర్వహించనున్న "మహానాడు" కార్యక్రమాలపై ఎమ్మెల్యే గణబాబు ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం ఆయన నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో వాట్సాప్ గ్రూప్ కాల్ ద్వారా మాట్లాడి, కార్యక్రమ విజయవంతానికి పలు కీలక సూచనలు చేశారు. ఎక్కడికక్కడ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, క్లస్టర్ల వారీగా తక్షణమే పూర్తి చేయాలని ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ప్రతి క్లస్టర్‌కు కో-ఆర్డినేషన్ మరియు టెక్నికల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ సభ్యులను మొబైల్ నెంబర్లతో సహా నియమించాలి. హాల్ సైజ్, సీటింగ్ సామర్థ్యం, ఏసీ, డైనింగ్ హాల్, వాష్ రూమ్స్ మరియు తగినంత పార్కింగ్ సదుపాయం ఉన్న కల్యాణ మండపాలు/వేదికలను ఎంపిక చేసుకోవాలి. వేదికల గూగుల్ లొకేషన్ లింక్‌లను సిద్ధం చేయాలి. అధిష్ఠానం కార్యక్రమాలను వీక్షించేందుకు వీలుగా ప్రతి వేదిక వద్ద 55 ఇంచుల కంటే పెద్ద ఎల్ఈడీ టీవీ లేదా ఎల్ఈడీ స్క్రీన్‌లు, నిరంతరాయ హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి, క్లస్టర్ల వారీ మహానాడును జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గణబాబు పిలుపునిచ్చారు.



# పాతపట్నంలో ప్లాస్టిక్ రహిత విప్లవం : ఎమ్మెల్యే ఎంజీఆర్

●ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే ఆధునిక మిషనరీని శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మిషనరీ పనితీరును స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... "మన పాతపట్నం నియోజకవర్గాన్ని పచ్చదనం-పరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చడమే మన ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. పర్యావరణానికి ఎంతో ముప్పుగా మారిన ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించేందుకు ఈ ఆధునిక మిషనరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యంత్రం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను సులభంగా వేరు చేసి, రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరడమే కాకుండా, గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడుతుంది. కేవలం ప్రభుత్వ సంకల్పం వల్లనే మార్పు రాదు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలోనే తడి, పొడి వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను విడివిడిగా పంచాయతీ సిబ్బందికి అందించాలి. ప్లాస్టిక్ రహిత పాతపట్నం నిర్మాణంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ఇటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని పంచాయతీల్లో విస్తరిస్తాం.

# అనకాపల్లి - సికింద్రాబాద్ రెగ్యులర్ రైలు సర్వీసు

అనకాపల్లి (చైతన్యరథం): సికింద్రాబాద్-అనకాపల్లి మధ్య నడుస్తున్న వీక్లీ ప్రత్యేక రైలును రెగ్యులర్ సర్వీసుగా మారుస్తూ రైల్వేబోర్డు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే అనకాపల్లి నుంచి సికింద్రాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలును అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సోమవారం సాయంత్రం రైల్వే స్టేషన్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. సికింద్రాబాద్-అనకాపల్లి వీక్లీ ఎక్స్‌ప్రెస్ మే 24 నుంచి అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయల్దేరి సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అనకాపల్లి చేరుకుంటుంది. అనకాపల్లి-సికింద్రాబాద్ రైలు మే 18 నుంచి ప్రయాణికులకు రెగ్యులర్ రైలుగా అందుబాటులో ఉంటుంది. ప్రతి సోమవారం సాయంత్రం 5.35 గంటలకు అనకాపల్లిలో బయల్దేరి మంగళవారం ఉదయం 8.40 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్కు చేరుకుంటుంది.



ఈ రైల్లో అన్ని ఏసీ బోగీలే ఉంటాయి. ప్రతి ఆదివారం, శుక్రవారం అనకాపల్లి-చర్లపల్లి రైలు సర్వీసులను ఇప్పటికే ప్రారంభించారు. దీంతో ఈ నెలలో మూడు రైళ్లను అనకాపల్లి నుంచి ఎంపీ సీఎం రమేష్ ప్రారంభించారు.

# ప్రజా సమస్యలపై "ప్రజా దర్బార్ "

## నిర్వహించిన ఎంపీ కలిశెట్టి

ఎచ్చెర్ల (చైతన్యరథం): విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, చిల్లపేట రాజాం గ్రామంలో ప్రజల సమస్యలపై"ప్రజా దర్బార్" నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి తక్షణ పరిష్కారం కొరకై సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఈరోజు వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాల గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.



# పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను

## సత్కరించిన ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతి

విజయనగరం (చైతన్యరథం): ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ 570 మార్కులకుపైగా సాధించిన 27 మంది విద్యార్థులను అభినందిస్తూ సోమవారం నియోజకవర్గ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు తన క్యాంపు కార్యాలయంలో దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బుక్స్, పెన్నులు, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన కురుపాం ఎమ్మెల్యే

కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, కురుపాం మండలం, జి. శివడ గ్రామానికి చెందిన ఆరిక సత్యవతి అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా, ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు... నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి. ఇటీవల సీఎంఆర్ఎఫ్‌కు బాధితురాలు దరఖాస్తు చేసుకోగా... సోమవారం మంజూరైన రూ. 43,734 విలువైన చెక్కును తోయక జగదీశ్వరి బాధితులకి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజలు అనారోగ్య సమస్యలకు గురైనప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో అండగా నిలుస్తుందన్నారు. అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే జగదీశ్వరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# సువర్ణముఖి నదిపై వంతెనకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన

పార్వతీపురం (చైతన్యరథం): నియోజవకర్గంలోని సీతానగరం మండలం బూర్జ గ్రామంలో సువర్ణముఖి నదిపై కొత్త వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వంతెన కోసం గతంలో చాలా మంది రాజకీయ నాయకులు హామీ ఇచ్చి మర్చిపోయారని, తాను చొరవ తీసుకుని వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. సకాలంలో వంతెన పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. బూర్జ గ్రామంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, తాను వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక అభివృద్ధి పనికి శ్రీకారం చుడతానని చెప్పారు. ఏడాదిలోగా వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్లు, పక్కా కాలువలు నిర్మిస్తామన్నారు. గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వారు అడిగిన వాటిని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. శకుంస్థాప నేపథ్యంలో బూర్జ గ్రామానికి చెందిన 100 వైసీపీ కుటుంబాలు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే జ్యోతుల

**●బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచన**



కిర్లంపూడి (చైతన్యరథం): సూర్యచంద్ర, ఆయన అనుచరులదాడిలో గాయపడ్డ దళిత నేత ముర సత్తిబాబు, టీడీపీ నాయకులను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సోమవారం పరామర్శించారు. పాఠంశెట్టి సూర్యచంద్ర ఆయన అనుచరులు బూరుగుపూడి గ్రామ టీడీపీ నేతలపై దాడి చేయడంతో ఫిషరీస్ చైర్మన్ ముర సత్తిబాబు తీవ్రంగా గాయపడ్డారు. కుంచే తాతాజీ, పాఠం శెట్టి బాబ్జి పాక్షికంగా గాయపడ్డారు. ముగ్గురు ప్రస్తుతం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

**సూర్యచంద్ర సోదరుడు బాబ్జి మాట్లాడుతూ...** నారా లోకేష్ పర్యటన నిమిత్తం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తుండగా, సూర్యచంద్ర ఇంటి వద్ద ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారని, ఆ సమావేశంలో తాము పాల్గొని వివరణ ఇస్తామని చెప్పగానే తమపై మూకుమ్మడిగా దాడి చేశారని అన్నారు. తనకు కిడ్నీలు పాడై అనారోగ్యంతో ఉన్నానని అది కూడా చూడకుండా నా సొంత సోదరుడు సూర్యచంద్ర ఆయన అనుచరులు దారుణంగా దాడి చేశారని బాబ్జి అన్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, పాఠం శెట్టి రవి, బోది రెడ్ల సుబ్బారావు, యర్ర బత్తుల గోవిందు నాయుడు, మండపాక అప్పన్న దొర, పాఠం శెట్టి మీసాలు నాగేశ్వరావు, పాఠం శెట్టి కొండ రాజులు, బాలుకుల చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలోనే బాదుడే బాదుడు

**● రాజకీయ కపటత్వానికి నిదర్శనం : వీరంకి వెంకట గురుమూర్తి**



విజయవాడ (చైతన్యరథం): ఇంధన ధరల పెరుగుదలపై వైసీపీ చేస్తున్న ఆందోళనలు పూర్తిగా రాజకీయ నాటకమేనని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి విమర్శించారు. వైసీపీ హయాంలోనే ప్రజలపై అసలైన "బాదుడే బాదుడు" కొనసాగిందని, ఇప్పుడు అదే పార్టీ ప్రజల పక్షాన మాట్లాడటం రాజకీయ కపటత్వానికి నిదర్శనమన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలు కేవలం రూ.13 మాత్రమే పెరిగాయని, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలపై భారం తగ్గించేందుకు రాష్ట్ర ఆదాయాన్ని తగ్గించుకొని లీటర్‌కు రూ.2 వరకు ఉపశమనం కల్పించారని గుర్తుచేశారు. అయితే 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరలు ఏకంగా రూ.41 వరకు పెరిగాయని గురుమూర్తి ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్‌పై వ్యాట్‌ను 31 శాతం నుంచి 35 శాతానికి, డీజిల్‌పై 22.25 శాతం నుంచి 27 శాతానికి పెంచి ప్రజలపై భారీ భారం మోపారని విమర్శించారు. అదనంగా లీటర్‌కు ఫిక్స్‌డ్ వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్ పేరుతో మరిన్ని భారాలు వేశారని, రోడ్ల అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేసినా రాష్ట్రంలో గుంతలు కూడా పూడ్చలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా వ్యాట్ లేదా రోడ్ సెస్ రూపంలో పెంచలేదని స్పష్టం చేసిన గురుమూర్తి, ఇంధన ధరల పెరుగుదల రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విధించిన భారం కాదని, అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, ముడి చమురు ధరల పెరుగుదల, డాలర్ మారకం ప్రభావం కారణంగా వచ్చిన అనివార్య పరిస్థితేనని తెలిపారు. ప్రభుత్వం కావాలనే ధరలు పెంచిందన్న వైసీపీ ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని మండిపడ్డారు.

# జగన్ నిర్వాకం వల్లే పెట్రోల్ రేట్లు పెరిగాయి : సాయి కళ్యాణి

విజయవాడ (చైతన్యరథం): హనుమాన్ వైసీపీ తొలి రెండేళ్ల పాలనలో లీటర్ పెట్రోల్ రూ.41లు పెరిగిందన్న.. సెస్సులు, వ్యాట్‌లు అంటూ ప్రజలపై పన్నుల భారం మోపారని, జగన్ నిర్వాకం కారణంగానే పెట్రోల్ రేట్లు పెరిగాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి మండిపడ్డారు. సోమవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా సాయి కళ్యాణి మాట్లాడుతూ... వైసీపీ మొదటి రెండేళ్ల పాలనలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎంతమేరకు పెరిగాయనే దానిపై లెక్కలతో వివరించారు. 2019లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ రేట్లు పెంచితే.. అప్పటి సీఎం చంద్రబాబు.. రాష్ట్రంలో లీటర్ మీద రూ.2 తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించారని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన జగన్.. ఆ తర్వాత పెట్రోల్, డీజిల్ మీద సెస్, వ్యాట్ అంటూ రకరకాల పన్నులు వేసి.. పెట్రోల్‌పై రూ.8.59, డీజిలపై రూ.6.48 బాదారని విమర్శించారు. జగన్ నిర్వాకంతోనే ఏపీలో పెట్రోల్, డీజిల్ రేట్లు నంబర్‌వన్‌గా ఉన్నాయని మండిపడ్డారు.

# నేడు ఏపీలో విభిన్న వాతావరణం... ఉరుములతో కూడి జల్లులు



అమరావతి (చైతన్యరథం): వేసవి కాలం ప్రారంభం అయినప్పటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణం కొనసాగుతుంది. ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతూనే మరోవైపు సాయంత్రం అవ్వగానే వరుణుడు చల్లబరుస్తున్నాడు. నేడు తెలుగు రాష్ట్రాలలో ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరతాయని అలాగే వడగాలులు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరిచేస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇకపోతే తెలంగాణలో ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ పేర్కొంది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ – యానాంలలో మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో గణనీయమైన మార్పు లేదు. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో మంగళవారం తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు గంటకు 40 –50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రాయలసీమలో మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు గంటకు 40 –50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రాయలసీమలో రేపు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో గణనీయమైన మార్పు లేదు.

**తెలంగాణ వెదర్ అప్డేట్**

తెలంగాణలో రేపు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో 44 డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది.

# బాదుడే బాదుడుకు బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ

**●ఐదేళ్ల పాటు అడ్డగోలు దోపిడికి పాల్పడి... నేడు వీధి పోరాటాలా? : మండిపడ్డ ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ**



గుంటూరు (చైతన్యరథం): 'బాదుడే బాదుడు"కు అసలైన బ్రాండ్ అంబాసిడర్ వైసీపీనేనని, ఐదేళ్ల పాటు అడ్డగోలు దోపిడికి పాల్పడి... నేడు వీధి పోరాటాలు చేపడితే నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై వైసీపీ చేస్తున్న ఆందోళనలు పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకమని, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ మారకం విలువ ప్రభావం, ఇరాన్--ఇజ్రాయిల్-- అమెరికా యుద్ధ పరిస్థితుల కారణంగానే ఇంధన ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయనే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా... వాస్తవాలను దాచిపెట్టి కూటమి ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. "ఏ మాత్రం ప్రపంచ జ్ఞానం లేని వైసీపీ వారు పెట్రోలు, డీజిల్ ధరలు కేవలం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే పెరిగినట్లుగా ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచంలోని చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయనే సంగతి తెలియదా?. చాలా దేశాలలో ఇంధన కొరత తీవ్రంగా ఉంది. ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవడం వల్ల ఇంధన కొరతను చాలా వరకు నియంత్రించగలిగాం. వంటగ్యాస్ కొరత కూడా లేకుండా జాగ్రత్తలు పాటిస్తున్నాం. అయితే అనివార్య పరిస్థితుల కారణంగా కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలను స్వల్పంగా పెంచుతూ ఇటీవల ఒక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఈ పెంపు వర్తిస్తుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వం చేసింది కాదు. ఇటీవల ఇంధన సంస్థలు పెట్రోలు బంకుల పేమెంట్ షెడ్యూలు మార్చడం వల్ల స్వల్ప అసౌకర్యం తలెత్తినప్పుడు కూడా వైసీపీ ఇదే విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ధర్నా డ్రామాలు ఆడింది. ఇప్పుడు కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై కూడా తప్పుడు ప్రచారం చేస్తుంది. గతంలో అంటే 2018లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో లీటర్ పెట్రోలుకు రూ.2 సర్ చార్జి తగ్గించిన విషయం అందరికి తెలుసు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో రెండు సార్లు పెట్రోలు, డీజిల్ పై సర్ చార్జి పెంచి వినియోగదారులను దారుణంగా దెబ్బతీశాడు. అప్పటిలో దేశంలోనే అతి ఎక్కువ  ఇంధన ధరలు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పేరుపొందింది. ఆనాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాదుడే బాదడుకు ఎంతో మంది బలయ్యారు. ఇంధనంపై సెస్ తగ్గించుకోవాలని ఎంత మంది కోరినా ఆనాడు జగన్ రెడ్డి వినలేదు సరికదా ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ ఛార్జీలు అత్యధికంగా తొమ్మిది సార్లు పెంచి ప్రజలపై భారం మోపారు. వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యధిక ఇంధన ధరల రాష్ట్రంగా మారింది. యానాం, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలతో పోలిస్తే లీటర్‌కు రూ.5 నుంచి రూ.10 వరకు అధిక ధరలు వసూలు చేశారు. సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఇంధనం నింపుకునే పరిస్థితి వచ్చింది. ఫలితంగా రాష్ట్రంలోని అనేక పెట్రోల్ బంకులు నష్టపోయాయి.  అధికారంలో ఉన్న సమయంలో ప్రజలపై భారీ పన్నుల భారం మోపిన వైసీపీ ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడటం రాజకీయ కపటత్వానికి నిదర్శనం. " అని మోహనకృష్ణ తన లేఖలో పేర్కొన్నారు.

# వైసీపీ హయాంలో ఆర్టీసీని విచ్ఛన్నం చేసింది : కొనకళ్ల



మచిలీపట్నం (చైతన్యరథం): మాజీ మంత్రి పేర్ని నానిపై ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీపై తప్పుడు ప్రచారంతో ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో కొనకళ్ల మీడియాతో మాట్లాడారు. "ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నామని పేర్ని నానికి ఎవరు చెప్పారు? ఫేజ్–1లో ఒక్క ఎలక్ట్రిక్ బస్సు కొనలేదని ఆయన విమర్శలు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రిగా నాని పనిచేశారు కదా.. ఫేజ్–1 నిబంధనలు తెలుసుకో. 40 లక్షలకు పైబడి జనాభా ఉన్న నగరాల్లోనే ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలని గతంలో కేంద్రం నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది. అంత జనాభా ఉన్న నగరాలు మన రాష్ట్రంలో లేవు. అందుకే ఆనాడు రాష్ట్రానికి ఆ బస్సులు రాలేదు. ఫేజ్–2లో జగన్ 100 బస్సులు ఎవరి జేబులోని డబ్బులు తీసి కొన్నారో పేర్ని నాని చెప్పాలి. ఆ బస్సుల్లో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి మరీ నడిపామని ఆయన పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. ఏది పడితే అది మాట్లాడేస్తే ప్రజలు నమ్మరు. వైకాపా హయాంలో ఆర్టీసీని విచ్ఛిన్నం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కేంద్రం టెండర్లు పిలిచింది. ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది" అని కొనకళ్ల నారాయణ వివరించారు.

చైతన్యరథం

## ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదాం : కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి (చైతన్యరథం): సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు తెలుగుదేశం పార్టీనియోజకవర్గ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు మరియు క్లస్టర్ల సమావేశ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. పార్టీలో క్రమశిక్షణ అంకితభావం కలిగిన శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతం ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదామని, స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈనెల 27, 28వ తారీకుల్లో జరగబోయే క్లస్టర్ల స్థాయి మహానాడు సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి వర్యులు నారా లోకేష్ కల్పించారని అన్నారు. ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదామని, స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

బంటుమిల్లి (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కోరారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు సీఎం చంద్రబాబు సూచనలతో తమ వాహనాలను పక్కన పెట్టి, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గిస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి తోడ్పాటునందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సైకిల్పై పర్యటించారు. కార్యకర్తలు, అనుచరులతో కలిసి నాగేశ్వరరావుపేట నుంచి ఎండపల్లి, అక్కడి నుంచి చిన్నపాండ్రాక, అనంతరం పాండ్రాక నుంచి నారాయణపురం వరకు సుమారు 50 కిలోమీటర్లు సైకిల్పై ప్రయాణిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. నాయకులు ఆదర్శంగా నిలిస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. సామాన్య ప్రజలు కూడా సాధ్యమైనంత వరకు సమీప ప్రయాణాలకు సైకిల్ లేదా నడకను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాల



నేపథ్యంలో విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. ఆయన వెంట అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## ఐదేళ్లు అడ్డగోలుగా ప్రజల కష్టాన్ని దోచేసి.. నేడు వీధిపోరాటాలా?

**●ఆస్తిపన్ను.. నీటిపన్ను.. చెత్తపన్ను.. వ్యాట్ పేరుతో పెట్రోల్, డీజిల్పై భారం... 9సార్లు విద్యుత్ ఛార్జీల మోతతో ప్రజలకు చుక్కలు చూపించింది వైసీపీ ప్రభుత్వం కాదా? : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "మతిలేని రాజకీయాలతో వైసీపీ ప్రజల్లో మరింత పలచనవుతోంది. అధికారంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు సిద్ధాంతాన్ని క్రమం తప్పకుండా ఆచరించి, ప్రజలకు రోజూ పట్టపగలే చుక్కలు చూపించిన ఘనకీర్తి వైసీపీ ప్రభుత్వానికే దక్కింది. ఆస్తిపన్ను, చెత్తపన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఆర్టీసీ, నీటి వినియోగ ఛార్జీల పెంపు సహా, 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజల కష్టాన్ని పాయసంలా దిగమింగినవారు..నేడు ఇంధన ధరలపై వీధిపోరాటాలు చేయడం విడ్డూరంగా ఉంది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావమే ఇంధన సంక్షోభానికి కారణమని వైసీపీకి తెలియదా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంతో సంబంధం లేకుండా, భారత్ తో పాటు, అనేక దేశాలు యుద్ధ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్నది నిజం కాదా? 2019–24లో పన్నులు, ధరల పెంపుతో ప్రజల్ని పీడించిన వైసీపీ ప్రభుత్వం.. రాజకీయ నిరసనలు చేయడం హాస్యాస్పదం.

**పెట్రోల్, డీజిల్పై వ్యాట్ భారం మోపినప్పుడు జగన్కు ప్రజలు గుర్తురాలేదా?**

దేశంలో ఏపీలోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధికమని 2020లో పార్లమెంట్ సాక్షిగా కేంద్రం ప్రకటించినప్పుడు జగన్కు ప్రజలు, వారి కష్టాలు గుర్తురాలేదా? పెట్రోల్.. డీజిల్పై అధిక వ్యాట్, రోడ్ల అభివృద్ధి సెస్సుతో ప్రజల జేబులకు చిల్లు పెట్టిన ఘనత జగన్ సర్కార్దే. వైసీపీ ప్రభుత్వం వ్యాట్ రూపంలో ఏటా రూ.900 కోట్ల నుంచి రూ.1000 కోట్ల వరకు ప్రజల ముక్కుపిండి వసూలు చేసింది. నాడు అడ్డగోలుగా ప్రజల కష్టం దోచేసిన వైసీపీ నేతలు... నేడు నిస్సిగ్గుగా రాజకీయలబ్ది కోసం వెంపర్లాడుతున్నారు. జగన్ అనాలోచిత అహంకారపూరిత నిర్ణయాలతో ఐదేళ్లు ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఇసుక, మద్యం కుంభకోణం, ప్రకృతి వనరుల దోపిడీ, కృత్రిమ భూ సమస్యల సృష్టితో సామాన్య, మధ్య తరగతి వర్గాల జీవితాల్ని జగన్ పూర్తిగా రోడ్డున పడేశాడు. కూటమిప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల మేలే కోరుతుంది అనడానికి విద్యుత్ ఛార్జీల ట్రూ డౌనే నిదర్శనం. యూనిట్కు 13 పైసల తగ్గింపు ప్రయోజనాల్ని నేరుగా ప్రజలకు అందించి, తమది ప్రజా ప్రభుత్వమని నిరూపించింది. జగన్ విద్యుత్ సంస్థలపై మోపిన రూ.4,500 కోట్ల ట్రూ అప్ భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం భరిస్తోంది. జగన్ చేసిన లక్షల కోట్ల అప్పులు భారం ప్రజలపై పడకుండా, సంక్షేమ.. అభివృద్ధి ఫలాలు ప్రజలకు పంచుతోంది." అని ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

## రైతులను దోచుకున్న వైసీపీ... ఇప్పుడు పరామర్శ డ్రామాలా ?: వేములకొండ




గుంటూరు (చైతన్యరథం): అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు రైతుల సమస్యలు, గోదాముల అక్రమాలు, ధాన్యం దోపిడీలు కనిపించని మాజీ మంత్రి జోగి రమేష్ ఇప్పుడు అకస్మాత్తుగా రైతులపై ప్రేమ చూపించడం ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకం తప్ప మరొకటి కాదని వేములకొండ శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... మామిళ్లపల్లి గ్రామంలో అధికారులు సీజ్ చేసిన గోడౌన్ వ్యవహారాన్ని రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకోవాలని వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా, ధాన్యం బకాయిలతో రైతులను ఇబ్బందులకు గురిచేసిన వైఎస్సార్సీపీ నాయకులు ఇప్పుడు పరామర్శల పేరుతో డ్రామాలు చేయడం హాస్యాస్పదమన్నారు. జోగి రమేష్ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లింది, గోదాముల వద్ద అవినీతి రాజ్యమేలింది. అప్పట్లో రైతుల కష్టాలు కనిపించలేదా? ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక రైతులపై ప్రేమ నటించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అధికారంలో ఉండగా జోగి రమేష్ కల్తీ మద్యం వ్యాపారం చేసి అనేకమంది మద్యం ప్రియుల చావుకు కారకుడయ్యాడు... మహిళల తాళిబొట్లు తెంచాడు. గతంలో అమర్నాథ్ గౌడ్ అనే బాలుడు మృతి చెందిన సమయంలో లేదా ఇతర బీసీ నాయకుల సమస్యల విషయంలో మౌనం వహించిన జోగి రమేష్.. తాను చేసిన అక్రమాలపై అరెస్టులు జరిగినప్పుడు లేదా వివాదాలు తలెత్తినప్పుడు మాత్రం బీసీ కార్డును వాడుకోవడం సిగ్గుచేటని వేములకొండ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## వినూత్న శైలిలో ప్రజల్లోకిచీఫ్ విప్ జీవీ

**●కార్లు వదిలి.. ఈ-స్కూటర్ ఎక్కి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే**



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పర్యటన సరికొత్తగా, వినూత్నంగా సాగింది. ఒక సాధారణ కార్యకర్తలా ఆయన స్వయంగా ఎలక్ట్రికల్ స్కూటర్ నడుపుకుంటూ ప్రజల్లోకి వెళ్లడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు విశేషంగా ఆకట్టుకుంది.

**కార్లు వదిలి.. ఈ-స్కూటర్ ఎక్కి.....**

ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు జీవీ ఆంజనేయులు తన రోజువారీ జీవనశైలిని పూర్తిగా మార్చుకున్నారు. గతానికి భిన్నంగా విలాసవంతమైన కార్లను వదిలేసి, పర్యావరణహితమైన ఎలక్ట్రికల్ స్కూటర్ను చేతబట్టారు. వినుకొండ పట్టణంలోని తన నివాసం నుండి ఈపూరు మండలం కొండ్రముట్లపాలెం గ్రామం వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర ఆయనే స్వయంగా స్కూటీని నడుపుకుంటూ వెళ్లారు.

**రూ. 2.50 కోట్ల అభివృద్ధి పనుల పరిశీలన**

కొండ్రముట్లపాలెం చేరుకున్న చీఫ్ విప్.. అక్కడ రూ.2.05 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న తారు రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతను అడిగి తెలుసుకుంటూ, అధికారులకు పలు సూచనలు చేశారు.

**ప్రధాని, ముఖ్యమంత్రి పిలుపుతోనే ఈ నిర్ణయం.... జీవీ**

"ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ కాన్వాయ్లో వాహనాల సంఖ్యను సగానికి తగ్గించుకుని పొదుపును పాటించాలని ఆదేశించారు. పీఎం, సీఎం స్ఫూర్తితోనే తాను కూడా ఈ నిర్ణయం తీసుకున్నానని ఎమ్మెల్యే ఆంజనేయులు వెల్లడించారు.

**అధికారులకు కీలక ఆదేశాలు.. ప్రజలకు విజ్ఞప్తి...**

ప్రభుత్వ పనులను ఆన్లైన్లో పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, లబ్ధిదారుల సమస్యలను ఆన్లైన్ అర్జీల ద్వారానే పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్రజలంతా ఇంధన పొదుపులో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే గళ్ళా మాధవిని సన్మానించిన బీసీ సంఘాల ప్రతినిధులు

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి టీడీపీ పొలిట్బ్యూరో సభ్యురాలు నియమితులైన సందర్భంగా అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన సమాజం నూతన పాలక మండలి సభ్యులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముందు విద్యానగర్ నుండి అన్నదాన సత్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...



అన్నదాన సమాజం, అన్నదాన సత్రం ఏ ఉద్దేశంతో స్థాపించబడిందో అదే ఆశయంతో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, గతంలో ఈ సత్రంపై అనేక అపోహలు, విమర్శలు, అవినీతి ఆరోపణలు వచ్చాయని, కొందరు సేవా భావం కంటే స్వప్రయోజనాల కోసం వ్యవహరించారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

## ఉనికి కాపాడుకోవడం కోసమే నిరసన డ్రామా

**●తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల గంగాధర్**

అమరావతి (చైతన్యరథం): పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై వైసీపీ నాయకులు చేస్తున్న నిరసన డ్రామాలు కేవలం తమ ఉనికి కాపాడుకోవడం కోసమేనని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల గంగాధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019- 24 వైసీపీ పాలనలో పలు మారులు ధరలు పెంచిన వైసీపీకి నేడు మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పెరిగిన ధరలు రాష్ట్ర నిర్ణయాల వలన కాదని.. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల ప్రభావంతో కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేని విషయాలపై వైసీపీ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సిగ్గుచేటున్నారు. దేశమంతా ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఈ తరుణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకువెళ్తున్నారని, ఈ సమయంలో పనికిరాని ఆరోపణలు చేసి మరొకసారి ప్రజలతో ఛీకొట్టించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని టీడీపీ నేత గంగాధర్ హెచ్చరించారు.

జోన్-4

(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)

చైతన్యరథం



# నెల్లూరులో హైటెక్ 'మిస్ట్ మిషన్'


## పరిశీలించిన పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): నగరపాలక సంస్థ పరిధిలో పచ్చదనం తో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం అత్యాధునిక సాంకేతికతతో కూడిన 'మిస్ట్ మిషన్' రంగంలోకి దిగింది. నగరంలోని 14వ డివిజన్ ఏసీ నగర్ మల్లెల సంజీవయ్య ప్రాంగణంలో ఈ బహుళ ప్రయోజన మిషన్ పనితీరును రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిస్ట్ మిషన్ ద్వారా రోడ్డు డివైడర్ల మధ్య ఉన్న మొక్కలపైకి అత్యంత వేగంగా నీటి తుంపర్లను విరజిమ్మి, వాటిపై పేరుకుపోయిన దుమ్ము, ధూళిని పూర్తిగా వదిలించవచ్చన్నారు. దీనివల్ల మొక్కలు పచ్చగా, కళకళలాడుతూ ఎదుగుతాయని తెలిపారు. కేవలం మొక్కలకు జీవజలాన్ని అందించడమే కాకుండా, నగర రోడ్లను శుభ్రం చేయడానికి, వేసవిలో గాలిలోని వేడిశాతాన్ని తగ్గించి చల్లబరచడానికి ఈ యంత్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వీటన్నింటితో పాటు నగరంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, తక్షణమే నీటిని వెదజల్లి మంటలను అదుపు చేసే ప్రత్యేక అత్యవసర సౌకర్యం కూడా ఈ మిషన్‌లో ఉందన్నారు. నగరవ్యాప్తంగా ఇలాంటి అత్యాధునిక సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించబోతున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాతా అశోక్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,అడిషనల్ కమీషనర్ హిమబిందు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పీటిసి విజేతా రెడ్డి,కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్,కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు,టీడీపీ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# రెండో పంటకు నీరు విడుదల

## పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ ( చైతన్యరథం): మండలంలోని గ్రామాల రైతులకు రెండవ పంటకు కనుపూరు కాలువ నుండి కనుపూరు కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ మస్తాన్ నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నీటిని విడుదల చేశారు. గొల్లకందుకూరు, సజ్జాపురం, కొత్తవెల్లంటి, పాతవెల్లంటి, కందమూరు, సౌత్ మోపూరు, ములుముడి, ఆమంచర్ల, అంబాపురం గ్రామాలతో కలిపి 27 వేల ఎకరాల సాగుకు ఈ నీటిని అందిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 650 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో జరుగుతున్నాయన్నారు. నెల్లూరు రూరల్ మండలంలోని గ్రామాల రైతులకు రెండవ పంట వేసుకునేందుకు 27 వేల ఎకరాల సాగుకు నీటిని అందించిన జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణి, కలెక్టర్‌కు నెల్లూరు రూరల్ ప్రజల పక్షానతెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాల తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, ఏఎంసీ ఛైర్మెన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అల్లాభక్షు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్ రాపూరు శేఖర్, నీటి సంఘం అధ్యక్షులు కుండా మురళి రెడ్డి, పొనక హరిప్రసాద్ రెడ్డి, తుళ్లూరు రామయ్య, పెద్ద పెంచల నాయుడు, టీడీపీ నాయకులు మలినేని వేణు నాయుడు, వాకా వెంకటేశ్వర్లు, మన్నవరపు నరసయ్య పాల్గొన్నారు.

# ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పవద్దు

## అధికారులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు

దర్శి (చైతన్యరథం): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అధికారులతో పాల్గొని ప్రజల నుండి వినతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ తక్షణం పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కూటమి ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యల పరిష్కారం కోసం చూపుతున్న చొరవ చూస్తున్నం. అదే స్ఫూర్తితో అధికారులు కూడా మన కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా ప్రజలకు జవాబుదారీగా ప్రతి చిన్న సమస్యను పరిష్కరించే విధంగా పరిష్కారం జరగకపోతే ఎందుకు జరగడం లేదు కూడా ప్రజలకు వివరించాలని ఆమె కోరారు. ముఖ్యంగా వేసవి సమీపిస్తున్న పరిస్థితుల్లో తాగునీటి ఎద్దడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో దర్శి పట్టణంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సమీక్షించాలని తాగునీటి సమస్య తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని రెవెన్యూ అధికారులను కోరారు. పొలం పాస్ బుక్స్, సర్వేలు తదితర రెవెన్యూ సమస్యలపై నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ప్రజల నుండి వినతులు వస్తున్నాయన్నారు.

అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారులు కూడా లో వోల్టేజ్ సమస్య, కరెంటు కోత స్తంభాలు అవసరం, తీగలు వాలి ఉండడం తదితర సమస్యలపై తక్షణమే స్పందించాలన్నారు. నేడు మూడో వార్డులోని ఎస్సీ కాలనీ పర్యటించినప్పుడు కూడా అనేకమంది లో వోల్టేజ్ సమస్య, కరెంటు స్తంభాల పై ఫిర్యాదులు చేశారన్నారు. తక్షణమే విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు పార్కుల ఆధునీకరణ, డ్రైనేజీలో చెత్త నిలువలు ఎప్పటికప్పుడు తొలగించడం మురికి కాలువల పై బ్లీచింగ్ క్లోరినేషన్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీధి లైట్ల పట్ల కూడా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పార్కు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు కుక్కలు, కోతులు తిరుగుతూ పాఠశాలలకు ఇబ్బందిగా మారిందని ఫిర్యాదులు వస్తున్నాయని తక్షణమే సమస్యను పరిష్కరించాలని రెండు రోజుల్లో నేను కూడా పార్కులో వాకింగ్ కి వస్తానని ఆమె తెలిపారు. కమిషనర్ గారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అదేవిధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు సెలవుల్లో దృష్టి సారించాలని అంగన్వాడీలలో ఆయాలు పౌష్టికాహారం పంపిణీ తదితర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు ఇలా అధికారులు సమిష్టిగా ప్రజల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచి తిరిగి ఆ సమస్యలు రాకుండా వచ్చే ప్రజా దర్బారులో లోపు పరిష్కారం చూపాలని లేనట్లయితే ఎందుకు అవడం లేదు ప్రజలకు వివరించాలని ఆమె కోరారు. మన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలను తీర్చేందుకు మనం ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. ప్రతివారం ప్రజాదర్బార్ జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు ప్రజా దర్బార్ వినియోగించుకొని చిన్న చిన్న సమస్యల కోసం కార్యాలయాలు చుట్టూ తిరగవద్దని అవసరమైతే నేరుగా నాకు కాల్ చేయవచ్చునని ఆమె తెలిపారు. ప్రజా దర్బార్ లో రెవెన్యూ, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి, సాంఘిక సంక్షేమ శాఖ తదితర శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# గిద్దలూరులో ప్రజా దర్బార్

## పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి




గిద్దలూరు (చైతన్యరథం): పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు.

# ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

## రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించనున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. పట్టణంలోని జయంతి రాధాకృష్ణయ్యశెట్టి కల్యాణ మండపంలో ఈ నెల 22వ తేదీన చేపట్టే ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పట్టణం లోని ఆర్అండ్బీ అతిథిగృహంలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని ఎంఈవోలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సా హించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివి పదో తరగతిలో 550 కిపైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించనున్న ట్లు వెల్లడించారు. అదే విధంగా ప్రతి ఉన్నత పాఠశా లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ సబ్జెక్టుల్లో 100 శా తం ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను గౌరవిస్తామన్నారు. నియో జకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాలవ ఫౌండేషన ఆధ్వర్యంలో ఇంటర్మీడియేట్ విద్యను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. సన్మాన గ్రహీతలకు శాలువ, మెమోంటోతో పాటు విద్యార్థులకు, కళాశాలకు ఉపయోగపడే బ్యాగుల ను అందజేస్తామని తెలిపారు. అదే రోజు సాయంత్రం ప్రైవేట్, కార్పొ రేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చే ర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. డిప్యూటీ డీఈవో లక్ష్మన్న, ఐదు మండలాల ఎంఈవో, హెచఎంలు పాల్గొన్నారు.



## ఘనంగా అక్క దేవతలకు నెల పూజలు

కూడేరు (చైతన్యరథం): మండల పరిధిలోని తిమ్మా పురం గ్రామంలో అక్క దేవతల నెల పూజను ఘనంగా నిర్వహించారు. నెల రోజుల క్రితం తిమ్మాపురంలోని ఆలయం నుంచి కరుట్లపల్లి ఆలయానికి అక్కదేవతల గిరిగలను తెచ్చి మూడు రోజు లు పరుష నిర్వహించారు. వాటిని తిరిగి తిమ్మాపురం ఆలయానికి చేర్చారు. ఆనవాయితీ ప్రకారం సోమవారం తిమ్మాపు రం ఆలయం లో నెల పూజలు నిర్వహించారు. అన్నదానం చేపట్టారు.గంగాభవానీ ఆలయ హుండీ లెక్కింపు తాడిపత్రి: మండలంలోని గంగాదేవిపల్లి సమీపంలోని గంగాభవానీ ఆలయం హుండీని సోమవారం లెక్కించారు. రెండునెలల పదిరోజులకు గాను ఆదాయం రూ.2,80,555 వచ్చినట్లు ఈఓ రామాంజనేయులు తెలిపారు. అలాగే పాత ఇనుప సామానులను విక్రయించగా, 175కేజీలకు రూ.3500 ఆదాయం వచ్చింది. పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ ఛైర్మన రామ సుబ్బారెడ్డి, గ్రామపెద్దలు జయరాంరెడ్డి పాల్గొన్నారు.

# అన్నదాతను ఆదుకుంటున్న అవతార్

తంబళ్లపల్లె (చైతన్యరథం): తంబళ్లపల్లె మండలం పరుసతోపు పంచాయతీ నాయనప్పగారిపల్లెకు చెందిన అమరనాథరెడ్డి గతంలో టమోటా పంట సాగు చేసి నష్టపోయాడు. తోటి రైతులు సలహా ఇవ్వడంతో తమిళనాడు నుంచి కిలో రూ.13వేలు వెచ్చించి అవతార్ రకం ఔషధ చిన్న ఉల్లిగడ్డల విత్తనాలు తెచ్చి నారు పోశాడు. 40 రోజుల తర్వాత నారును ఒకటిన్నర ఎకరం పొలంలో నాటించగా 85 రోజుల తర్వాత పంట దిగుబడి ప్రారంభమైంది. పొలంలో కలుపు లేకుండా చూసుకొని నారు ఎదుగుదలకు ఒక్కసారి యూరియా, డీఏపీ వంటి ఎరువులు వేశాడు. భూమి స్వభావాన్ని బట్టి డ్రిప్పుల ద్వారా నీటిని అందించాడు. విత్తనాలు కొనడం దగ్గర నుంచి కూలీలు, పంట దిగుబడి చేతికొచ్చే వరకు ఎకరాకు రూ.80 నుంచి 90వేలు వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతు చెబుతున్నాడు. ఎకరాకు 10 నుంచి 11 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. ఇక్కడి నేల, వాతావరణానికి ఈ రకం ఉల్లిసాగు మంచి దిగుబడితో నికర ఆదాయం పొందవచ్చునని చెబుతున్నారు. అవతార్ రకం ఔషధ ఉల్లిగడ్డలు రెండు నుంచి నాలుగు పాయలుగా ఉండి లేత ఎరుపు రంగులో ఉంటాయి. కోసేటప్పుడు కొంచెం ఘాటు ఉంటుంది. ఔషధ గుణాలు కలిగి ఉండటంతో మందులతోపాటు వంటలకు కూడా వాడవచ్చని రైతు చెబుతున్నాడు. విత్తనాలు ఇచ్చిన వ్యాపారులే తోట దగ్గరకు వచ్చి నాణ్యతను బట్టి కిలోకు రూ.30 నుంచి రూ.35తో పంటను కొనుగోలు చేస్తున్నారు. పంటను తమిళనాడుకు తరలించి అక్కడి నుంచి శ్రీలంక, మలేషియా, దుబాయ్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తామని వ్యాపారులు చెబుతున్నారు. ఒకటిన్నర ఎకరంలో ఉల్లి సాగు చేశాను. ఇక్కడి నేల, వాతావరణం అనుకూలించడంతో 11 టన్నులకు పైగా దిగుబడి వచ్చింది. మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా వ్యాపారులే తోట వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. పెట్టుబడి పోను రూ.3లక్షల వరకు ఆదాయం వస్తుందని అనుకుంటున్నానన్నాడు.





ఇంటి దగ్గర నుండి సైకిల్ పై నుండి బయలుదేరి రైల్వే స్టేషన్‌కు వచ్చిన మంత్రి సవిత



సైకిల్ పై పుట్టపర్తి మున్సిపాలిటీలో పర్యటించిన సామకోటి ఆదినారాయణ



అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత



పుల్లలచెరువు మండలం, ఐటీ వరం పంచాయతీలో ఈ నెల 21న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చేతుల మీదుగా ప్రారంభంకానున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ పనులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షులు పొట్లా గోవింద్, సీనియర్ నాయకులు బోగోలు సుబ్బారెడ్డి ఐటీ వరం గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'తానా' స్వర్ణోత్సవ సంకల్పం

## చార్లెట్‌లో 'అడాప్ట్ ఎ స్ట్రీట్' విజయవంతం

## రహదారులను దత్తత తీసుకుని శుభ్రపరిచిన ప్రతినిధులు




**చార్లెట్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని కమ్యూనిటీ సేవా కార్యక్రమాల్లో భాగంగా అమెరికాలోని 50 నగరాల్లో 50 రహదారులను దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పర్యావరణ, పరిశుభ్రత, పరిరక్షణ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని 'తానా' చేపట్టింది. ఇందులో భాగంగా చార్లెట్ నగరంలో ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడాప్ట్ స్ట్రీట్ కార్యక్రమం, 'గుడ్ నేబర్ డే' వేడుకలకు చార్లెట్‌లోని తానా నాయకులతో పాటు 50 మంది పిల్లలు, 50 మంది తల్లితండ్రులు హాజరుకావడం విశేషం.

చార్లెట్ నగరంలోని Ardrey Kell & Tom Short కూడలికి ఇరువైపులా గల రహదారులను 'తానా' ప్రతినిధులు దత్తత తీసుకున్నారు. ఛార్లెట్ హౌజింగ్, నైబర్ హుడ్ సర్వీసెస్ అధికారి జొనాథన్ హిల్ తానా నాయకులకు తగిన సూచనలు చేశారు. వారు చేస్తున్న సేవను అభినందించారు. ఈ సందర్భంగా దత్తత తీసుకున్న రోడ్లపై 'తానా' బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. రహదారుల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ ఉదయం అల్పాహారం, కాఫీ, టీ అందించారు. 'తానా' చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చార్లెట్ సిటీ కౌన్సిల్ మెంబర్ ఎట్ లార్జ్ డింపుల్ అజ్మీరా అభినందించారు. ఇది అందరికీ స్ఫూర్తిదాయకమంటూ 'తానా' నాయకులను అభినందించారు.

'తానా' అధ్యక్షుడు నరేన్ కొడాలి మాట్లాడుతూ 'తానా' స్వర్ణోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టామని, చార్లెట్‌లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈవీపీ శ్రీనివాస్ లావు, కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని కూడా అభినందించారు. చార్లెట్‌లోని 'తానా' నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, మాధురి ఏలూరి, కిరణ్ కొత్తపల్లి, రవి (నాని) వడ్లమూడి తదితరులు కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.










# టీపీఎల్ క్రికెట్ సమరం షురూ...

## లండన్‌లో ఆగస్టు 16న ఫైనల్ పోరు

**లండన్:** యునైటెడ్ కింగ్‌డమ్‌లోని తెలుగు సమాజానికి క్రీడా ఉత్సాహాన్ని అందిస్తూ తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (TAL) తన ప్రతిష్ఠాత్మక TAL ప్రీమియర్ లీగ్ (TPL) 2026 17వ ఎడిషన్‌ను ఘనంగా ప్రారంభించింది. లండన్‌లోని గ్రీన్‌ఫోర్డ్ ప్రాంతంలో ఉన్న ఈలింగ్ హాన్‌వెలియన్స్ క్రికెట్ మైదానంలో క్రీడా సంబరం మొదలైంది. 2009లో చిన్నగా ప్రారంభమైన ఈ టోర్నమెంట్ ఇప్పుడు బ్రిటన్‌లోని తెలుగు వారిని క్రికెట్, సామాజిక స్ఫూర్తితో ఏకం చేసే అతి పెద్ద వేదికగా ఎదిగింది.

ఈ సంవత్సరం టోర్నమెంట్‌లో మొత్తం 10 జట్లు తలపడుతున్నాయి. రాబోయే 15 వారాల పాటు లీగ్ మ్యాచ్‌లు, నాకౌట్ రౌండ్లు, క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్ నిర్వహిస్తారు. క్రీడా పోరుకు ముగింపుగా ఆగస్టు 16న స్లౌ క్రికెట్ క్లబ్‌లో గ్రాండ్ ఫైనల్ నిర్వహిస్తారు. ప్రారంభోత్సవంలో TAL చైర్మన్ రవి సబ్బా మాట్లాడుతూ తెలుగు ప్రజలను ఒక్కటిగా చేర్చడంలో TAL ఎప్పుడూ ముందుంటుందన్నారు. అన్ని జట్లలోని సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన ట్రస్టీ సత్య పెద్ది రెడ్డి, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ సింధూర చెరుకు, వాలంటీర్లకు చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టీ బోర్డు సభ్యులు అశోక్ మధిశెట్టి, వెంకట్ నీలా, రవి మొచెర్ల, అనిల్ అనంతుల, కిరణ్ కప్పేట తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్యం కోసం '1 మిలియన్ అడుగులు' ఛాలెంజ్..**

క్రికెట్‌తో పాటు సమాజ శ్రేయస్సు కోసం TAL "100 రోజుల్లో 1 మిలియన్ అడుగులు ఛాలెంజ్" అనే వినూత్న ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఫిట్‌నెస్ మెరుగుపరుచుకుంటూనే సమాజ సేవకు నిధులు సేకరించడం దీని ఉద్దేశ్యం. వెంకట్ తోటకూర, శ్రీహరి అరిగే, సునీత అరిగే, సింధూర చెరుకు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. తమ వినూత్న కార్యక్రమాల ద్వారా యుకేలోని తెలుగు కుటుంబాల మధ్య ఐక్యత, క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి TAL నిరంతరం కృషి చేస్తోంది.



# 'తానా' కోశాధికారి రాజా దాతృత్వం

## మూడు వాటర్ ట్యాంకర్లు విరాళమిచ్చిన రాజా కసుకుర్తి

## ప్రారంభించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు



**బాపులపాడు (చైతన్యరథం):** గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరతను తగ్గించేందుకు 'తానా' కోశాధికారి, ప్రముఖ ఎన్ఆర్ఐ రాజా కసుకుర్తి చేపట్టిన సేవా కార్యక్రమం ప్రజలకు గొప్ప ఉపశమనాన్ని అందిస్తోంది. స్థానిక నాయకుడు కలపాల శ్రీధర్ సమన్వయంతో బాపులపాడు మండలంలోని గ్రామాల ప్రజల కోసం నీటి ట్యాంకర్లను విరాళంగా అందజేశారు. వీటిని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు సోమవారం ప్రారంభించారు. తొలుత భక్తి, సేవాభావంతో నిండిన వాతావరణంలో సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ... బాపులపాడు మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం తానా కోశాధికారి, ప్రముఖ ఎన్ఆర్ఐ రాజా కసుకుర్తి నిరంతరం చేస్తున్న సేవలు



అభినందనీయమని కొనియాడారు. మూడు నీటి ట్యాంకర్లను అందజేసి గ్రామీణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

గ్రామాల్లో ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉండే పరిస్థితుల్లో ఈ ట్యాంకర్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు తెలిపారు. తాగునీటి సరఫరా మాత్రమే కాకుండా, రోజువారీ అవసరాలకు కూడా ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన కలపాల శ్రీధర్ మాట్లాడుతూ... గ్రామీణ అభివృద్ధిలో రాజా కసుకుర్తి ఎప్పుడూ ముందుంటారని, ఆయన సహకారం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. అనంతరం గ్రామస్తులు రాజా కసుకుర్తి సేవలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామీణ అభివృద్ధికి ఒక మంచి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# ఎన్ఆర్ఐ టీడీపీ కో-ఆర్డినేటర్ రాజశేఖర్ మాతృమూర్తి కన్నుమూత

## లాస్ ఏంజిల్స్ విభాగం నేత ఆళ్ల వెంకట్ సంతాపం

**లాస్ ఏంజిల్స్:** ఎన్ఆర్ఐ టీడీపీ కో-ఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ మాతృమూర్తి విజయలక్ష్మి కన్నుమూశారు. ఆమె ఆకస్మిక మృతి తమని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎన్ఆర్ఐ టీడీపీ లాస్ ఏంజిల్స్ విభాగం అధ్యక్షుడు ఆళ్ల వెంకట్ అన్నారు. నిస్వార్థమైన ప్రేమకు, నిరంతర శ్రమకు నిలువుటద్దమైన అమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని, విజయలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. రాజశేఖర్, వఅశ్రీ వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వెంకట్ పేర్కొన్నారు.

# సరికొత్త స్థాయికి భారత్, నార్వే సంబంధాలు



## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన

భారత్, నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్, యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్, ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్, నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో–నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్–నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.



# రోడ్లపై నమాజ్ వద్దు

## ముస్లింలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు

రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు చేశారు. రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేని లఖ్‌నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. 'రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి' అని అన్నారు. 'ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోడ్లపై నమాజ్‌లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు. అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్‌ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై నమాజ్‌లను మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వం అనుమతించడాన్ని తప్పుపట్టారు. ఆయన వ్యాఖ్యలను టీఎంసీ తోసిపుచ్చింది. మైనారిటీలను యోగి ఆదిత్యనాథ్ బెదిరిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది.

# జనం ముందుకు బుల్లెట్‌ట్రైన్ తొలిచిత్రం



భారతదేశం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మొట్టమొదటి బుల్లెట్ ట్రైన్ ఏ విధంగా ఉండనుందనే ఉత్కంఠకు తెరపడింది. ఇందుకు సంబంధించిన ఫోటోను రైల్వే శాఖ సోమవారంనాడు విడుదల చేసింది. న్యూఢిల్లీలోని రైల్వే మంత్రిత్వ శాఖ గేట్ నెంబర్–4 వద్ద ఈ బుల్లెట్ ట్రైన్ తొలి చిత్రాన్ని ప్రదర్శించింది. తెలుపు, ఆరెంజ్ రంగుల్లో ఈ బుల్లెట్ ట్రైన్‌ను పెయింట్ చేశారు. ముంబై–అహ్మదాబాద్‌లను కలుపుతూ 508 కిలోమీటర్లు ప్రయాణించే ఈ బుల్లెట్ ట్రైన్‌ను జపాన్ సాంకేతిక, ఆర్థిక సాయంతో అభివృద్ధి చేస్తున్నారు. గంటకు 320 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణిస్తుంది. దీంతో ముంబై, అహ్మదాబాద్ సిటీల మధ్య ప్రయాణ సమయం రెండు గంటలకు తగ్గుతుంది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (దీఖూ) నుంచి థానే, విరార్, బోయిసర్, వాపి, సూరత్, బరూచ్, వడోదర, ఆనంద్ వంటి పలు కీలక ప్రాంతాల మీదుగా ప్రయాణించి అహ్మదాబాద్‌లోని సబర్మతికి చేరుకుంటుంది. సూరత్, వడోదర, అహ్మదాబాద్ వంటి పరిమిత స్టాప్‌లతో 2 గంటల 7 నిమిషాల్లో హైస్పీడు రైలు గమ్యం చేరుతుందని ఇండియన్ రైల్వేస్ తెలిపింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, చట్టపరమైన క్లియెరెన్స్ పూర్తయిందని, కారిడార్‌లోని పలు ప్రాంతాల్లో నిర్మాణ పనులు శ్రీఘ్రగతిని జరుగుతున్నాయని వివరించింది. సూరత్, వడోదర, అహ్మదాబాద్, సబర్మతి సహా ఎనిమిది స్టేషన్లలో శంకుస్థాపన పనులు కూడా పూర్తయ్యాయి. మహారాష్ట్రలోని థానే, విరార్, బోయిసర్‌లో పనులు కొనసాగుతుండగా, అండర్ గ్రౌండ్ బీకేసీ స్టేషన్ వద్ద తవ్వకాల పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ప్రాజెక్టులో భాగంగా 17 రీవర్ బ్రిడ్జిల పనులు పూర్తయ్యాయి. నర్మదా, మహి, తపతి, సబర్మతి నదులపై కీలక బ్రిడ్జిల నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన సెక్షన్లలో మహారాష్ట్రలోని 21 కిలోమీటర్ల అండర్–సీ టన్నెల్ ఒకటి. ఇందులో భాగంగా ఘన్సోలి–శిల్పాట మధ్య 4.8 కిలోమీటర్ల టన్నెల్ వర్క్ ఇప్పటికే పూర్తిచేశారు. ఈ బుల్లెట్ ట్రైన్ అంచనా వ్యయం లక్షా 8 వేల కోట్లు కాగా, 2028 నాటికి ఈ ప్రాజెక్టు పనులు పూర్తికావలసి ఉన్నాయి.

# బెంగాల్లోనూ ఉచిత బస్సు పథకం



పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై నిర్ణయం తీసుకుంది. కోల్‌కతాలో సోమవారం సీఎం సువేందు అధికారి ఆధ్వర్యంలో రెండోసారి క్యాబినెట్ భేటీ జరిగింది. వచ్చేనెల 1వ తేదీ నుంచి పలు పథకాల అమలు చేయాలని ఈ భేటీలో నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు. 1వ తేదీ నుంచి 'అన్నపూర్ణ' పథకం అమలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1వ తేదీ నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక ఆరోగ్య రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. పీఎం విశ్వకర్మ, పీఎమ్ ఫసల్ బీమా యోజన, పీఎం శ్రీస్కూల్స్ వంటి కేంద్ర పథకాలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలను ఒక్కసారిగా రద్దు చేయబోమని సీఎం సువేందు అధికారి ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం.

# మా దారి రష్యా దారి : ట్రంప్‌నకు భారత్ స్పష్టీకరణ

అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో సరికొత్త చమురు యుద్ధం మొదలైంది. రష్యా ముడి చమురు కొనుగోళ్లపై భారత్‌తో పాటు పలు దేశాలకు గతంలో ఇచ్చిన తాత్కాలిక సడలింపుల గడువును పెంచకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించారు. మే 16వ తేదీతో ఆ గడువు ముగిసిపోయింది. అయితే, ట్రంప్ సర్కార్ మినహాయింపులకు చరమగీతం పలికినప్పటికీ, దేశీయ ప్రయోజనాలే పరమావధిగా రష్యా నుంచి చమురు దిగుమతులను మునుపటిలాగే కొనసాగిస్తామని భారత్ స్పష్టం చేసింది.

## ట్రంప్ మైండ్ గేమ్

చైనా పర్యటన ముగించుకుని వాషింగ్టన్ చేరిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తన ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ ద్వారా రష్యా చమురుపై సడలింపుల గడువును ముగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రష్యాకు వెళ్లే ఆదాయ వనరులను దెబ్బతీయడమే దీని లక్ష్యమని వైట్ హౌస్ చెబుతోంది. అయితే, ఈ ప్రకటన వెనుక ట్రంప్ పెద్ద పొలిటికల్ మైండ్ గేమే ఆడుతున్నట్లు అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాలో నవంబర్‌లో రాబోయే మిడ్‌టర్మ్ ఎన్నికల నేపథ్యంలో దేశీయంగా గ్యాస్ ధరలు ఒక్కసారిగా గ్యాలన్‌కు $4.50 దాటేశాయి. దీంతో ఓటర్ల ఆగ్రహానికి గురికాకూడదనే ఉద్దేశంతో 'ఫెడరల్ గ్యాస్ టాక్స్' (చమురు పన్ను) ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అలాగే రష్యాపై కఠినంగా ఉన్నట్లు బిల్డప్ ఇస్తూనే.. ఇటువైపు ఇరాన్ చమురు కొనే చైనా కంపెనీలపై ఆంక్షలు ఎత్తివేసేలా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మాట్లాడటం గమనార్హం.



# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం : పదిమందికి పైగా మృతి

మహారాష్ట్రలోని పాల్‌ఘర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముంబై – అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 10 మందికిపైగా మృతిచెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కును వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. కంటైనర్ ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది. ఘటనాస్థలిలోనే పదిమందికి పైగా మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ముంబై, అహ్మదాబాద్ హైవేపై ఈ ఘటన జరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగింది. పోలీసులు సహాయక చర్యలు చేపట్టి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాద ఘటనతో పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.



# సౌదీలో పాక్ సైనిక మోహరింపు

## ఇరాన్‌కు వ్యతిరేకంగా రహస్య వ్యూహం



ఇరాన్–అమెరికా యుద్ధ సమయంలో పాకిస్తాన్ వైఖరి అనేక అనుమానాలకు తావిచ్చింది. సౌదీ అరేబియాలో పాకిస్తాన్ భారీ సైన్యాన్ని మోహరించినట్టు తాజాగా వెల్లడైంది. సౌదీ రక్షణకు 16 యుద్ధ విమానాలను కూడా పాక్ అందుబాటులో ఉంచినట్టు తేలింది. ఈ విషయాన్ని పాక్, సౌదీకి చెందిన సైనిక ఉన్నతాధికారులు అనధికారికంగా వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం సౌదీకి పాకిస్తాన్ 8,000 మంది సైనికులను, స్క్వాడ్రన్ యుద్ధ విమానాలను పంపించింది. మళ్లీ సౌదీపై దాడి జరిగితే స్పందించేందుకు చైనాతో కలిసి తయారు చేసిన జేఫ్–17 విమానాలను అక్కడ మోహరించారు. అవసరమైతే మరింత సైన్యాన్ని పంపిస్తామని సౌదీకి హామీ ఇచ్చింది. పాకిస్తాన్, సౌదీ అరేబియా మధ్య ఏడాది క్రితం కుదిరిన రక్షణ ఒప్పందం ప్రకారం –సైనికపరంగా అవసరమైనప్పుడు పరస్పరం సహకరించుకోవాలన్నది ప్రధాన నిబంధన. సొంత సైనిక బలం పరిమితంగా ఉన్న సౌదీ, ఈ నేపథ్యంలో పాక్ సాయం అభ్యర్థించింది. తాజా మోహరింపుపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఇటీవల సౌదీపై ఇరాన్ పలుసార్లు దాడులు చేయగా, సౌదీ కూడా దాడులకు పాల్పడింది. అయితే ఇరాన్‌నుంచి అధికారిక స్పందన రాలేదు. పాకిస్తాన్ ఒకవైపు ఇరాన్–అమెరికా మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తూనే, మరోవైపు ఇరాన్‌కు వ్యతిరేకంగా సౌదీలో సైన్యాన్ని మోహరించడం విశేషం.



# చైనాలో భూకంపం

## ఇద్దరి మృతి, వేలమంది నిర్వాసితులు

చైనాలోని గ్వాంగ్జీలో 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ విపత్తులో ఇద్దరు మృతిచెందారు. 63 ఏళ్ల పురుషుడు, 53 ఏళ్ల మహిళ, వీరు దంపతులని అధికారులు తెలిపారు. లియుజౌ నగరంలో 7,000 మందికిపైగా నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. శిథిలాలకింద చిక్కుకున్న 91 ఏళ్ల వృద్ధుణ్ని సైతం అధికారులు సురక్షితంగా బయటకు తీశారు. గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా, వారికి ప్రాణాపాయం లేదని జిన్హువా వెల్లడించింది. భూకంపం కారణంగా లియుజైలో పదమూడంతస్తుల భవనాలు కూలగా, కొండచరియలు విరిగిపడి అనేక మార్గాలు మూసుకుపోయాయి. వందల ఇళ్లు ధ్వంసమయ్యాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది.

# ట్రంప్ సోషల్ మీడియా దూకుడు

## ఇరాన్‌పై యుద్ధ వాతావరణం మళ్లీ రేగుతుందా?



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ అకౌంట్‌లో కొన్ని గంటల వ్యవధిలో సుమారు 20 ఏఐ చిత్రాలు పోస్టు చేయడంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు నెలకొంటాయన్న ఆందోళన పెరిగింది. ఇరానీ బోట్లపై క్షిపణి దాడులు, అంతరిక్షంలో యుద్ధ దృశ్యాలు, ఇరాన్ భూభాగంపై అమెరికా జెండావంటి రెచ్చగొట్టే చిత్రాలను ట్రంప్ పోస్టు చేశారు. "బై బై ఫాస్ట్ బోట్స్", "ఫైర్ బాంబ్"వంటి క్యాప్షన్లు కూడా జతచేశారు. స్పేస్ ఫోర్స్ పేరిట శాటిలైట్ దాడుల చిత్రాలు, కిల్ బటన్ నొక్కుతున్నట్టు కనిపించే ఫోటోలు, న్యూక్లియర్ బ్లాస్ట్ దృశ్యాలు సైతం పోస్టు చేశారు. అయితే ప్రస్తుతం అమెరికా–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అమల్లో ఉంది. శాంతి ఒప్పందం కోసం పాకిస్తాన్ మధ్యవర్తుల ద్వారా 14 పాయింట్ల ప్రణాళికను ఇరాన్ అమెరికాకు అందజేసినట్టు తెలుస్తోంది. ట్రంప్ తన జాతీయ భద్రతా సలహాదారులతో సిచ్యుయేషన్ రూమ్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ పోస్టులు ఒత్తిడి వ్యూహంలో భాగమా? లేదా నిజంగానే ఉద్రిక్తత పెరుగుతుందా? అన్న ప్రశ్న తలెత్తుతోంది.

# యుద్ధం దెబ్బకు కుదేలవుతున్న ఖతార్ ఆర్థిక వ్యవస్థ



పర్షియన్ గల్ఫ్‌లోని సుసంపన్న దేశం ఖతార్ ఇప్పుడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇరాన్ యుద్ధం వల్ల ఆదాయానికి భారీగా గండిపడటంతో ఈ దేశం సతమతమవుతోంది. ఖతార్ ఆదాయంలో 60 శాతం సహజ గ్యాస్ ఎగుమతుల నుంచే వస్తుంది. ఈశాన్య ఖతార్‌లోని నార్త్‌ఫీల్డ్ ప్రపంచంలోనే అతిపెద్ద సహజ గ్యాస్ నిల్వ. 1996లో తొలిసారి జపాన్‌కు ఎల్‌ఎన్‌జీ ఎగుమతి చేసిన ఈ దేశం, 2010 నాటికి 7 కోట్ల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం సాధించింది. ఇదిలావుంటే, ఖతార్ ఎగుమతులకు ప్రధాన జలమార్గమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఈ దేశానికి ప్రపంచంతో సంబంధాలు తెగినట్లయింది. 24 గంటల్లోనే ఖతార్ ఎనర్జీ కంపెనీ కాంట్రాక్టుల నిర్వహణ అసాధ్యమని చేతులెత్తేసింది. అనంతరం ప్రధాన గ్యాస్ ప్లాంట్ రాస్ లఫాన్‌పై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేయడంతో వందల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లింది. ఉత్పత్తి కేంద్రాన్ని పునరుద్ధరించడానికి కొన్నేళ్లు పట్టవచ్చని అంచనా.

**ఆహారం, పర్యాటకంపై దెబ్బ:**

దిగుమతులపై ఆధారపడే ఈ దేశం ఇప్పుడు వాయుమార్గంలో మాత్రమే ఆహారం తెప్పించుకోగలుగుతోంది. ఖర్చు అనూహ్యంగా పెరిగింది. అంతర్జాతీయ ప్రయాణ హెచ్చరికలతో పర్యాటకులు తగ్గిపోయి హోటళ్లు, వ్యాపారాలు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది ఖతార్ ఆర్థికవ్యవస్థ 8.6 శాతం క్షీణించవచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రిజర్వ్ నిధులు కరిగిపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఇరాక్‌లో ఇజ్రాయెల్ రెండు రహస్య సైనిక స్థావరాలు




ఇరాక్‌లో ఒక రహస్య సైనిక స్థావరం కాదు, రెండు ఉన్నాయని అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. కర్బలా సమీపంలో ఒకటి, పశ్చిమ ఎడారిలో మరొకటి ఉందని ఇరాక్ సైన్యం గుర్తించింది. 2025లో ఇజ్రాయెల్ ఇరాన్‌పై నిర్వహించిన 12 రోజుల దాడులు ఈ స్థావరాలనుంచే జరిపినట్లు వెల్లడించారు. ఈ స్థావరాన్ని రక్షించే క్రమంలో ఒక ఇరాక్ సైనికుడు, ఓ పౌరుడు మరణించడంతో విషయం బయటపడింది. విమాన ప్రయాణ సమయాన్ని తగ్గించడం, సైనికులకు వైద్య సహాయం, లాజిస్టిక్స్ మద్దతు కోసం ఈ స్థావరాలు ఏర్పాటు చేసుకున్నట్టు ఇరాక్ అధికారులు తెలిపారు. 2024లో నిర్మించిన రెండో స్థావరం గురించి అమెరికాకు కూడా తెలుసని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై యుఎన్ భద్రతా మండలికి ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే ఇజ్రాయెల్‌నుంచి ఎలాంటి స్పందన లేదు.

# హర్మూజ్ ఇంటర్నెట్ కేబుళ్లపై రుసుముల వసూలుకు ఇరాన్ సన్నాహాలు



హర్మూజ్ జలసంధిని మూసేసి ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసిన ఇరాన్, ఇప్పుడు ఆ జలసంధి కింద ఉన్న సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుళ్లపై రుసుములు వసూలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, అమెజాన్‌వంటి టెక్ దిగ్గజాలపై ఫీజులు విధించాలని టెహ్రాన్ యోచిస్తోంది. సబ్మెరైన్ కేబుల్ ఆపరేటర్లు లైసెన్సు ఫీజులు చెల్లించేలా, నిర్వహణ హక్కులు ఇరాన్ కంపెనీలకు అప్పగించేలా కొత్త విధానాలు రూపొందిస్తున్నారు. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ అనుబంధ మీడియాలో ఈ ప్రకటన రావడం సంచలనం కలిగిస్తోంది. ఫీజులు చెల్లించని కంపెనీలు డేటా అంతరాయాలు ఎదుర్కొంటాయని హెచ్చరించారు.


**డిజిటల్ ప్రపంచానికి ముప్పు:**

ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో అత్యధికం సముద్రగర్భ కేబుళ్ల ద్వారానే జరుగుతుంది. హర్మూజ్ మీదుగా సింగపూర్–యూరప్ డిజిటల్ లింక్, భారత్‌కు వచ్చే అధిక ఇంటర్నెట్ ట్రాఫిక్ ప్రవహిస్తాయి. ఇక్కడ అంతరాయం ఏర్పడితే బ్యాంకింగ్ వ్యవస్థలు, మిలిటరీ కమ్యూనికేషన్లు, ఏఐ సేవలు దెబ్బతింటాయి.

**చట్టపరమైన ప్రశ్న:**

1982 యుఎన్‌క్లోస్ ప్రకారం తీరప్రాంత దేశాలకు తమ జలాల్లోని కేబుళ్లపై షరతులు విధించే హక్కు ఉంటుంది. ఈజిప్టు సూయజ్ కాలువలో ఇప్పటికే లైసెన్సు ఫీజులు వసూలు చేస్తోంది. దీన్ని ఉదాహరణగా చూపిస్తోంది ఇరాన్. అయితే హర్మూజ్ సహజ జలసంధి కావడంతో అది ఇరాన్ ప్రాదేశిక జలాల కిందకు రాదని అంతర్జాతీయ చట్టాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత ఆంక్షల నేపథ్యంలో అమెరికా కంపెనీలు ఇరాన్‌కు చెల్లింపులు చేయలేవు. పరిస్థితి ఎలా పరిష్కారమవుతుందో చూడాలి.

# రిటైర్‌మెంట్‌పై ఐదేళ్ల క్రితమే హింట్!



చెన్నై: చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోని ఐపీఎల్ కెరీర్‌కు ముగింపు పలకనున్నాడా? ఈ ప్రశ్న ప్రస్తుతం క్రికెట్ అభిమానులను తీవ్రంగా కలవరపెడుతోంది. ధోని రిటైర్‌మెం ట్‌పై ప్రచారం ఊపకుందున్న నేపథ్యంలో.. ఐదేళ్ల క్రితం తన రిటైర్‌మెం ట్ గురించి తలా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ చర్చనీయాంశం అయింది. 2021 ఐపీఎల్ ట్రోఫీని చెన్నై సూపర్ కింగ్స్ గెలిచిన సంగతి తెలిసిందే. అప్పుడు టైటిల్ వేడుకల సందర్భంగా ధోని తన రిటైర్ మెంట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నా క్రికెట్ ప్రయాణాన్ని ఎప్పుడూ ముందుగానే ప్లాన్ చేసుకుంటాను. నా చివరి వన్డే మ్యాచ్ నా స్వస్థలం రాంచీలో ఆడాను. అలాగే నా చివరి టీ20 మ్యాచ్ చెన్నైలోని చెపాక్ స్టేడియంలోనే ఆడాలని కోరుకుంటున్నాను. అది వచ్చే ఏడాదా? లేక ఐదేళ్ల తర్వాతా? అనేది తెలియదు' అని ధోని వెల్లడించాడు. అయితే ఆ ఇంటర్వ్యూ ఇచ్చి ఈ సీజన్‌తో సరిగ్గా ఐదేళ్లు అవ్వడం.. ఈ సమయంలోనే ధోని వీడ్కోలు పలుకుతాడనే వార్తలు రావడంతో అభిమానుల్లో ఈ చర్చ మరింత వేడెక్కింది. ఇదిలా ఉంటే, ధోని అందుబాటులో ఉన్నాడా? సన్‌రైజర్స్ హైదరా బాద్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడా? అనే విషయాన్ని సీఎస్కే యాజమాన్యం ఇప్పటివరకు అధికారికంగా ధ్రువీకరించలేదు. జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ ప్లేయర్లకు అవకాశా లు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ధోని ఐపీఎల్ నుంచి పక్కకు తప్పు కోనున్నాడనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కాగా ప్లే ఆఫ్స్‌కు చేరుకోవాలంటే సీఎస్కేకు ఈ మ్యాచ్ కీలకం.

# వైభవ్ సూర్యవంశీ నా కంటే గొప్ప ప్లేయర్

### ఆర్‌ఆర్ కోచ్ సంగక్కర



శ్రీలంక: ఐపీఎల్ 2026లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనలు చేస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తు న్నాడు. రాజస్థాన్ రాయల్స్ వరుస ఓటములు చవి చూస్తున్నా.. వైభవ్ మాత్రం బ్యాటింగ్‌లో ఔరా అనిపిస్తున్నాడు. 15 ఏళ్ల వయ సులోనే ఐపీఎల్‌లో రికార్డులు కొల్లగొడుతున్నాడు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్, శ్రీలంక దిగ్గజం కుమార సంగక్క ర.. వైభవ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. సూర్యవంశీ తన కంటే మెరుగైన బ్యాటర్ అని పేర్కొన్నాడు. 'వైభవ్‌కు క్రికెట్ అంటే చాలా ఆసక్తి. ప్రాక్టీస్ సమయంలో అతడితో నేను ఎక్కువగా మాట్లాడను. రిలాక్స్‌గా ఉండి బ్యాటింగ్ చేయడమే అతడికి అవసరం. నేను మాట్లాడాల్సి వస్తే క్రికెట్ గురించే ఎక్కువ చర్చలు ఉంటాయి. వైభవ్‌కు పక్కనే ఉండి తండ్రిలా మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం లేదు. ఆటలో కొన్ని మెలుకువలు చెప్తే సరిపోతుంది. బౌలర్లు ఎలా బంతులు వేయొచ్చు? షార్ట్ బాల్స్, స్వింగ్ యార్కర్లను ఎలా ఎదుర్కోవాలి? ఇలాంటి వాటి గురించి వైభవ్‌తో మ్యాచ్‌కు ముందే చర్చిస్తాం. అయితే ఎలా బ్యాటింగ్ చేయాలనుకున్నా.. తన మీద తాను పూర్తి నమ్మకంగా ఉండాలని చెప్తాం. గంటల తరబడి బ్యాటింగ్ చేయడానికి వైభవ్ ఇష్టపడతా డు. అతడు కేవలం బంతి వస్తే బలంగా కొట్టే ప్లేయర్ కాదు. పిచ్ పరిస్థితులను కూడా అర్థం చేసుకుని ఆడే ఆటగాడు' అని సంగక్కర తెలిపాడు.

**ఆ విషయంలో వైభవ్ మెరుగుపడాలి**

'వైభవ్ పవర్ ప్లేలో దూకుడుగా ఆడుతాడు. చాలా త్వరగా 30ల్లోకి వచ్చేస్తాడు. ఆ తర్వాత వేగంగా ఆడే క్రమంలో పెవిలియ న్‌కు చేరుతున్నాడు. ఇదేమీ నన్ను కలవరానికి గురి చేయడం లేదు. తప్పకుండా ఈ విషయంలో అతడు ఇంకాస్త మెరుగు పడాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు అతడు వేగంగా చేసే 30-40 పరుగులు కూడా జట్టుకు చాలా ఉపయోగపడతాయి. మా జట్టులో మరో ఆరుగురు దూకుడుగా ఆడే బ్యాటర్లు ఉన్నారు. ప్రత్యర్థిపై ఒత్తిడి కొనసాగించేందుకు ఈ స్టార్ట్ సరిపోతుంది' అని సంగక్కర విశ్లేషించాడు.

# బీసీసీఐకి ఆర్టీఐ వర్తించదు..

### - కేంద్ర సమాచార కమిషన్ కీలక తీర్పు

ఢిల్లీ: భారత క్రికెట్ పరిపాలనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీసీసీఐకి సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) వర్తించదని కేంద్ర సమాచార కమిషన్ సోమవారం కీలక తీర్పు వెలువరిం చింది. బీసీసీఐ.. ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు పొందడం లేదని స్పష్టం చేసింది. ప్రభుత్వ నియంత్రణలో లేని ఒక ప్రైవేట్ సంస్థ.. ఆర్టీఐ పరిధిలోకి రాదని తెలిపింది. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే హక్కు బీసీసీఐకి ఎలా వచ్చిందనే అంశంతో పాటు, జాతీయ-అంతర్జాతీయ క్రికెట్ టోర్నీలకు ఆటగాళ్ల ఎంపిక ఎలా జరుగుతుందనే వివరాలు కోరుతూ దాఖలైన అప్పీల్‌ను సీఐసీ తిరస్కరించింది. అయితే ఇదే అంశంపై 2018లో సీఐసీ భిన్న నిర్ణయం తీసుకుంది. భారత జట్టు ఆటగాళ్లు దేశం పేరుతో జెర్సీలు ధరించడం, బీసీసీఐకి వివిధ రూపాల్లో ప్రభుత్వ సహకా రం లభిస్తుందనే వాదనలతో బోర్డును ప్రజా సంస్థగా పరిగణిం చింది. అప్పట్లో బీసీసీఐపై ఆర్టీఐ వర్తిస్తుందని, ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే దీనిని వ్యతిరేకిస్తూ బీసీసీఐ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు గత తీర్పులను పరిగణనలోకి తీసుకుని తిరిగి పరిశీలించాలని సీఐసీకి సూచించింది. అనంతరం సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం కేసును తిరిగి విచారించిన సీఐసీ తాజా తీర్పును వెలువరించింది. 'బీసీసీఐ రాజ్యాంగం ద్వారా గానీ, పార్లమెంట్ చట్టం ద్వారా గానీ, రాష్ట్ర శాసనసభ లేదా ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా గానీ ఏర్పాటు కాలేదు. ఇది తమిళనాడు సొసై టీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద నమోదైన ఒక సొసైటీ మాత్రమే. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 2(హ్) ప్రకారం బీసీసీఐ 'పబ్లిక్ అథారిటీ' కిందికి రాదు. దీంతో ఆర్టీఐ చట్టం కింద సమాచారాన్ని బహిర్గ తం చేయాల్సిన బాధ్యత బీసీసీఐపై ఉండదు' అని సీఐసీ తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ప్రధాన కారణాలివే..**

ఆర్టీఐ చట్టం నుంచి బీసీసీఐకి మినహాయింపు ఇవ్వడానికి ప్రధానంగా మూడు కారణాలను కమిషన్ ప్రస్తావించింది. 'ప్రభుత్వానికి బీసీసీఐ కార్యకలాపాలపై ప్రత్యక్ష లేదా విస్తృత నియంత్రణ లేదు. మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ విక్రయాల ద్వారా బీసీసీఐ స్వతంత్రంగా ఆదాయం సమకూర్చు కుంటుంది. పన్ను రాయితీలు లేదా చట్టపరమైన సౌకర్యాలను ప్రభుత్వ నిధులుగా పరిగణించలేం. అంతే కాకుండా భారత క్రికెట్‌లో పారదర్శకత అవసరమని గతంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినప్పటికీ.. బీసీసీఐను ప్రజా సంస్థగా ప్రకటించ లేదు. వలస పాలన కాలంలో ఏర్పడిన బీసీసీఐ ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌కు ఆర్థిక కేంద్రంగా మారింది. ముఖ్యంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా టోర్నీ వల్ల బీసీసీఐ వాణిజ్య పరంగానూ దూసుకెళుతోంది. ప్రస్తుత చట్టాల ప్రకారం బీసీసీఐ ఆర్టీఐ పరిధిలోకి తీసుకురావడం సాధ్యం కాదు. ఇందుకోసం ప్రత్యేక చట్ట సవరణ లేద ప్రభుత్వ నిర్ణయం అవసరం' అని కమిషన్ పేర్కొంది.

# వరుణ్‌ను కావాలనే ఆడిస్తున్నారా?

### స్పిన్నర్ గాయంపై బీసీసీఐ దృష్టి



న్యూఢిల్లీ: ఎడమకాలి గాయంతో బాధపడుతున్న కోల్‌కతా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఐపీఎల్ మ్యాచ్‌ల్లో ఆడిస్తుండడంపై బీసీసీఐ దృష్టి సారించింది. శనివారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ కుంటుతూనే బౌలింగ్ చేయడం కనిపించింది. ఈ మ్యాచ్‌లో గెలుపు ద్వారా ఆ జట్టు తమ ప్లేఆఫ్స్ బెర్త్‌ను సజీవంగా ఉంచుకుంది. అయితే వచ్చే నెలలో ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో జరిగే 7 టీ20ల్లో వరుణ్ భారత్ తరఫున కీలకం కానున్నాడు. ఈ దశలో అతనికి తగిన విశ్రాంతి అవసరమనే భావనలో బోర్డు ఉంది. అతను సెంట్రల్ కాంట్రాక్ట్ ప్లేయర్ కాబట్టి బీసీసీఐ వైద్య బృందం కూడా ఈ విషయంలో జోక్యం చేసుకుంటుందని ఓ అధికారి తెలిపాడు.

# ఢిల్లీ పోటీలోనే.. రాజస్థాన్‌కు ఓటమి



న్యూఢిల్లీ: లీగ్ ఆరంభంలో వరుస విజయాలు సాధించిన జట్లకు ప్లేఆఫ్స్ ముంగిట ఉత్కంఠ తప్పడం లేదు. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ చెక్ పెట్టింది. దీంతో రాజస్థాన్ అవకాశాలు సంక్లిష్టం అయ్యాయి. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌షో కనబర్చిన ఢిల్లీ 5 వికెట్లతో గెలి చింది. అంతేకాకుండా 12 పాయింట్లతో అక్షర్ సేన తమ ఆశలను సజీవంగానే ఉంచుకొంది. మిగిలిన ఏకైక మ్యాచ్‌లో గెలవడం ఢిల్లీకి తప్పనిసరి. ఆ తర్వాత పంజాబ్, చెన్నై, రాజస్థా న్ ఫలితాల కోసం ఎదురుచూడాల్సి ఉంటుంది. ముందుగా రాజస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 193 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (40 బంతుల్లో 5 ఫోర్లు 2 సిక్సర్లతో 53), రియాన్ పరాగ్ (26 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 51), వైభవ్ సూర్యవంశీ (21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 46) రాణిం చారు. మిచెల్ స్టార్క్‌కు నాలుగు.. మాధవ్ తివారి, ఎన్‌గిడిలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 19.2 ఓవర్లలో 5 వికెట్లకు 197 పరుగులు చేసి గెలిచింది. రాహుల్ (42 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 56), అభిషేక్ పోరెల్ (31 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 51), అక్షర్ పటేల్ (18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 34 నాటౌట్) ఆకట్టుకున్నారు. ఆర్చర్, బ్రిజేశ్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా స్టార్క్ నిలిచాడు.



# పాక్ 232 ఆలౌట్

### బంగ్లా రెండో ఇన్నింగ్స్ 110/3

సిల్హెట్: పాకిస్థాన్‌తో తొలి టెస్టులో నెగ్గిన బంగ్లాదేశ్ రెండో టెస్టులోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. ఆదివారం పాక్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 232 పరుగులకు ఆలౌటైంది. బాబర్ ఆజమ్ (68), సాజిద్ (38) మాత్రమే రాణించారు. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన బంగ్లా రెండో రోజు ఆట ముగిసే సరికి 110/3 స్కోరుతో నిలిచింది. ప్రస్తుతం 156 పరుగుల ఆధిక్యంలో ఉన్న బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 278 రన్స్ చేసింది.

చైతన్య రథం సినిమా

మంగళవారం 19 మే 2026 X

# పెద్ధి.. సూపర్ హిట్ కట్!




మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ది మోస్ట్ అవైటెడ్ 'పెద్ది' ట్రైలర్ రానే వచ్చింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందిన 'పెద్ది' సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు పీక్స్‌కు చేరుకున్నాయి. ఇక ఈ అంచనాలను మరింత పెంచేలా 'పెద్ది' ట్రైలర్‌ను కట్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకునేలా మలిచారు. రామ్‌చరణ్ తన మాస్ లుక్స్‌తో ట్రైలర్ ఆద్యంతం అభిమానులను థ్రిల్ చేశాడు. ఇక ఈ ట్రైలర్‌లో క్రికెట్, కుస్తీ ఆటల్లో ఆరితేరిన ఆటగాడిగా రామ్‌చరణ్ తన విశ్వరూపం చూపించాడు. ఆట కోసం రామ్‌చరణ్ చేసే పోరాటమే ఈ సినిమా కథగా బుచ్చిబాబు అత్యద్భుతంగా మలిచిన తీరు మనకు ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. అటు యాక్షన్‌తోపాటు ఎమోషన్స్ కూడా భారీగా ఉండబోతున్నట్టు ఈ ట్రైలర్ చూస్తే స్పష్టమవుతుంది. రామ్‌చరణ్ చేసే ఎమోషనల్ జర్నీ, ఆటలో హెవీ యాక్షన్ డోస్‌లతో థియేటర్లలో ప్రేక్షకులకు ఫుల్ మీల్స్ పెట్టేందుకు రెడీ అయ్యాడు. క్రికెట్, కుస్తీలతోపాటు ఈ సినిమాలో మరో ఆటను కూడా రామ్‌చరణ్ ఆడనుండటం ప్రేక్షకులకు సర్‌ప్రైజ్ కలిగించే అంశం. అందాల భామ జాన్వీకపూర్ గ్లామర్, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మల అవుట్‌స్టాండింగ్ పర్ఫార్మెన్స్ తోడవడంతో 'పెద్ది' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ చేయబోతుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రొడ్యూస్ చేస్తున్నారు. ట్రైలర్‌తో అంచనాలు మరింత పెంచేసిన 'పెద్ది' జూన్ 4న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతున్నాడు.

# ఈ లవ్ స్టోరీ వేరే లెవెల్

బాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కాక్టెయిల్-2'. షాహిద్ కపూర్, కృతిసనన్, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా ముంబయిలో ఈ టీమ్ ఓ మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో రష్మిక మాట్లాడుతూ.. కృతిసనన్ చాలా హాట్‌గా ఉంటుందంటూ ప్రశంసలు కురిపించారు. "కాక్టెయిల్-2" చాలా భిన్నమైన చిత్రం. ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. ఆమె చాలా హాట్‌గా ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో మరింత అందంగా కనిపిస్తుంది. ఇక మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరోస్థాయిలో ఉంటుంది. ఈ డిఫరెంట్ లవ్ స్టోరీని అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటివరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి అప్డేట్స్ ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇందులోని ప్రతి సన్నివేశం ఓ అద్భుతం" అని రష్మిక అన్నారు. ఇక ఈ సినిమాలో కృతి, రష్మిక స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్టు ఎప్పటినుంచో టాక్ వినిపిస్తోంది. ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ చిత్రం రానున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. హోమీ అదజానియా దర్శకత్వంలో 'కాక్టెయిల్-2' రానుంది. 2012లో దీపికా పదుకొణె, డయానా, సైఫ్ అలీఖాన్‌లు నటించిన 'కాక్టెయిల్' చిత్రానికి సీక్వెల్‌గా 'కాక్టయిల్-2' రూపొందింది. జూన్ 19న ఈ సినిమా విడుదల కానుంది.



# ఓల్డ్ గెటప్‌లో రవితేజ?



రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఇరుముడి చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రియా భవానీశంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఐతే, ఈ సినిమాలో ఓ స్పెషల్ ఎపిసోడ్ కోసం రవితేజ ఓల్డ్ గెటప్‌లో కనిపిస్తాడని తెలుస్తోంది. మొత్తానికి ఈ ఎపిసోడ్‌లో రవితేజ ఓల్డ్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని టాక్. అన్నట్టు ఈ సినిమా రవితేజ అభిమానులను కచ్చితంగా సర్‌ప్రైజ్ చేస్తోందని.. కమర్షియల్ ఎలిమెంట్స్‌ను దృష్టిలో పెట్టుకుని శివ నిర్వాణ రవితేజ పాత్రను ఇలా ప్రత్యేకంగా ప్లాన్ చేశాడట. ఇక 'కొన్ని కథలు జీవితంలో సరైన సమయంలో మనల్ని ఎంచుకుంటాయి. అలాంటి ఒక కథే ఈ ఇరుముడి. ఇందులో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. కొత్త ప్రయాణంలో ఉత్సాహంగా ఉన్నా" అని రవితేజ ఆ మధ్య చెప్పుకొచ్చారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమాలో కథానాయికగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా.. జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో బేబీ నక్షత్ర రవితేజ కుమార్తెగా నటిస్తోంది.

# టాక్సిక్.. మాది ఇంటర్నేషనల్ ప్లాన్



యశ్ హీరోగా తెరకెక్కుతున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' సినిమా ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. ఈ సినిమా రిలీజ్ గురించి తాజాగా యశ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో విడుదల కాబోతుంది. మేం అన్ని ప్రాంతాలను దృష్టిలోపెట్టుకుని విడుదలను ప్లాన్ చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం మేము తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలు, సాధారణంగా మన దేశంలో సినిమా విడుదల పద్ధతులకు పూర్తి భిన్నంగా ఉంటాయి. అందుకే, 'టాక్సిక్' విషయంలో మేము హాలీవుడ్ విధానాన్ని అనుసరిస్తున్నాం' అని యశ్ మాట్లాడారు. యశ్ మాట్లాడుతూ.. 'మొదట సినిమాను మొత్తం పూర్తిచేసి, ఆ తర్వాతే డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడుకుంటాం. ప్రస్తుతం నేను సినిమా విడుదల ప్రణాళికల పనుల్లోనే ఉన్నాను. ఈ పద్ధతి కచ్చితంగా అభిమానులకు నచ్చకపోవచ్చు' అని తెలిపారు. గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో హ్యూమా ఖురేషీ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. వెంకట్ కె.నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# కన్నీళ్లు ఆపుకోలేకపోయాను



గాయనీగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా 'చిన్మయి శ్రీపాద' పాపులారిటీ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. అయితే, తమిళ సినీ గేయ రచయిత వైరముత్తు తనను లైంగికంగా వేధించాడని సింగర్ చిన్మయి తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ తర్వాత 2018లో దేశవ్యాప్తంగా సాగిన 'మీటూ' ఉద్యమం సమయంలో తమిళ డబ్బింగ్ యూనియన్ అధ్యక్షుడు రాధా రవిపై కూడా చిన్మయి లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దాంతో, డబ్బింగ్ యూనియన్ చిన్మయిపై నిషేధం విధించింది. 2023లో 'లియో' సినిమాతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు 'కరుప్పు' సినిమాతో ఆమె మరోసారి త్రిషకు తన వాయిస్ అందించి అలరించింది. అయితే, ఈ సినిమాకు డబ్బింగ్ చెప్పే సమయంలో తాను అనుభవించిన మానసిక సంఘర్షణ గురించి ఆమె చెబుతూ.. ఈ సినిమాకి స్టూడియోలో కొన్ని ఎమోషనల్ సీన్లకు డబ్బింగ్ చెబుతున్నప్పుడు పాత జ్ఞాపకాలు గుర్తొచ్చి నేను కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. ఎంతో భావోద్వేగానికి లోనయ్యాను. భవిష్యత్తులో ఎలాంటి ఆంక్షలు లేకుండా తన సొంత పరిశ్రమలో స్వేచ్ఛగా పనిచేసే రోజులు రావాలని కోరుకుంటున్నాను' అంటూ చిన్మయి చెప్పుకొచ్చింది.




# కమల్‌తో శివ కార్తికేషన్

తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్‌వున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శివ కార్తికేయన్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ అదిరిపోయే న్యూస్‌తో అభిమానుల ముందుకొచ్చాడు. ఈసారి ఏకంగా ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. శివకార్తికేయన్ నటిస్తోన్న తాజా చిత్రం సేయన్. శివకుమార్ మురుగేశన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం లార్డ్‌మురుగన్ మైథాలజీ బ్యాక్ డ్రాప్ కథ స్ఫూర్తిగా రానుంది. నుదుట పసుపు బొట్టు, మధ్యలో కుంకుమ తిలకం, మెడలో రుద్రాక్ష, బంతిపూల దండతో కనిపిస్తున్న శివకార్తికేయన్ ఓ చేతిలో కాగడా, మరో చేతిలో గంటను పట్టుకున్న లుక్స్ ఇప్పటికే సినిమాపై హైప్ పెంచుతున్నాయి. ఈ మూవీ షూటింగ్ నేడు మొదలైంది. ప్రస్తుతం చెన్నైలో ఈ మూవీ మొదటి షెడ్యూల్ కొనసాగుతుంది. దీని తర్వాత శివకార్తికేయన్ టీం నెక్స్ట్ షెడ్యూల్ కోసం పలు లొకేషన్లకు వెళ్లనుంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలా శరవణన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. కమల్‌హాసన్, ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్నాడు.